RNI.No. APTEL/2014/57702 ESTD: 1999
www.voodayam.com




# వుదయం




గుంటూరు | 13-07-2026 సోమవారం | సంపుటి : 13 | సంచిక : 121 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal Postal Regd. No. GTR/117/2025-27 Follow us on

### తెలంగాణలో 117 సీట్లు

బస్వాపురం, గందమళ్ళ రిజర్వాయర్లతో ఆలేరును సస్యశ్యామలం చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిమార్క

# గెలవడమే కాంగ్రెస్ లక్ష్యం



**వంగపల్లి జూలై 12 (వుదయం) :** ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇప్పించే బాధ్యత తనదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లిలో చేపట్టిన రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలేరును అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. దేశంలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డినే పూర్తిస్థాయిలో ఐదున్నర ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రానున్న నియోజకవర్గాల పునర్విభజనలో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు పెరుగుతాయని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 117 స్థానాలను కైవసం చేసుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.

**మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు**

గత పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మంత్రి మండిపడ్డారు. లక్షల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా, ఆలేరుకు కనీసం రెండు కాలువలు కూడా అందించలేదని విమర్శించారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ రిజర్వాయర్లు నిండుకుండలా ఉన్నా ఆలేరును విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టకు పదిసార్లు వచ్చిన కేసీఆర్.. కొండ పైన అభివృద్ధిని చూసి మురిశారే తప్ప, కొండ కింద ఉన్న ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, అందుకే ప్రజలు ఆయన్ను ఓడించారని వ్యాఖ్యానించారు.



**అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం**

ప్రస్తుతం రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను నిరాటంకగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, ఉచిత కరెంట్ వంటి హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ. 20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి డబుల్ రోడ్లను నిర్మిస్తున్నామని, త్వరలోనే బస్వాపురం, గందమళ్ళ రిజర్వాయర్లను పూర్తి చేసి ఆలేరును సస్యశ్యామలం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### దోహాపై ఇరాన్ క్షిపణుల వర్షం...

# అప్రమత్తమైన పొరుగు దేశాలు

- వాణిజ్య నౌకలను నిలిపేసిన ఖతార్
- పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు



**దోహా:** పశ్చిమాసియాలో దాడులు, ప్రతిదాడులు పతాక స్థాయికి చేరాయి. కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం, నౌకలపై వరుస దాడులకు తెగబడుతుండటంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఖతార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా భద్రత దృష్ట్యా, సముద్ర కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని వాణిజ్య నౌకల యాజమాన్యాలను ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు వాణిజ్య, విహార నౌకలతో పాటు చేపల వేట బోట్లను కూడా సముద్రంలోకి అనుమతించకూడదని స్పష్టం చేసింది.

**దోహాపై క్షిపణి దాడులు**

మరోవైపు, ఇరాన్ దుందుడుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇవాళ ఉదయం ఖతార్ రాజధాని దోహాను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఖతార్ రక్షణ వ్యవస్థ కొన్ని క్షిపణులను గాలిలోనే కూల్చివేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో పలువురు పౌరులు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు తమ సాయుధ బలగాలు పూర్తి సన్నద్ధంగా ఉన్నాయని ఖతార్ ప్రభుత్వం ప్రకటించింది.

**బాధ్యతారాహిత్యమైన చర్య: ఒమన్**

ఇరాన్ వ్యవహారశైలిపై ఒమన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా స్థావరాల లక్ష్యంగా దాడులు చేస్తూ, తమ భూభాగంపై బాంబులు వేయడాన్ని తప్పుబట్టింది. ఈ మేరకు ఒమన్‌లోని ఇరాన్ రాయబారికి సోషల్ మీడియా వేదికగా తమ నిరసనను తెలియజేసింది. "ఇరాన్ తీరు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉంది. దేశ సార్వభౌమాధికారం, అంతర్జాతీయ నిబంధనలను గౌరవించడం ప్రతి దేశానికి బాధ్యత" అని ఒమన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. హర్మూజ్ జలసంధి అంశంపై చర్చించేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రిని ఆహ్వానించిన మరుసటి రోజే, ఈ దాడులు జరగడం గమనార్హం.

# రైతుల కోసం ప్రాణాలైనా ఇస్తాం



**హైదరాబాద్ జూలై 12 (వుదయం) :** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి. రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ వైఖరిని ఆయన తప్పుబడుతూ, ఘాటైన పదజాలంతో విమర్శలు గుప్పించారు. తెలంగాణ సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న పాత కక్షలను కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. "60 ఏళ్లు తెలంగాణ నెత్తురు తాగినా ఆ పార్టీకి ఇంకా రక్తదాహం తీరలేదా?" అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణత్యాగాలకు కాంగ్రెస్ పాలనే కారణమని ఆరోపించిన ఆయన, ఆ పార్టీ రక్కసి కోరలకు తెలంగాణ బిడ్డల నెత్తుటి మరకలు ఉన్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన వాళ్లం మేము. ఇప్పుడు రైతుల ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమే" అని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీకు మా రక్తం ఎంత కావాలంటే అంత తీసుకోండి, మీ రక్తదాహం తీర్చుకోండి. కానీ, రైతన్నలను మాత్రం ఆదుకోండి..సాగునీరు అందించండి" అంటూ ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలోని రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన సంకేతాలిచ్చారు.

### ముంబయిలో పవన్ కల్యాణ్‌ను

# పరామర్శించిన సీఎం చంద్రబాబు

- భుజం సర్జరీపై ఆందోళనలో అభిమానులు



**ముంబయి జూలై 12 (వుదయం) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల పవన్ కల్యాణ్ తన కుడి భుజానికి నగరంలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో శస్త్రచికిత్స (సర్జరీ) చేయించుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన అక్కడ కోలుకుంటున్నారు. కొద్దిసేపటి క్రితమే ముంబయిలోని ఆసుపత్రికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేరుగా పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లారు. ఆయనతో దాదాపు అరగంట పాటు మాట్లాడి, సర్జరీ వివరాలను, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా సీఎం ఆకాంక్షించారు. బాబు వెంట పలువురు ముఖ్య నాయకులు కూడా ఉన్నారు.

**కట్లతో కనిపించిన పవన్.. ఫ్యాన్స్ ఆందోళన**

ముఖ్యమంత్రి పరామర్శిస్తున్న సమయంలో పవన్ కల్యాణ్ కుడిచేతికి పెద్ద ఎత్తున సర్జికల్ కట్లు (బ్యాండేజీలు) కట్టి ఉండటం కనిపించింది. ఈ భేటికి సంబంధించిన విజువల్స్ బయటకు రావడంతో జనసేన శ్రేణులు, పవన్ కల్యాణ్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర భావోద్వేగానికి లోనవుతున్నారు. తమ ప్రియతమ నాయకుడు త్వరగా కోలుకోవాలంటూ ట్విట్టర్ (X), ఇన్స్టాగ్రామ్లలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. గత కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతున్న పవన్, షెడ్యూల్ ప్రకారం ఈ శస్త్రచికిత్స చేయించుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. డాక్టర్ల పర్యవేక్షణలో ఆయన మరికొన్ని రోజులు ముంబయిలోనే విశ్రాంతి తీసుకోనున్నారు.


### రియాద్-హైదరాబాద్

మెయిల్ ద్వారా బాంబు హెచ్చరిక

# విమానానికి బాంబు బెదిరింపు



**శంషాబాద్ జూలై 12 (వుదయం) :** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఆదివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రియాద్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన అంతర్జాతీయ విమానంలో బాంబు ఉందని గుర్తు తెలియని దుండగుడు ఈమెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడు. రియాద్ నుంచి ప్రయాణికులతో బయలుదేరిన విమానం గగనతలంలో ఉండగా, ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ విభాగానికి ఆ గుర్తు తెలియని వ్యక్తి మెయిల్ పంపాడు. విమానం శంషాబాద్‌లో ల్యాండ్ అవ్వగానే పేల్చేస్తామని అందులో హెచ్చరించాడు. ఈ సమాచారం అందగానే భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. విమానం శంషాబాద్‌లో దిగగానే అధికారులు అత్యవసర తనిఖీలు చేపట్టారు. క్షుణ్ణంగా సోదాలు నిర్వహించిన అనంతరం, అందులో ఎటువంటి పేలుడు పదార్థాలు లేవని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై జీహెచ్ఐఏఎల్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈమెయిల్ పంపిన అగంతకుడు ఎవరన్నది గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం సహకారంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇటీవల వరుసగా వస్తున్న ఇటువంటి ఫేక్ బాంబు బెదిరింపుల నేపథ్యంలో, భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉండి ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పిస్తున్నాయి.



# విహారయాత్రలో గుండెపోటుతో

## హైదరాబాద్ మహిళ మృతి



**వికారాబాద్, జూలై 12 (వుదయం) :** విహారయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడిపేందుకు వెళ్లిన ఓ మహిళా ఉపాధ్యాయురాలు గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ విషాదకర ఘటన వికారాబాద్ జిల్లా అనంతగిరి అటవీ ప్రాంతంలో ఆదివారం జరిగింది. స్థానికులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌కు చెందిన ప్రియాంక మోల్ (47), ఒక ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. వారాంతపు సెలవు కావడంతో ఆదివారం ఉదయం తన కుటుంబానికి చెందిన మరో ముగ్గురితో కలిసి ఆమె అనంతగిరి అటవీ ప్రాంతానికి విహారయాత్రకు వచ్చారు. తొలుత నందిఘాట్ పరిసరాల్లో సందడి చేసిన వారు, అనంతరం ట్రెక్కింగ్ చేస్తూ వ్యూపాయింట్ వద్దకు చేరుకున్నారు. అడవి అందాలను తిలకిస్తున్న తరుణంలో ప్రియాంక మోల్ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. కుటుంబసభ్యులు ఆందోళనతో ఆమెను వెంటనే నాలుగు కిలోమీటర్ల దూరంలోని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఆమెకు గుండెపోటు రావడమే మరణానికి కారణమని వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. అప్పటి వరకు తమతో సరదాగా గడిపిన ప్రియాంక, నిమిషాల వ్యవధిలోనే విగత జీవిగా మారడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై ఇప్పటివరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.




# మహిళ సమైక్య భవనం శంకుస్థాపన.....



- గ్రామ సర్పంచ్ సింగయపల్లి నారాయణరావు.....

వుదయం న్యూస్
శివ్వంపేట జులై 12....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీకి V B G RAMG సెంట్రల్ ఫండ్స్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరైన సందర్భంగా మహిళా సమైక్య భవనం నేడు గ్రామ సర్పంచ్ సింగయ్యపల్లి నారాయణరావు ఆధ్వ ర్యంలో శంకుస్థాపన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాపయ్య చారి. మాజీ ఎంపీటీసీ నర్సింగరావు. మాజీ సర్పంచ్ బలమని నరేందర్. సీనియర్ నాయకులు కిషన్ రావు. రామచంద్ర రావు. పెంటయ్య. వేణుగోపాలరావు. లోహిత రావు. మాధవరావు. వెంకట్రావు. వార్డు సభ్యులు రాములు. అనిల్. కుమార్. ప్రవీణ్. దుర్గయ్య. మరియు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం



కోహీర్
జులై 12 (వుదయం ప్రతినిధి )

కోహీర్ మండలం కవేలి చౌరస్తా వద్ద నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పార్టీ ముఖ్య నాయకులు మరియు ప్రజాప్రతినిధులు కలిసి అధికారికంగా రిబ్బన్ కట్ చేసి ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య నాయకులను కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యాలయ ప్రాంగణమంతా పార్టీ జెండాలు, తోరణాలతో అలంకరించడంతో అక్కడ పండుగ సందడి నెలకొంది.కోహీర్ మండలంలోని నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.నూతన కార్యాలయం ఏర్పాటుతో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.
స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మరియు వాటిని పరిష్కరించడానికి ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం ఇకపై ప్రతి వారం కార్యాలయంలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మండల కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల నూతన మండల, పట్టణ అధ్యక్షులను నియామించారు. కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సువర్ణ , మల్లన్న పాటిల్ . మాట్లాడుతూ ఆదిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో కలిసి మెలసి పార్టీ ప్రతిష్ఠిత కొరకు పని చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి కోహీర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, మాజీ జడ్పీటీసీ రాందాస్, సర్పంచ్ లు విద్యాసాగర్, విష్ణు, అశోక్, సయ్యద్ అహ్మద్, లియాఖత్, రాజుకుమార్, అనిల్, వీరారెడ్డి, అమృతప్ప, కౌన్సిలర్ శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, శంషీర్ అలీ, ముజఫర్, జీవరత్నం, జగదీశ్ రెడ్డి, కవెల్లి క్రిష్ణ, షౌకత్ అలి, మాణికప్ప, మల్లికార్జున్ పాటిల్, బాపూజీ, మధుసూదన్ రెడ్డి, మామిడ్డి నర్సింలు, ఎక్బాల్, మునిర్ పాటెల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# శివభక్తుల జూలై 13. ప్రత్యేకమైన రోజు.....

శాస్త్రులు నటరాజ్ శర్మ......
వుదయం న్యూస్
శివ్వంపేట జులై 12......



13. 2026 సోమవారం రోజు శివభక్తులకు ఎంతో ప్రత్యేకమైన రోజుగా భావిస్తున్నారు. వేద పండితులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఈలా వివరించారు. ఆధ్యాత్మిక విశ్వాసాల ప్రకారం ఈ రోజున అత్యంత అరుదైన శివయోగం ఏర్పడుతోంది. దాదాపు 220 సంవత్సరాల కాలంలో చాలా తక్కువ సార్లు మాత్రమే వచ్చే ఈ విశేష యోగం కారణంగా దేశవ్యాప్తంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు శివాలయాలను సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు గూడూరు గ్రామం లోని శ్రీ గురు పీఠం లో కొలువు తీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి అభిషేకం చేసినచో సకల పాపాలు. దోషాలు తొలగుతాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అదృష్టని వినియోగించుకోవాలని.తెలుపనైనది.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పరిశీలించిన కోదాడ ఆర్డీఓ

అనంతగిరి
జులై 12 వుదయం

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా అనంతగిరి మండలంలోని శాంతినగర్ గ్రామంలో గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 138 ,139 లకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫామ్స్ ని సేకరించుట ఆన్లైన్లో నమోదు చేయుటలకు సంబంధించిన ప్రక్రియలను కోదాడ రాజస్వ మండలాధికారి హాజరై పరిశీలించనైనది. ఇట్టి పనిని సాధ్యమైనంత త్వరగా ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయవలసిందిగా బిఎల్ఓ లను, సహాయక సిబ్బందిని ఆదేశించినారు మరియు తగు సూచనలు కూడా జారీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో శ్రీయుత తహశీల్దార్ కమలాకర్, రెవిన్యూ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది , బిఎల్ఓ లు, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంట రెడ్డి తిరుపతిరెడ్డి...



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నగరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుభాష్ శోభ,ల వివాహానికి ముఖ్యఅతిథిగా మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఏడుపాయల వన దుర్గ మాత మాజీ ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, లచ్చపేట రాములు గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి రవీందర్, గేమ్ సింగ్, అరుణ్ కుమార్, వార్డు సభ్యులు పంపరి నగేష్, నాయకులు మారం వినయ్, తాడెంమల్లేశం,గంజి నవీన్, తదితరులు పాల్గొన్నారు

# 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిలుకూరు
జులై 12: ( వుదయం )

మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19982001 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు.కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. పదో తరగతి పాసై 25 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు , శ్రీనివాస్ రెడ్డి రామారావు, వెన్నెపల్లి శ్రీను, రఫీ, హేమలత, ఉమా, వారు మాట్లాడుతూ, తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో, 19982001 బ్యాచ్ కందుకూరి ఉపేందర్, లక్ష్మీనారాయణ, నూకపంగు తిరుపతిరావు, నరేష్, నవీన్, ఉమా, ఎల్లయ్య, కందుకూరి రమేష్, షేక్ హమీద్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన హేమచందర్ - పదవి విరమణ సన్మానం



సూర్యాపేట, జూలై 12:
వుదయం ప్రతినిధి

తన 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన చకిలం హేమచందర్ పదవి విరమణ సన్మానోత్సవం ఆదివారం స్థానిక విజయ్ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా జరిగింది.విద్యారంగానికి తీరని లోటుఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యా జేఏసి చైర్మన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, హేమచందర్ లెక్చరర్ గా, ప్రిన్సిపల్ గా, ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ గా పనిచేస్తూ విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేవారన్నారు. ప్రతి సమస్యను సులువుగా తీసుకొని పరిష్కారం చూపేవారని కొనియాడారు. ఆయన పదవి విరమణ ఇంటర్ బోర్డుకు తీరని లోటు అయినప్పటికీ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం కాబట్టి ఆయన భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.సహ ఉద్యోగుల స్మృతులు హేమచందర్ గారు అందించిన సహకారాన్ని సహ ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. విద్యార్థి శ్రేయస్సును ఎప్పుడూ ప్రథమంగా భావించే వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ సన్మానోత్సవంలో వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ పెరుమాళ్ళ యాదయ్య, శాగంటి శ్రీనివాస్, చిత్రం యాదగిరి, భానునాయక్, యర్ర అంజయ్య, సులోచనరాణి, డి.విజయనాయక్, ప్రసాద్, సైదులు, హేమ్లానాయక్, ఆర్.అవిలయ్య, కె.రామదాసు, గొడిశాల అశోక్, కర్నాటి శ్రీనివాస్, గునగంటి వెంకటేశ్వర్లు, గోరెంట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- ముఖ్యమంత్రిని కలిసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- తెలంగాణ ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధుల వినతి

దమ్మపేట ,
జూలై 12: (వుదయం ప్రతినిధి ):



రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థల్లో స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాలను మరింత విస్తరించి, గిరిజన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం అత్యంత సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పుస్తక విద్యతో పాటు జీవితంలో అవసరమైన అనేక విలువలను అలవర్చుకుంటారని వివరించారు.
రాష్ట్రంలోని అనేక గిరిజన సంక్షేమ పాఠశాలల్లో స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాలు పరిమిత స్థాయిలో మాత్రమే కొనసాగుతున్నాయని, తగిన ఆర్థిక వనరులు, శిక్షణా సామగ్రి, యూనిఫారాలు, క్యాంపింగ్ పరికరాలు, శిక్షకుల కొరత కారణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందడం లేదని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని కోరింది.స్కౌటింగ్ అండ్ గైడింగ్ ద్వారా విద్యార్థుల్లో సమయపాలన, క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో పాల్గొనే సామర్థ్యం, ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన వంటి అనేక సానుకూల లక్షణాలు పెంపొందుతాయని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి శిక్షణా శిబిరాల్లో పాల్గొనే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
అదేవిధంగా ప్రతి గిరిజన సంక్షేమ పాఠశాలలో శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లను నియమించి, విద్యార్థులకు నిరంతర శిక్షణ అందించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు వివిధ శిక్షణా శిబిరాలు, సాహస యాత్రలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే గిరిజన విద్యార్థుల ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.విద్యార్థుల్లో దేశభక్తి, రాజ్యాంగ విలువలు, సామాజిక చైతన్యం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, రక్తదానం, విపత్తుల నిర్వహణ, ప్రథమ చికిత్స వంటి అంశాలపై అవగాహన పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం విశేష పాత్ర పోషిస్తోందని ప్రతినిధులు వివరించారు. ఆధునిక సమాజంలో విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు జీవన నైపుణ్యాలను కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఈ ఉద్యమం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను మరింత బలోపేతం చేసే దిశగా స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో గిరిజన యువత సమాజానికి ఆదర్శంగా నిలిచే నాయకులుగా ఎదగాలంటే ఇలాంటి వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో తెలంగాణ ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు బి. గోపాలరావు, టి. నరేందర్, పీవీఎస్ ప్రసాద్, శ్రీమతి టి. లక్ష్మి, శ్రీమతి కె. కన్నమ్మ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

- వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాలి
- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్.

చిలుకూరు
జూలై 12( వుదయం )



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేసి, వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.ఆదివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం చిలుకూరు గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ముఖ్యంగా ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను రూ.6, 000లకు పెంచాలని,బస్సుల్లో వికలాంగులకు 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి వెంటనే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని,మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం 2016లో వికలాంగుల రక్షణకై తీసుకు వచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం-2016ను సమర్థవంతంగా అమలు చేసి, చట్టం నిబంధనల మేరకు అన్ని రంగాల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో ఒక మహిళ వికలాంగురాలికి, ఒక పురుష వికలాంగుడికి గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లోను వికలాంగులకు అవకాశం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగునే మంత్రిగా నియమించాలని, రాష్ట్రంలో నూతన పింఛన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, త్వరలో లక్షలాదిమంది వికలాంగులతో చేపట్టే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ ముట్టడికి చిలుకూరు గ్రామం నుంచి వికలాంగులు ఎక్కువ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో సంఘం మండల విద్యార్థి భాగం నాయకులు యరగాని బజార్, సంఘం చిలుకూరు గ్రామ శాఖ నాయకులు కస్తూరి వీరబాబు, గజ్జి సైదులు, కిట్టమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న 'జైల్ భరో': ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం



మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , కర్షక, వ్యవసాయ కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని , నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని, జాతీయ ఆహార భద్రత చట్ట సవరణలను విరమించుకోవాలనే డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 10 న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న " జైల్ భరో " కార్యక్రమంలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్, భువనగిరిలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో " జిల్లా సదస్సు " సిఐటియు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జల్లెల పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారని అన్నారు. ఈ విత్తన సవరణ వల్ల నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల పంట నష్టపోతే కంపెనీల బాధ్యత లేకుండా పోయి రైతాంగం నష్టపోతారని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్ కంపెనీల గుత్తాధిపత్యం కోసం మోడీ ప్రభుత్వం ఇలాంటి నాటకాలు ఆడుతుందని అన్నారు. పేదలకు బువ్వ పెడుతూ ఎంతో ఉపయోగపడుతున్న జాతీయ ఆహార భద్రత చట్టాన్ని కూడా మార్చడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇప్పటివరకు అంత్యోదయ అన్న యోజన కింద పేద కుటుంబాలకు నెలకు 35 కిలోల బియ్యం ఇచ్చే దానిని మార్చి కేవలం ఆ కార్డు ఉన్న ఒక్కొక్క వ్యక్తికి 7 కిలోలు ఇస్తానని చెప్పడం చాలా దారుణమని అన్నారు. చట్టం వల్ల పేదోడి నోటికాడి పువ్వను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మూడు సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి పాండు, సిరుపంగి స్వామి, జూకంటి పౌల్, సల్లూరి కుమార్, మాయ కృష్ణ , కోట రామచంద్రారెడ్డి , కందాడి సత్తిరెడ్డి , ఫైళ్ల యాదిరెడ్డి, గొరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేష్ , మంచాల మదు, బొడ్డు కిషన్, ర్యాకల శ్రీశైలం,బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ సైకోకు, రేవంత్ మాటలకు తేడా లేదు" - జగదీష్ రెడ్డి ఫైర్



- కేసీఆర్ రక్తం చెమటగా మారి తెలంగాణ వచ్చింది" - మాజీ మంత్రి
- రిటైర్డ్ ఇంజనీర్లను బెదిరించడం దారుణం - జగదీష్ రెడ్డి

హైదరాబాద్,
జూలై 12: (వుదయం)

తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు."రేవంత్ వ్యాఖ్యలు రాక్షస మనస్తత్వానికి నిదర్శనం"షాబాద్ సైకో ఘటనకు, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు తేడా లేదని ఆరోపించారు. "బీఆర్ఎస్ నేతల రక్తాన్ని పొలాల్లో చల్లుతా అనడం రాక్షస మనస్తత్వమే. కేసీఆర్ రక్తం చెమటగా మారి తెలంగాణ రాష్ట్రం వచ్చింది. మా రక్తం కావాలంటే కేటీఆర్ తో సహా అందరం సిద్ధంగా ఉన్నాం" అని సవాల్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహుల చేతిలో ఆయుధంగా ఉన్నారని, ఇప్పుడు కూడా అదే తీరు కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు.కాళేశ్వరం, నీటి పారుదలపై విమర్శలుకేసీఆర్ కాళేశ్వరం ద్వారా గొప్ప అవకాశం సృష్టించారని, కానీ రేవంత్ రెడ్డి కక్షతో రైతులకు నీరు ఇవ్వడం లేదన్నారు. మేడిగడ్డపై సీఎం మూర్ఖత్వపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ ఎల్ నినోతో మంచి నీళ్లకు ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉందని, విద్యుత్ బిల్లు సాకుతో రైతులకు నీళ్లు ఇవ్వొద్దని దేశద్రోహులు మాత్రమే మాట్లాడతారని అన్నారు.రిటైర్డ్ ఇంజనీర్లను బెదిరించడంపై ఆగ్రహంరిటైర్డ్ ఇంజనీర్లను జైల్లో పెడతానని సీఎం బెదిరించడం దారుణమన్నారు. "రిటైర్డ్ ఇంజనీర్లు తెలంగాణ వాదులుగా మాత్రమే మాట్లాడుతున్నారు. వాస్తవాలు మాట్లాడితే బెల్ట్ ట్రీట్మెంట్ ఇస్తారా? జైల్లో పెట్టిన వాళ్లు కాలగర్భంలో కలిశారు" అని హెచ్చరించారు.భద్రాచలం, ఉత్తమ్ కుమార్ రెడ్డిపైభద్రాచలం కొట్టుకుపోతుందని అజ్ఞానపు సీఎం, మంత్రి అంటున్నారని విమర్శించారు. 290 టీఎంసీల వరద వచ్చినా భద్రాచలంకు ఏం కాలేదని గుర్తు చేశారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏ మూర్ఖుడు చెప్పిండో తెలియదు. సీఎం పదవి పిచ్చిలో ఆయనకు జ్ఞాపక శక్తి తగ్గింది. దీనిపై చర్చకు సిద్ధమా?" అని ప్రశ్నించారు.శాంతిభద్రతలు, రాజకీయాలపైరేవంత్ రెడ్డి పాలనలో 50 శాతం నేరాలు పెరిగాయని, డీజీపీ ఏం రివ్యూ చేస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎలాంటి కేసులు పెట్టాలో డీజీపీ ఆలోచించాలన్నారు. "చీడ పురుగు అంటే సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు" అని ఆరోపించారు. "వీళ్లకు అసెంబ్లీ పెట్టే దమ్ము ఉందా? కేసీఆర్ వస్తే లాగులు తడుపుకుంటారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే. తెలంగాణలో ఉన్నది హైబ్రిడ్ కాంగ్రెస్" అని జగదీష్ రెడ్డి అన్నారు."రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

# విశ్వకర్మ మనుమయ సంఘం నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



- జిల్లా అధ్యక్షులు,చోల్లెటి రమేష్
- ప్రధాన కార్యదర్శి, గుంటోజు వెంకటాచారి

నల్లగొండ టౌన్
వుదయం వార్త ప్రతినిధి జూలై 12

- జిల్లా అధ్యక్షులు: చోల్లెటి రమేష్
- ప్రధాన కార్యదర్శి: గుంటోజు వెంకటాచారి
- ఉపాధ్యక్షులు: శిరసనగండ్ల ఈశ్వరాచారి
- కోశాధికారి: సంకోజు జేజయ్య
ప్రచార కార్యదర్శి: పోలోజు శివకుమార్
- సహాయ కార్యదర్శి: తుంగతుర్తి శంకర్

నల్గొండ పట్టణ కేంద్రంలో పట్టణంలోని విశ్వకర్మ భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాసోజు విశ్వనాథము చారి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన తెలంగాణ విశ్వకర్మ మనుమయ జిల్లా సమావేశం లో నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులు,చోల్లెటి రమేష్ ప్రధాన కార్యదర్శి, గుంటోజు వెంకటాచారి ఉపాధ్యక్షులు,శ్రీ శిరసనగండ్ల ఈశ్వరాచారి కోశాధికారి,శ్రీ సంకోజు జేజయ్య ప్రచార కార్యదర్శి పోలోజు శివకుమార్ సహాయ కార్యదర్శి తుంగతుర్తి శంకర్ ఎన్నికయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ... తమపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, జిల్లాలోని విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆషణ్మాచారి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు చక్రహరి రామరాజు గౌరవాధ్యక్షులు కుందారపు గణేష్ చారి, సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు కోశాధికారి గంధాల శ్రీనివాస చారి కార్యదర్శులు కేకే చారి ఆనందోజు సత్యనారాయణ ఉప్పల లక్ష్మీనారాయణ ఉడుముల బ్రహ్మచారి రామరాజు పోలోజు రమేష్ చారి బ్రహ్మచారి వివిధ మండలాల కమ్మరి వడ్రంగి మనుమయ సంఘ నాయకులు పాల్గొన్నారు

# దత్తాత్రేయ ను కలిగిన టీడబ్ల్యూజేఎఫ్ నేత



**హైదరాబాద్, వుదయం ప్రతినిధి జూలై 12:**

కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదివారం రాంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని దత్తాత్రేయ కు అందజేశారు. మీడియా రంగం, జర్నలిజం వృత్తి పరిస్థితులు, యూనియన్ కార్యకలాపాలు తదితర విషయాలపై కొద్ది సేపు చర్చించడం జరిగింది. దత్తాత్రేయ ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

# రక్త దానం చేసి ప్రాణదాతలుగా మారండి

- **బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజు**

**బాచుపల్లి, జులై 12, (వుదయం ప్రతినిధి ):**

యువత మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజు అన్నారు.తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ వారు మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని శోభన దయాగ్నస్టిక్ సెంటర్‌లో ఆర్థోపెటిక్ డాక్టర్ సాయిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి డాక్టర్ దాసి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించి వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ సాయి చంద్రని, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని రాష్ట్రవ్యాప్తంగా రోజు సగటున 70 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కనీసం 20 మంది వరకు రోజు మృత్యువాత పడుతున్నారని ప్రమాదం బారిన పడిన వారందరికీ రక్తం అవసరమని, గర్భిణీ స్త్రీలకు, క్యాన్సర్ పేషెంట్లు తలసీమియా వ్యాధితో బాధపడే వారికీ రక్తం అవసరమని తెలియజేస్తూ యువత రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా మారాలని సామాజిక స్పృహతో,



బాధ్యతతో దేశభక్తితో ఈ కార్యక్రమాన్ని తరచూ ఏర్పాటు చేయాలని డాక్టర్ సాయి చంద్రని కోరారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను అభినందిస్తూ వారి సేవాభావాన్ని కొనియాడారు. సమాజానికి రక్తదాతలు అందిస్తున్న అమూల్యమైన సేవ ఎంతో గొప్పదని పేర్కొంటూ ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసు, స్నేహితులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ గోయాజ్ ప్రారంభం

**హైదరాబాద్, జూలై 12(వుదయం):** భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ GOYAZ, తెలంగాణలో కరీంనగర్ నగరంలో తన 28వ షోరూమ్ ప్రారంభాన్ని గర్వంగా ప్రకటిస్తోంది. సుమారు 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ నూతన షోరూమ్‌ను తెలంగాణ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు జూలై 11న ఉదయం 10:41 గంటలకు ఘనంగా ప్రారంభించారు. సాంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక డిజైన్లతో మేళవించిన అత్యంత షాపింగ్ అనుభూతిని అందించేలా ఈ షోరూమ్‌ను రూపొందించారు.

దక్షిణ భారతదేశ వ్యాప్తంగా సిల్వర్ జ్యువెలరీ విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న GOYAZ, ఈ తాజా ప్రారంభంతో తన విస్తరణను మరింత బలోపేతం చేసుకుంటూ లగ్జరీ, నాణ్యత, వైవిధ్యానికి మరో మైలురాయిని చేరుకుంది. కరీంనగర్ షోరూమ్‌లో బహుమతుల కోసం, శుభకార్యాల కోసం, అలాగే నిత్య వినియోగానికి అనువైన అద్భుతమైన సిల్వర్ ఆభరణాల విస్తృత కలెక్షన్ అందుబాటులో ఉంది.

గ్రాండ్ ఓపెనింగ్ ప్రత్యేక ఆఫర్లు (జూలై 11 నుంచి ఆగస్టు 2 వరకు మాత్రమే):

₹1,00,000 పైగా కొనుగోలు చేస్తే ₹25,000 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ

₹50,000 పైగా కొనుగోలు చేస్తే ₹12,000 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ

₹25,000 పైగా కొనుగోలు చేస్తే ₹6,000 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ

₹10,000 పైగా కొనుగోలు చేస్తే ₹2,000 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ

అన్ని కొనుగోళ్లపై GST పూర్తిగా ఉచితం (GSTను మా తరఫున మేమే చెల్లిస్తాము)

GOYAZ ప్రత్యేక సేవలు, అత్యద్భుతమైన లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ కలెక్షన్లతో ఇప్పుడు కరీంనగర్‌లో ప్రత్యక్షంగా అనుభవించండి. త్వరలోనే మరిన్ని నగరాల్లో విస్తరణకు సిద్ధమవుతున్న GOYAZ, భారతదేశంలో లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ రంగంలో తన అగ్రస్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది.

# ఉద్యోగాల కోసం ఎదురుచూడొద్దు.ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగండి





- **ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి**
- **అవంతి కళాశాలల 'కాన్ఫ్లుయెన్స్-అలుమ్ని మీట్-2026'లో విద్యార్థులకు విజయ మంత్రం**

**ముషీరాబాద్, జూలై 12(వుదయం):** నేటి విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, పదిమందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, నిరంతర అభ్యాసంతో యువత సమాజాభివృద్ధికి దోహదపడే నాయకులుగా ఎదగాలని సూచించారు. కాచిగూడలోని మున్నూరు కాపు సంఘం హాలులో ఆదివారం అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన 'కాన్ఫ్లుయెన్స్-అలుమ్నిమీట్-2026' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ మాట్లాడుతూ, కళాశాల విద్య డిగ్రీతో ముగియకుండా బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దే దిశగా సాగాలని అన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకుని వారికి స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, 35 ఏళ్లుగా అవంతి విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ నైపుణ్యాల శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, పూర్వ విద్యార్థుల విజయాలే సంస్థకు నిజమైన గుర్తింపని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ కళాశాల జ్ఞాపకాలను పంచుకుని అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ సోనియా శ్రీకాంత్ సురంపూడి, డాక్టర్ ఎం. ప్రియాంక, ఐ. శ్రవణ్ కుమార్, ఎం.వి.ఎస్.ఎస్. నందీష్, డాక్టర్ వై. జయప్రద, ప్రొఫెసర్ ఎస్. అప్పారావు, డాక్టర్ బైస్ స్వాతి, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను చీల్చిచెండాడండి!

- **కమీషన్లు ఇస్తేనే బిల్లులా?.. కాంగ్రెస్ పాలనలో అడుగడుగునా అవినీతి!**
- **నాడు ఒక కుటుంబం.. నేడు అన్నిస్థాయిల్లో దోపిడీ: ఎంపీ డీకే అరుణ ధ్వజం**
- **గద్వాల బీజేపీ కార్యవర్గ భేటీలో దిశానిర్దేశం.. కాషాయ గూటికి భారీగా యువత**



**గద్వాల, జూలై 12 (వుదయం బ్యూరో):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలని, ప్రజాసమస్యలపై నిరంతర పోరాటాలతో పాలకుల వైఫల్యాలను క్షేత్రస్థాయిలో చీల్చిచెండాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను, విప్లవాత్మక అభివృద్ధి పథకాలను ఇంటింటికీ చేరవేస్తూ.. జన హృదయాలను గెలవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కదలాలని స్పష్టం చేశారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో ఆదివారం జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీకే అరుణ.. పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**బోగస్ ఓట్లపై 'సర్జికల్ స్ట్రైక్' జరగాలి!**

ఎన్నికల సన్నద్ధత, సంస్థాగత బలోపేతంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ.. "ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ఓటర్ల జాబితాలో అధికార పార్టీల అండతో చేరిన బోగస్ ఓట్లను ఏరిపారేయడంలో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పహారా కాయాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో తిరుగులేని అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో పార్టీకి తిరుగులేని కవచాన్ని నిర్మించాలి" అని డీకే అరుణ పిలుపునిచ్చారు.

**కేంద్ర నిధులు లేకపోతే.. గ్రామాల్లో 'అభివృద్ధి' శూన్యం!**

రాష్ట్రంలో కాంగ్రెస్ తుగ్లక్ చర్యల వల్ల తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులన్నీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే సాగుతున్నాయి. ప్రగతిలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఒక్క రూపాయి కూడా కనిపించకపోవడం సిగ్గుచేటు. కేంద్ర నిధులను తమ ఖాతాలో వేసుకునేందుకు రాష్ట్ర పాలకులు పాకులాడుతున్నారు" అని దుయ్యబట్టారు.

**తెరవెనుక 'చేతులు' కలిపిన కాంగ్రెస్ - బీఆర్ఎస్!**

గత బీఆర్ఎస్ హయాంలో అధికారం, అవినీతి ఒకే కుటుంబానికి పరిమితమైతే.. నేటి కాంగ్రెస్ పాలనలో అడుగడుగునా, అన్ని స్థాయిల్లోనూ అవినీతి క్యాన్సర్‌లా విస్తరించిందని డీకే అరుణ ఆరోపించారు. "కమీషన్లు ఇస్తేనే కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతున్నాయి. పర్సంటేజీల కోసమే పాలన సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బయటకు కొట్టుకుంటున్నట్లు నటిస్తూ.. తెరవెనుక మాత్రం పరస్పర అవగాహనతో లాలూచీ రాజకీయం చేస్తున్నాయి" అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మార్కు 'బోగస్' హామీలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని, వారిని అప్రమత్తం చేసే గురుతర బాధ్యత బీజేపీ కార్యకర్తలపైనే ఉందన్నారు.

**తెలంగాణలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ ఖాయం!**

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని, ప్రజల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించాలని ఆమె పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే పార్టీ అధికారంలో ఉండే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వంతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని డీకే అరుణ స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి, మాజీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కేకే రెడ్డి, శ్యామ్‌రావు, మాజీ అసెంబ్లీ అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్‌తో పాటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేవీపీఎస్ తరగతులను జయప్రదం చేయాలి



**వుదయం,కంగ్టి:**

కుల,వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు కంగ్టి లో ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతు జూలై 25,26 తేదీలల్లో నారాయణఖేడ్,పట్టణంలో కులవివక్ష వ్యతిరేక పోరాట, సంఘం (కేవీపీఎస్) జిల్లా,సామాజిక ఉద్యమ శిక్షణ,తరగతులు నిర్వహించడం, జరుగుతుందని అన్నారు,కేవీపీఎస్,కుల వివక్ష కు వ్యతిరేకంగా,అసమానతలకు వ్యతిరేకంగా, పోరాడుతుందన్నారు దళితులపై,జరుగుతున్న,దాడులకు వ్యతిరేకంగా,దళితులకు,అండగా పోరాడుతున్నామని ,రాజ్యాంగ రక్షణ కోసం, రిజర్వేషన్లు, అమలు కోసం పోరాడుతామని, వైద్యం, వైద్యం, దళితుల అసైన్డ్ భూముల రక్షణ కోసం పోరాడుతమన్నారు.

నారాయణ ఖేడ్ పట్టణంలో ఈ నెల 25,26తేదీలల్లో జరిగే సామాజిక ఉద్యమ శిక్షణ తరగతుల జయప్రదనికి సహకరించగలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గణపతి సంఘం మండలం అధ్యక్షులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల సంఘం అధ్యక్షురాలుగా కవిత జగదీష్ ఏకగ్రీవ ఎన్నిక

- **నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు గోపాల్ చౌహాన్**

**తాండూరు, జూలై 12 వుదయం ప్రతినిధి :-**

తాండూరు మండల ఉప సర్పంచుల సంఘం నూతన అధ్యక్షురాలుగా వీరారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ కవిత జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎంపీటీ ఫంక్షన్ హాల్ లో మండలంలోని ఉప సర్పంచులందరి ఏకాభిప్రాయంతో ఆమెను ఈ పదవికి ఎన్నుకోవడం విశేషం. ఈ మేరకు తాండూరులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ చౌహాన్ చేతుల మీదుగా ఆమెకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోపాల్ చౌహాన్ మాట్లాడుతూ... మండలంలో ఉప సర్పంచుల హక్కుల సాధనకు, గ్రామాల్లో స్థానిక సంస్థల బలోపేతానికి నూతన కార్యవర్గం శ్రమించాలని పిలుపునిచ్చారు. కవిత జగదీష్ నాయకత్వంలో తాండూరు మండలం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు."మండలంలోని ఉప సర్పంచులందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరినీ కలుపుకొని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నా శాయశక్తులా కృషి చేస్తాను."- కవిత జగదీష్,



నూతన అధ్యక్షురాలు

ఈ కార్యక్రమంలో తాండూరు మండలానికి చెందిన పలువురు ఉప సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన అధ్యక్షురాలు కవిత జగదీష్‌కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు గౌరవ అధ్యక్షులు కే విష్ణు వర్ధన్ రెడ్డి, రాసనం ఇంద్రజ రెడ్డి, ఉపాధ్యక్షులు బెల్కటూరు ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మిట్ట బాస్ పల్లి ఉప సర్పంచ్ బసంత్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ . లంబాడీ రమేష్,రాజుప్రధాన కార్యదర్శకులు సజ్జాత్ పటేల్,టీ పప్పి,కార్యదర్శులు బాల రాజు, శ్రీనివాస్,సలహాధారులు,సువర్ణ,హేమలత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

- **జిల్లాలో 2.12 లక్షల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**
- **ఏర్పాట్లు పూర్తి చేసిన వైద్య ఆరోగ్యశాఖ: డీఎంహెచ్‌వో డా. సీహెచ్. ధనరాజ్**

**సిద్దిపేట, జులై 12 (వుదయం బ్యూరో)**

జిల్లాలో పిల్లల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సోమవారం (జూలై 13) నిర్వహించనున్న 'జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం' కోసం వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. సీహెచ్. ధనరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల 2,12,569 మంది అర్హులైన పిల్లలను గుర్తించామని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు. వీరి కోసం మొత్తం 2,461 పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్య సిబ్బంది సమక్షంలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. జూలై 13న మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లల కోసం జూలై 20న ప్రత్యేకంగా 'మాప్‌అప్ డే' నిర్వహించి మాత్రలు అందజేస్తామని చెప్పారు.

1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర (1/2 టాబ్లెట్) 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్ర (1 టాబ్లెట్) ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎలాంటి హానికరమైన దుష్ప్రభావాలు ఉండవని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు గురికాకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలని డీఎంహెచ్‌వో కోరారు. విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో ప్రతి చిన్నారికి మాత్ర అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, బలహీనత, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు వస్తాయని డా. ధనరాజ్ హెచ్చరించారు. వీటి నివారణకు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు కత్తిరించుకోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం, పండ్లు, కూరగాయలను కడిగి వాడుకోవడం, పాదరక్షలు ధరించడం మరియు మరుగుదొడ్లను మాత్రమే వినియోగించడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లను పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# గజ్వేల్‌లో 'డ్రీమ్ వేవ్ గ్లోబల్' విదేశీ విద్యా సంస్థ ప్రారంభం

- **కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి**
- **విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు సువర్ణావకాశం**

**గజ్వేల్, జూలై 12 (వుదయం ప్రతినిధి)ఫ**

విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే కలలను సాకారం చేసేందుకు 'డ్రీమ్ వేవ్ గ్లోబల్' ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఎంతగానో తోడ్పడుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ముట్రాజ్‌పల్లి రోడ్, శ్రీకృష్ణ న్యూరో హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ డ్రీమ్ వేవ్ గ్లోబల్ కార్యాలయాన్ని ఆదివారం వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యావకాశాలను చేరవ చేయడమే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ యాజమాన్యం అనిల్ గౌడ్, శివారెడ్డి బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ, యువత స్వశక్తితో అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు, నిపుణులకు తమ సంస్థ ఒక ప్రముఖ గమ్యస్థానంగా నిలుస్తుందని తెలిపారు.



విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు, వీసా ప్రాసెసింగ్, స్కాలర్‌షిప్ గైడెన్స్‌తో పాటు విద్యార్థుల కలలను సాకారం చేయడానికి అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 9618509994, 7823749071నంబర్లలో సంప్రదించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రముఖ నాయకులు సమీర్, నరేష్ గౌడ్, జాకీర్, తఖియోద్దీన్, ఫైజల్, కొండల్ రెడ్డి, భాను గౌడ్ మరియు యాజమాన్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిలాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**కోహీర్, జులై 12 ( వుదయం ప్రతినిధి ):**

కోహీర్ మండలం. బిలాల్ పూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇంటిని లబ్ధిదారులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సొంతింటి కల నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గూడు కల్పించడమే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. గతంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన సంక్షేమ ఫలాలను గుర్తుచేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది.



సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెడుతోంది.గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న ఈ పాలనలో, ఎక్కడా రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ పేదల సొంతింటి కలను ఈ ప్రభుత్వం నిజం చేస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వేలాది కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కోహీర్ మండల్ ప్రెసిడెంట్ టీ సువర్ణ మల్లన్న పటేల్, శ్రీధర్ రెడ్డి, మునీర్ పటేల్, సర్పంచ్ స్వర్ణ అశోక్, ముర్తుల్, ముజాఫిర్, ముజామిల్, ముజాఫ్, రాజు, విష్ణు, మనోహర్ అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్‌ఫారమ్‌లపై 'ప్రయాణ' వేదన!

- **గద్వాల్ స్టేషన్‌లో నరకప్రాయంగా మారిన రైలు నిరీక్షణ**
- **గంటల తరబడి జాప్యం.. కనీస వసతులు లేక నేలపైనే వృద్ధుల పడిగాపులు**
- **ఛార్జీల వసూళ్లలో ఉన్న శ్రద్ధ.. సౌకర్యాలపై లేదంటూ ప్రయాణికుల ఆగ్రహం**

**గద్వాల జూలై 12 (వుదయం బ్యూరో)**

దక్షిణ మధ్య రైల్వే శాఖ సమయపాలన పూర్తిగా గాడి తప్పడంతో జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ప్రయాణాన్ని సుఖవంతం చేయాల్సిన రైల్వే శాఖ.. గంటల తరబడి జాప్యంతో జనానికి చుక్కలు చూపిస్తోంది. రైళ్లు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం.. వస్తే ఎప్పుడు గమ్యస్థానం చేరుస్తాయో లేని నమ్మకం మధ్య చిన్నారులు, మహిళలు, వృద్ధులు ప్లాట్‌ఫారమ్‌లపైనే నరకయాతన అనుభవిస్తున్నారు.



**కాంక్రీటు గచ్చుపైనే వృద్ధుల విశ్రాంతి!**

రైళ్ల ఆలస్యం ఒక ఎత్తయితే.. స్టేషన్‌లో కనీస మౌలిక వసతులు కరువవ్వడం ప్రయాణికుల దుస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్లాట్‌ఫారమ్‌లపై సరిపడా బెంచీలు లేకపోవడంతో కిక్కిరిసిన జనం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. గంటల కొద్దీ నిలబడలేక వృద్ధులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులు కాంక్రీటు గచ్చుపైనే దుప్పట్లు పరుచుకుని పడుకుంటున్న దృశ్యాలు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ దారుణంగా తయారైందని ప్రయాణికులు మండిపడుతున్నారు.

**రైల్వే శాఖ తీరుపై సర్వత్రా ఆగ్రహం:**

"ఛార్జీల పెంపుపై ఉన్న శ్రద్ధ.. రైళ్లను సమయానికి నడపడంపై, స్టేషన్లలో కనీస సదుపాయాలు కల్పించడంపై రైల్వే అధికారులకు లేదు. రైలు కోసం నిరీక్షించడమే ఒక శిక్షలా మారింది." (బాధిత ప్రయాణికులు, గద్వాల్)

ఇప్పటికైనా కళ్లు తెరుస్తారా?

ప్రయాణికుల నుంచి కోట్ల రూపాయల ఆదాయాన్ని అర్జిస్తున్న రైల్వే బోర్డు.. గద్వాల్ స్టేషన్ దుస్థితిపై ఇప్పటికైనా కళ్లు తెరవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, రైళ్ల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు స్టేషన్‌లో మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచకపోతే ప్రయాణికుల ఆగ్రహం కట్టలు తెంచుకోవడం ఖాయంగా కనిపిస్తోంది

# నేడు ఎస్ఐఆర్ అవగాహన సదస్సు

**వుదయం పెద్ద శంకరంపేట ప్రతినిధి జులై 12**



నారాయణఖేడ్‌లో నేడు నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) అవగాహన సదస్సును బీ.ఆర్.ఎస్. శ్రేణులు విజయవంతం చేయాలని పెద్ద శంకరంపేట మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూత్కూరి సుభాష్ చంద్ర బోస్ పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి నాయకత్వంలో నారాయణఖేడ్‌లోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ సదస్సుకు మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి బీ.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని బాత్కూరి సుభాష్ చంద్రబోస్ కోరారు.

# మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి పర్యటన

**హైదరాబాద్, జూలై 12:**

రూ.1,775.51 కోట్ల అంచనా వ్యయంతో రహదారి పనులకు శంకుస్థాపనలుహైదరాబాద్, జూలై 12: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,775.51 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల విస్తరణ, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం శంకుస్థాపన చేయనున్నారు

**పర్యటన సాగనుందిలా:-**

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) ఫేజ్ 1 కింద చేపట్టనున్న నాలుగు ప్యాకేజీల పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నారాయణపేట జిల్లా మక్తల్‌లో రూ.573 కోట్లతో మహబూబ్‌నగర్1 ప్యాకేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గద్వాల-రాయచూర్ రహదారిపై రూ.339.39 కోట్లతో మహబూబ్‌నగర్2 ప్యాకేజీ పనులకు భూమి పూజ చేయనున్నారు.




**కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటా**

"మా నాన్న అయేతుల్లా ఖమేని మరణానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటా. ఆయన మరణానికి కారణమైన వారు కచ్చితంగా పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇది మా దేశం ఇరాన్ మొత్తంలో ఉన్న డిమాండ్. కచ్చితంగా దీన్ని నెరవేరుస్తా. మా నాయకుడితోపాటు అమరులైన వారందరి కోసం కచ్చితంగా ఆ హంతకులపై కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటాం. ఇప్పటికీ మమ్మల్ని లక్ష్యంగా ఎంచుకోవటానికి ప్రయత్నిస్తే... మా నుంచి తీవ్ర ప్రతిఘటన ఉంటుంది"

**-మొజ్తబా ఖమేని, ఇరాన్ సుప్రీం లీడర్**

## వేమన పద్యం

**కోతి నొనరదెచ్చి కొత్త పుట్టము గట్టి**
**కొండముచ్చులెల్ల గొలిచినట్లు**
**నీతిహీనునొద్ద నిర్భాగ్యుడుండుట**
**విశ్వదాభిరామ! వినురవేమ**



# సంపాదకీయం

## సఫలమా..? విఫలమా...?

టర్కీలో జరిగిన 32దేశాలతో కూడిన ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థ(నాటో) రెండు రోజుల సమావేశాలు సఫలమా? విఫలమా అంటే దెబ్బలాటముద్దులాటగా ముగిసిందని చెప్పవచ్చు. నాటో బడ్జెట్, ఉక్రెయిన్‌కు సాయం పెంచటం ప్రధాన అజెండాగా రాజధాని అంకారాలో సమావేశమైంది. వచ్చే సమావేశాన్ని అల్బేనియాలో నిర్వహించాలన్న ప్రతిపాదన మీద ఏకాభిప్రాయం లేకపోవటంతో తేదీలతో సహా దేన్నీ ఖరారు చేయకుండా ఎవరిపాటుకు వారు వెళ్లిపోయారు. నాటో చరిత్రలో ఇది ఒక పెద్ద వైఫల్యం, ఇది కూడా మిత్ర వైరుధ్యమే తప్ప శత్రు వైరుధ్యం కాదు. వచ్చే ఏడాది సమావేశం లేదంటే ఆచరణలో రెండేండ్ల వ్యవధి ఉంటుంది. అప్పటికి ట్రంప్ పదవీ కాలం కూడా పూర్తవుతుంది గనుక అప్పుడు చూసుకుందాం లెమ్మనే ఆలోచన దాని వెనుక ఉంది. నాటో అమెరికా సామ్రాజ్యవాదులు ఏర్పాటు చేసిన ఒక కీలకమైన మిలిటరీ కూటమి. అదిరించి బెదిరించి తన పబ్బం గడుపుకోవటానికి వాషింగ్టన్ చూస్తున్నది. రష్యాను చూసి భయపడుతున్న ఐరోపా దేశాలు కూడా అమెరికాతో తెగేదాకా లాగకుండా చూసుకుంటు న్నాయి. అదే సమయంలో అమెరికా పెత్తనం చెల్లదని, దానికి తాన తందాన అనేది లేదని తొలిసారిగా స్పష్టం చేశాయి. ఇరాన్‌పై తమ దాడులకు నాటో దేశాలు మద్దతుగా రాలేదన్న ఆగ్రహంతో ఊగిపోతున్న ట్రంప్ అంకారా రావటానికి కారణం, ఆ దేశనేత ఎర్డోగన్‌తో ఉన్న సంబంధాలే తప్ప మరొకటి కాదన్నాడు. ఆ వెంటనే మరోసారి నాటోపై విరుచుకుపడ్డాడు. ఈ తీరు తెన్నులు చూసిన తరువాత అమెరికా ఆగ్రహం తగ్గాలంటే వచ్చే సమావేశాన్ని వాయిదా వేస్తే మంచిదని కొన్ని దేశాలు భావించటంతో ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశం ముగిసింది. 'ఆ ఊరికి ఈ ఊరు ఎంతదూరమో ఈ ఊరికి ఆ ఊరూ అంతే దూరం' అన్నట్లుగా అమెరికా బింకాలు పోవటం తప్ప ఐరోపాను వదులుకొనేందుకు అది కూడా సిద్ధం కాదు. దాని ఆయుధాల విక్రయానికి నాటో పెద్ద మార్కెట్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. రానున్న రోజుల్లో తమ చేతికి మట్టి అంటకుండా చూసుకోవాలని వాషింగ్టన్ చూస్తోంది. ఎరక్కపోయి ఇరుక్కున్నట్లుగా పశ్చిమాసియా సంక్షోభంలో చిక్కుకున్న అమెరికా ట్రంప్ ఎలా బయటపడతాడో చూద్దామన్నట్లు ఐరోపా ధనిక దేశాలు ఉన్నాయి. లాభం లేనిదే వ్యాపారి వరదన పోడన్నట్లుగా టర్కీ నేత ఎర్డోగన్‌ను ట్రంప్ ఆకాశానికి ఎత్తాడంటే కాసుల వర్షం కనిపించటమే కారణం. తొలిసారి పాలనా కాలంలో ట్రంప్‌ఎర్డోగన్ సంబంధాలు సజావుగా లేవు. అమెరికాను ధిక్కరించి రష్యా నుంచి మనదేశం మాదిరే ఎస్400 రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసింది. ఇప్పుడు వాషింగ్టన్ నుంచి ఎఫ్35 విమానాల కొనుగోలుకు సిద్ధపడటమే ట్రంప్ పొగడ్తల మర్మం. అయితే టర్కీకి వాటిని విక్రయిస్తే మధ్య ప్రాచ్యంలో బలాబలాల్లో వచ్చే మార్పు తనకు నష్టదాయకమని ఇజ్రాయిల్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ ఏడాది చివరికి లక్ష్యంగా నిర్దేశించిన జీడీపీలో మిలటరీ ఖర్చు 3.5శాతాన్ని ఖర్చు చేస్తామని, రానున్న రోజుల్లో సభ్యదేశాలు ఐదుశాతం ఖర్చు చేయాలని సంకల్పం చెప్పుకున్నాయి. గతంలో అమెరికా నిర్దేశించిన రెండు శాతం నుంచి ఈ పెరుగుదలను చూస్తే రక్షణ పేరుతో యుద్ధోన్మాదంతో ముందుకు పోతున్నాయన్నది స్పష్టం. ఇది ఆయా సభ్యదేశాలకు ముప్పు తద్వారా అది యావత్ ప్రపంచానికి వస్తుందని వేరే చెప్పనవసరం లేదు. తాను అధికారానికి వస్తే 24 గంటల్లో ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తానని చెప్పిన ట్రంప్ ఏడాదిన్నర కావస్తున్న సమయంలో ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలు ఇచ్చి పోరును ఎగదోసేందుకు నాటో దేశాలతో కలసి ప్రయత్నించటం అంకారా సమావేశాల్లో యావత్ ప్రపంచం గమనించింది. సభ్య దేశాలు మిలిటరీ ఖర్చును పెంచుతున్నాయంటూ నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే శ్వేతభవన అధిపతి ట్రంప్‌ను ప్రసన్నం చేసుకొనేందుకు చూశాడు. దీంతో ట్రంప్ కూడా సమావేశం విజయవంతంగా ముగిసిందని స్పందించాడు. తమ ఖరీదైన పేట్రియాట్ క్షిపణులను ఉక్రెయిన్‌కు అందచేస్తామని, అక్కడే ఉత్పత్తి చేసేందుకు అనుమతి ఇస్తామని కూడా ట్రంప్ చెప్పాడు. అమెరికాతో కలసి ఇరాన్‌పై పోరుకు వ్యతిరేకత తెలపటం ఐరోపా దేశాలు తీసుకున్న వైఖరి సరైనదే, అంకారాలో కూడా అదే వైఖరికి కట్టుబడి ఉండటం అమెరికాకు మరో ఎదురుదెబ్బ. సూటిగా చెప్పాలంటే ఇరాన్‌లో వాటికి ఎలాంటి లాభం ఉండదు. అవి కూడా ఆయుధాలను అమ్ముకోవటం ద్వారా ఉక్రెయిన్‌లో కాసుల పంట పండించుకోవచ్చు, కాంట్రాక్టులూ దక్కించుకోవచ్చు. అంకారా సమావేశాలను వేదికగా చేసుకొని ఇరాన్‌తో కుదిరిన అవగాహనా ఒప్పందం ముగిసిందని ట్రంప్ ప్రకటించాడు. ఇదే సమయంలో డెన్మార్క్ స్వయంపాలిత ప్రాంతమైన గ్రీన్‌లాండ్ తమకు కావాల్సిందేనని, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో తమచేతికి వచ్చిన దాన్ని వదులుకొని తెలివి తక్కువగా వ్యవహరించామని ట్రంప్ చెప్పటం అమెరికా విస్తరణ కాంక్షతోనే ఉందన్నది స్పష్టం. రష్యా, చైనా ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రాబల్యం పెంచుకోవాలని చూస్తున్నందున ట్రంప్ చెబుతున్నదానిలో వాస్తవం కూడా ఉందని నాటో అధిపతి రూటె చెప్పటం లొంగుబాటుకు నిదర్శనం. ఏదో ఒకసాకుతో అమెరికా ఆక్రమించుకుంటే సమర్థించినా ఆశ్చర్యం లేదు!

**రచనలు పంపండి**

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020



# కల్తీ.. కల్తీ.. కల్తీ

**కల్తీ ఆహారం వల్ల వచ్చే నష్టం వెంటనే కనిపించకపోవచ్చు. కానీ అది శరీరాన్ని లోపల నుంచి నెమ్మదిగా దెబ్బతీస్తుంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, జీర్ణవ్యవస్థ వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపు తుంది. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా దారి తీసే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. అందుకే కల్తీని సాధారణ ఆర్థిక నేరంగా కాకుండా, ప్రజల ప్రాణాలపై జరిగే దాడిగా పరిగణించే సమయం ఆసన్నమైంది. ఆహార భద్రతకు సంబంధించిన చట్టాలు దేశంలో కొదవలేదు. కానీ వాటి అమలులోనే సమస్య ఉంది.**

ఆహారం మనిషికి జీవనాధారం. అదే ఆహారం విషంగా మారితే సమాజానికి అంతకంటే పెద్ద ప్రమాదం మరొకటి ఉండదు. నేడు మార్కెట్‌లోకి వస్తున్న అనేక ఆహార పదార్థాలపై ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు యాదృచ్ఛికం కావు. పాలు, నెయ్యి, వంటనూనెలు, కారం, పసుపు, మసాలా దినుసులు, స్వీట్లు, తేనె, ప్యాకెట్ ఆహార పదార్థాలు, పానీయాలు... ఇలా రోజూ మన ఇంటి వంటగదిలోకి చేరే ప్రతి వస్తువూ ఇప్పుడు నాణ్యత పరీక్షకు నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం కల్తీ వ్యాపారం కాదు. ఇది ప్రజల ఆరోగ్యంపై జరుగు తున్న ఒక నిశ్శబ్ద యుద్ధం. నెమ్మదిగా శరీరాన్ని దెబ్బతీసే విషపూరిత వ్యాపారం. లాభాల కోసం మనుషుల ప్రాణాలను పణంగా పెట్టే అమానవీయ ధోరణి. కల్తీ అనేది ఒక వ్యక్తి చేసే చిన్న నేరం కాదు. దీని వెనుక ముడి పదార్థాల సరఫరాదారులు, అక్రమ తయారీ కేంద్రాలు, నకిలీ ప్యాకింగ్ యూనిట్లు, మధ్యవర్తులు, పంపిణీదారులు, కొంతమంది వ్యాపారులు కలిసి పనిచేసే భారీ నెట్‌వర్క్ ఉంటుంది. ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు ముద్రించడం, నాసిరకం పదార్థాలను కలిపి అసలైన ఉత్పత్తుల్లా విక్రయించడం, గడువు ముగిసిన వస్తువులకు కొత్త తేదీలు ముద్రించడం వంటి మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవి ఒక్కరోజులో పుట్టిన సమస్యలు కావు, సంవత్సరాలుగా పర్యవేక్షణలో ఏర్పడిన బలహీనతల ఫలితమే. ప్రతి పండుగ సీజన్‌లో, లేదా ఏదైనా ఘటన జరిగినప్పుడు అధికారులు దాడులు నిర్వహించి టన్నుల కొద్దీ కల్తీ వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే అసలు ప్రశ్న వేరే ఉంది. ఈ వస్తువులు మార్కెట్‌లోకి వచ్చేంత వరకు తనిఖీ వ్యవస్థ ఏమి చేస్తోంది? అక్రమ తయారీ కేంద్రాలు నెలల తరబడి ఎలా కొనసాగుతు న్నాయి?ప్రతి దాడి తర్వాత మళ్లీ అదే తరహా కల్తీ బయటపడుతుంటే, దాడులు సమస్యకు పరిష్కా రమా? లేక కేవలం ప్రచార చర్యలుగానే మిగిలిపో తున్నాయా? కల్తీని అరికట్టాలంటే చిన్నచిన్న దుకాణాలపై చర్యలు తీసుకోవడం సరిపోదు. మూలాలను ఛేదించే దిశగా దర్యాప్తు సాగాలి. అక్రమ సరఫరా గొలుసును పూర్తిగా విచ్ఛిన్నం చేయాలి. కల్తీ ఆహారం వల్ల వచ్చే నష్టం వెంటనే కనిపించకపోవచ్చు. కానీ అది శరీరాన్ని లోపల నుంచి నెమ్మదిగా దెబ్బతీస్తుంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, జీర్ణవ్యవస్థ వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపు తుంది. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా దారి తీసే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. అందుకే కల్తీని సాధారణ ఆర్థిక నేరంగా కాకుండా, ప్రజల ప్రాణాలపై జరిగే దాడిగా పరిగణించే సమయం ఆసన్నమైంది. ఆహార భద్రతకు సంబంధించిన చట్టాలు దేశంలో కొదవలేదు. కానీ వాటి అమలులోనే సమస్య ఉంది. నమూనాల సేకరణ, ప్రయోగశాల పరీక్షలు, కేసుల విచారణ, శిక్షల అమలు వంటి ప్రక్రియలు నెలల తరబడి, కొన్నిసార్లు ఏండ్ల పాటు సాగుతుండటంతో నేరస్థులకు భయం లేకుండా పోతోంది. కల్తీ కేసుల విచారణకు ప్రత్యేక వేగవంతమైన న్యాయవ్యవస్థ అవసరం. భారీ జరిమానాలతో పాటు పునరావృత నేరాలకు శాశ్వత లైసెన్స్ రద్దు, ఆస్తుల స్వాధీనం వంటి కఠిన చర్యలు అమలైతేనే పరిస్థితిలో మార్పు కనిపిస్తుంది. ప్రతి జిల్లాలో అత్యాధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలి. వినియోగదారులు మొబైల్ ద్వారా ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించాలి. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ నంబర్ ఇచ్చి, నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేయాలి. దాడుల వివరాలు, పరీక్షల ఫలితాలు, శిక్షలు, లైసెన్స్ రద్దు చేసిన సంస్థల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచితే పారదర్శకత పెరుగుతుంది. భయమే నేరస్థులకు మొదటి శిక్ష. అలాగే ప్రభుత్వం మాత్రమే కల్తీని అరికట్టలేదు. వినియోగదారుడే మొదటి నిఘా అధికారి. కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత గుర్తులు పరిశీలించాలి. బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమానాస్పద వస్తువులపై వెంటనే ఫిర్యాదు చేయాలి. సామాజిక మాధ్యమాల్లో నిర్ధారణ లేని ప్రచారం కాకుండా అధికారులకు ఆధారాలతో సమాచారం అందించాలి. ప్రజల అప్రమత్తత పెరిగితేనే కల్తీ వ్యాపారుల మార్కెట్ కుంచించుకు పోతుంది.

ప్రభుత్వాలు రోడ్లు వేయవచ్చు. భారీ భవనాలు నిర్మించవచ్చు. పెట్టుబడులు తీసుకురావచ్చు. పారిశ్రామిక అభివృద్ధి సాధించవచ్చు. కానీ ప్రజలు తినే ఆహారం సురక్షితంగా లేకపోతే ఆ అభివృద్ధికి అసలు అర్థమే ఉండదు. ఆహార భద్రత అనేది కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత కాదు. అది పాలనకు ప్రమాణం. ప్రజల ప్రాణా లను కాపాడే అత్యంత ప్రాథమిక బాధ్యత. కల్తీపై పోరాటం ఒకరోజు దాడులతో ముగిసేది కాదు. అది నిరంతర పర్యవేక్షణ, కఠిన చట్టాల అమలు, పారదర్శక పరిపాలన, బాధ్యతాయుత వ్యాపారం, అప్రమత్తమైన ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతుంది.


# ఆ చట్టాన్ని మార్చే హక్కే లేదు



వామపక్షాల పోరాటంతో నాడు యూపీఏ ప్రభుత్వం తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) గ్రామీణ భారతావని ఉపాధికి ఎంతగానో భరోసానిచ్చింది. అయితే, దీన్ని నిర్వీర్యం చేయాలన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రయత్నాలు కొత్తవి కావు. నిధుల కోతలు, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, పనిదినాల తగ్గింపు, రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం వంటి చర్యలతో పదేళ్లుగా ఈ చట్టాన్ని బలహీన పరుస్తూనే వస్తున్నది. ఇప్పుడు 'వీబీజీరామ్‌జీ' పేరుతో కొత్త వ్యవస్థను తెచ్చి పాత చట్టం స్వరూపాన్నే మార్చింది. హక్కు స్థానంలో దయగా నిలిచే ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా రైతు, కార్మిక, వామపక్ష, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కానీ, ఆశ్చర్యకరంగా మన రాష్ట్ర ప్రభుత్వం 'వీబీజీరామ్‌జీని అమలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్తాం' అని చెప్పడం సర్వత్రా విమర్శలకు తావిచ్చింది. ఎందుకంటే కేంద్రంపై పోరు సలపకుండా కోర్టు ద్వారా ఒనగూరే ప్రయోజనం శూన్యం. పని అడిగిన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత. దానికి 'ఉపాధి హామీ' హక్కు ఆధారిత చట్టం. అలాంటి చట్టాన్ని కేంద్రం పరిపాలనా ఉత్తర్వులతో మార్చే హక్కు లేదు. కొత్త పథకం అమలు వల్ల బయోమెట్రిక్ హాజరు, యాప్ ఆధారిత నమోదు, కేంద్రీకృత డేటా నియంత్రణ వంటి నిబంధనలతో కార్మికులకు కొత్త అవరోధాలు ఏర్పడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు, సాంకేతిక లోపాలు, వేలి ముద్రల వైఫల్యం వంటి వాటివల్ల అనేక కుటుంబాలు పని కోల్పోతున్నాయి. పైగా పథకంలోని నిబంధనలు చాలా అస్పష్టంగా ఉన్నాయి. దీని అమలుపై పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు బహిరంగంగానే వ్యతిరేకించాయి. జార్ఖండ్ అధికారిక తీర్మానం చేసి వ్యతిరేకించింది. కేరళలోని గత ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం అసెంబ్లీలోనే చర్చకు పెట్టి అమలు చేయబోమని ప్రకటించింది. దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. అలాంటప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు తొందరపడుతోంది? నిజంగా ఈ విధానం రాజ్యాంగ విరుద్ధమని నమ్మితే, దాన్ని అమలు చేయకుండా ఇతర రాష్ట్రాలతో కలిసి కేంద్రంపై రాజకీయ, న్యాయపరమైన పోరాటం చేయాలి. కానీ, అమలు చేస్తూ కోర్టుకు వెళ్తామనడం ప్రజలపక్షాన పోరాడే వైఖరి కాదు, అవకాశవాదమే అవుతుంది. ఎంజీఎన్ఆర్ఈజీఏను బలహీనపరచడం వెనుక కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ఉపాధిపై ప్రభుత్వ బాధ్యతను తగ్గించడం, సంక్షేమ వ్యయాన్ని కుదించడం, కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధా నాలకు మరింత స్థలం కల్పించడం దాని లక్ష్యం. గత పదేండ్లుగా బడ్జెట్ కోతలు, పెండింగ్ బిల్లులు, వేతనాల ఆలస్యం ద్వారా ఇదే వ్యూహాన్ని అమలు చేస్తూ వచ్చింది. ఇప్పుడు వీబీజీ రామ్‌జీ ద్వారా సాంకేతికత పేరుతో మరింత కట్టుదిట్టమైన నియంత్రణ తీసుకురావాలని చూస్తోంది. ఇంతటి సంక్షోభం గ్రామీణ వాతావరణాన్ని అలుముకోబోతుంటే 'మేం కోర్టుకు వెళ్తాం'అని ప్రభుత్వం వాదిస్తే సమస్య తీవ్రతను అర్థం చేసుకోనట్టే. కేంద్రం కుట్రను అడ్డుకోవాలంటే కేవలం కోర్టు కేసులు సరిపోవు. రాజకీయ సంకల్పం, ప్రజా ఉద్యమాలు కావాలి. ఇతర రాష్ట్రాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ఏ చర్యనైనా బహిరంగంగా తిరస్కరించాలి. అమలును నిలిపివేసి రాజ్యాంగ బద్ధమైన పోరాటానికి సిద్ధమవ్వాలి.

# గుత్తి రామకృష్ణ
## తెలుగు అభ్యుదయ కథా సాహిత్య మార్గదర్శి

తెలుగు సాహిత్య చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సామాజిక స్పందనను కేంద్రంగా చేసుకొని రచనా ధోరణిని అలవరచుకున్న అరుదైన రచయితల్లో గుత్తి రామకృష్ణ ప్రముఖులు. ఆయన ఒక కథకుడి గానే కాకుండా, పాత్రికేయుడు, ఉద్యమ కారుడిగా ప్రజల జీవితాల్లో మమేకమైన వ్యక్తి. కమ్యూనిస్టు ఆలోచనలకు ఆకర్షితుడై, రాయలసీమ ప్రాంతంలోని అణగారిన వర్గాల సంక్షేమాన్ని రచనల ద్వారా నిగూఢంగా ప్రతిబింబించిన ఆయన్ను అభ్యుదయ కథకుల కాంతివంతమైన ప్రదీప్తిగా పరిగణించ వచ్చు.



గుత్తి రామకృష్ణ 1915, జూలై 13న అనంతపురం పాత వూరు లో గుత్తి వెంకటప్ప, నారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసంపై విస్తృత సమాచారం లభించక పోయినా, ఆయన రచనలు, ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా సమాజంపై ఆయనకు ఉన్న అవగాహన, బాధ్యత స్పష్టమవుతుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి, రాయలసీమలో పార్టీని స్థాపించడంలో పాల్గొనడం - ఇవన్నీ ఆయనలో ఉన్న సామాజిక స్పృహకు నిదర్శనం. ఆయన పాత్రికేయుడిగా చేసిన సేవలు, ఆ కాలంలో విలక్షణంగా నిలిచాయి. పత్రికా రచన ద్వారా ప్రజలలో చైతన్యం సృష్టించాలన్న తపన ఆయనకు ఉన్నది. ఆయన వ్రాసిన వ్యాసాలు సామాజిక అసమానతలపై ధీటుగా వ్యాఖ్యానించేవి. అన్యాయాలను విమర్శించడంలో, ప్రజల పక్షాన నిలవడంలో ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపించేది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ హయాంలోనే స్వతంత్ర భారత్, ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు, వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబింపజేసేవాడు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఆంధ్ర జ్యోతి, ఈనాడు, జనశక్తి, ఉజ్జ్వల, జనత మొదలైన పత్రికలకు తొలి విలేఖరిగా దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేఖరిగా పనిచేశారు. భారత బంజార సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్లపాటు సంపాదకుడిగా ఉండి నడిపారు. జనప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు. స్వరాజ్య దీపిక, రాయలసీమ జాగృతి వంటి ముఖ్య తెలుగు పత్రికల్లో కూడా ఆయన రచనలు ప్రాచుర్యం పొందినవి. కథకుడిగా గుత్తి రామకృష్ణ చేసిన కృషి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపింది. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ జీవితం, ప్రజల కష్టనష్టాలు, వలసలు, ఆకలి తెగులు వంటి అంశాలు ఆయన కథల్లో ప్రధానంగా దృశ్యమానమవుతాయి. ఆయన కథల్లో రాయలసీమ మాండలిక భాష, సామాజిక పరిస్థితుల చిత్తశుద్ధి ప్రతిబింబించేవి. హాస్యాన్ని ఆధారంగా చేసుకుని వ్యంగ్యాన్ని బలంగా ఉపయోగించి, తీవ్రమైన విషయాలపై పాఠకుల దృష్టిని సారించ గలిగారు. గుత్తి రామకృష్ణ తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా రాయలసీమలో, అభ్యుదయ భావజాల కథలకు దారితీసిన మార్గదర్శి రచయిత. ఆయన రాసిన కథలు, వ్యాసాలు అప్పటిదాకా కథలో కనిపించని శ్రమజీవుల జీవితాలను, సామాజిక అసమానతలను, వ్యవస్థ పట్ల తిరుగుబాటు ధోరణిని తీసుకు వచ్చాయి. ఇది ఆయన తరాన్ని దాటి, తరువాతి తరపు రచయితలపై స్థిరమైన ప్రభావాన్ని చూపింది. గుత్తి కథలు రాయలసీమను ఒక కథా సాహిత్య పీఠంగా తీర్చిదిద్దాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రచనా అభిరుచితో ఉన్న యువతలో సామాజిక చైతన్యం కలిగించాయి. ముఖ్యంగా గ్రామీణ జీవితం, శ్రమజీవుల సమస్యలు, కులవ్యవస్థపై విమర్శాత్మక దృష్టితో కథ రాయాల్సిన అవసరాన్ని గుత్తి కథలే నేర్పాయి. ఆయన రాసిన కథా సంపుటుల్లో "వలస బాట", "సీతమ్మ వీధిలో", "చీకటి రేఖ" ప్రత్యేక ప్రాధాన్యం గలవిగా నిలిచాయి. "వలస బాట"లో వలస కూలీల బాధలను మానవీయ కోణంలో ఆవిష్కరించారు. "సీతమ్మ వీధిలో" సామాజిక అసమానతలపై ధీటుగా వ్రాసిన కథలు పొందు పరిచారు. "చీకటి రేఖ" వంటి రచనల్లో రాజకీయ అవగాహన,
శాసన సభల పై విమర్శాత్మక దృష్టి కనిపిస్తుంది. ఆయన కథల్లో మానవతా భావన, సామాజిక చైతన్యం, నైతిక విలువలపై నమ్మకం ప్రధానంగా ప్రతిఫలించాయి. అవి నాటకీయ సంభాషణలు కాని, అలంకారాలు కాని కాకుండా - జీవితం పట్ల ఆయనకున్న అవగాహన, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతిబింబించేవిగా ఉన్నాయి.


2009, మే 12వ తేదీన ఆయన మృతి చెందినా, ఆయన రచనలు కాలపరిమితిని దాటి సమకాలీనతను పొందినవిగా ఉన్నాయి. ఆయన సాహిత్యం, పాత్రికేయ సేవలు, ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు ప్రేరణగా నిలుస్తాయి. కథను ఉద్యమంగా మలిచిన రచయితగా గుత్తి రామకృష్ణ పేరు తెలుగు సాహిత్య చరిత్రలో పదిలంగా నిలిచి పోతుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# యూపీలో కుంభకోణం బద్ధలు

భారతీయ జనతా పార్టీ, ఉత్తరప్రదేశ్‌లోని ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఎంత తీవ్రంగా తంటాలు పడినప్పటికీ హిందూత్వ కూటమికి సంబంధించిన ఒక పెద్ద కుంభకోణం బద్దలైంది. గత రెండున్నర దశాబ్దాలుగా ఏదైనా రాసుకోగల ఒక ఖాళీ చెక్కు కాగితంలా సంఘ పరివార్ అతి పెద్ద రాజకీయ పథకం ఏదైతే నడిపించిందో...అది అంతిమంగా వారికి అతి పెద్ద తలవంపు తతంగంగా పరిణమించింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దాని సైద్ధాంతిక సేవాశక్తుల దొంగతనం గురించి, నిధుల గల్లంతు గురించి అధికార వర్గాలలో గుసగుసలు సాగుతుండేవి. ఇక ఇప్పుడది నిస్సందేహంగా రుజువైపోయింది. అయోధ్య రామ మందిరం మూల విరాట్ల కోసం సమర్పించిన నిధులు, విలువైన ఆభరణాలు ఎప్పటికప్పుడు క్రమపద్ధతిలో కొల్ల గొట్టబడ్డాయి. ఈ నిరంతర దొంగతనాలను పట్టించుకోకపోవడం, దాచిపెట్టడం కూడా 'సిట్' కొంత వివరం గానే పేర్కొన్నది. ఆ 'సిట్'ను కూడా జరిగిన తప్పులు, అనివార్య పరిస్థితుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నియమించవలసి వచ్చింది. చోరీకి గురైన కొంత సొత్తును తిరిగి రాబట్టడం ప్రాథమికంగా పూర్తయిందని కూడా మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే అంత దారుణమైన నేరస్త చర్య ఇంత దీర్ఘకాలం పాటు జరుగుతుంటే ఎవరూ గమనించకపోవడం ఎలా సాధ్యమైందన్నదే ఇప్పటికీ స్పష్టంగాని విషయం. 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్'లో పైస్థాయి వారికి తెలియకుండా ఇది సాధ్యపడి వుంటుందా అనేది మరో ప్రశ్న. దేవుడికి సమర్పించిన నగదు, నగలు దొంగతనం చేయడమే ఒక తీవ్రమైన విషయం. అయితే కోట్లాది మంది భక్తుల నమ్మకాలను దెబ్బతీయడం అంతకన్నా తీవ్రమైన అంశం. రామ జన్మ భూమి ఉద్యమ చరిత్ర ఇప్పుడు స్పష్టంగా బోధపడుతున్నది. భారత్ వంటి దేశంలో ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దడంలో ఇంకా చెప్పాలంటే రాజకీయాభిప్రాయాన్ని ప్రభావితం చేయడంలో విశ్వాసానికి గల స్థానాన్ని ఎవరూ తోసిపుచ్చలేరు. ఒక విధంగా చెప్పాలంటే బీజేపీ దాని హిందూత్వ ధర్మానికి రామజన్మ భూమి ఉద్యమం ఒక వేగుచుక్కలా పనిచేసింది. మున్నెన్నడూ ఎరగని స్థాయిలో - రాజకీయ ఎన్నికల లబ్ధి కోసం ప్రజల మత భావాలనూ చిట్టచివరి బొట్టు దాకా దుర్వినియోగపర్చడం గడచిన కాలపు ప్రధాన లక్షణం. ఆరెస్సెస్‌తో పాటు విశ్వ హిందూ పరిషత్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఆఖరుకు అత్యున్నత న్యాయ వ్యవస్థ కూడా ఈ దారుణ పరిణామాలకు బాధ్యత నుంచి తప్పించుకోలేవు. ఆ ఆలయ భూమిని స్వాధీనంలోకి తెచ్చుకోవడమే విధ్వంసకాండ ద్వారా జరిగిందనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తన ఉత్తర్వులో పొందుపర్చారు. ఈ ఉత్తర్వు మోస పూరిత స్వభావం, పచ్చి పరస్పర వైరుధ్యాలు మాలో చాలా మందిమి ప్రత్యేకించి వామపక్షం వ్యాఖ్యానించేలా చేశాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ న్యాయ వివాదానికి ముగింపు పలకడం జరిగినా న్యాయమైతే లభించలేదు. ఆఖరుకు జస్టిస్ చంద్రచూడ్ కూడా తన ఉత్తర్వును న్యాయపరమైన రాజ్యాంగ సూత్రాల ప్రాతిపదికన సమర్థించుకోలేకపోయారు. అందువల్లనే ఆయన దైవ సంకల్పం జోక్యంతో ఆ భూమి యాజమాన్యాన్ని ఎవరైతే విధ్వంసకులో వారికే కేటాయించినట్టు సమర్థించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ట్రస్టు ఏర్పాటుకు సుప్రీంకోర్టు దారిచూపించి. ట్రస్టు ఏర్పాటుకు సహకరించాలనీ, ఆలయ నిర్మాణం నిర్వహణ బాధ్యతలు అది స్వతంత్రంగా చేసేలా చూడాలని సుప్రీంకోర్టు నిర్దిష్టంగా ఆదేశించింది.




అయితే మోడీ ప్రభుత్వంలో స్వతంత్రత అనేది కేవలం ఒక భ్రాంతి అని స్వతంత్ర పరిశీలకులు ఎవరికైనా తెలుసు. స్వయం ప్రకటిత స్వయం సేవకుడు ప్రధాన మంత్రిగా వుండగా బొత్తిగా పొసగని పదం అది. ఆరెస్సెస్‌కే ప్రప్రధాన కేంద్ర పాత్ర అనేది నిస్సందేహంగా నిజం. కొంతమంది పరిశీలకులు వ్యాఖ్యా నించినట్టుగా దానిలో పని విభజన పద్ధతి వుంటుంది. అలాంటి పని విభజనలతో వేతనాలు, దాని ప్రయో జనాలు వీహెచ్‌పీకి ప్రాప్తించాయి. అదే రామ జన్మభూమి ఉద్యమానికి అగ్రభాగాన వుండి నాయకత్వం వహించింది. అందువల్ల ట్రస్టు ఏర్పాటు తీరు ఎలా జరిగి వుంటుందనేది ఎవరైనా ఊహించవచ్చు. వారే ఎంపిక చేసిన సభ్యులలోనూ కేంద్ర ప్రభుత్వం తరపున వున్నది జ్ఞానేశ్ కుమార్, అంటే ప్రస్తుత ప్రధాన ఎన్నికల అధికారి. ఎన్నికల సంఘం ఈ సమయంలో బిజెపి తో జట్టు కట్టడానికి కారణమేమిటో దీన్ని బట్టే తెలుస్తుంది. కేవలం ట్రస్టు ఏర్పాటుకే పరిమితం కాలేదు. ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజారోహణం జ్ఞాపకం చేసుకుంటే అన్నీ స్వయంగా ప్రధాని చేతుల మీదుగానే జరిగాయి. ఆమూలాగ్రం మతపరమైన వేడుకలో నరేంద్ర మోడీ ప్రధాన పాత్ర కొంతమంది శంకరాచార్యలతో సహా ఆక్షేపణలను ఎదుర్కొన్నది. పన్నెండేండ్ల మోడీ పాలన విజయాలలో కచ్చితంగా అయోధ్య భవ్య రామమందిర నిర్మాణం వుంటుంది. ప్రధానమంత్రి అనే ఒక వ్యక్తిలోనే మత విశ్వాసాధిపతి, రాజకీయాధిపతి పాత్రలు సమ్మిళితమైనట్టు చూపించడానికి అలాంటి అభివర్ణన అచ్చంగా సరిపోతుంది. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి మౌన ముద్ర దాల్చారు. ఆఖరుకు తన 'ఎక్స్' వేదిక ద్వారా కూడా ఆయన ఈ దొంగతనంపై విచారం వ్యక్తపర్చలేదు. ఏమైనా ప్రస్తుత దారుణ ఘటన అంతకన్నా తీవ్రమైంది. 2020లోనే ఇంకా ఆలయ నిర్మాణం మొదలు కాకముందే ఒక ఆడిట్ నివేదిక ఈ కార్యక్రమం ఖాతాల తీరును తప్పు పట్టి నట్టు చెబుతున్నారు. ఆయన పాలనలో పరిపాటిగా మారిన మరికొన్ని లక్షణాలు కూడా కనిపించాయి. అవే పారదర్శకత, జవాబుదారీతనం బొత్తిగా లోపించడం. దీన్నితొక్కి పట్టేందుకు బడా మీడియా ఎంతో అవస్థ పడినా ఆ నివేదికలు బయిటకు రానే వచ్చాయి. అక్కడ ఎలాంటి పర్యవేక్షణా వ్యవస్థ లేదని స్పష్టమైపోయింది. నిందితులలో ఎవరికీ న్యాయపరమైన సహాయం అందకూడదని ఇప్పుడు అయోధ్య బార్ అసోసియేషన్ పైకప్పులు అదిరిపోయేలా ప్రకటిస్తున్నది. విపరీతమైన ఈ సంఘటనా క్రమం గతంలో కొద్దిపాటి సణుగుడుగానైనా వినిపించలేదు. దొంగతనాన్ని దాచిపెట్టడం కోసం సీసీ టీవీ కెమెరాలు కూడా మూసివేసినట్టు ఇప్పుడు బయిటపడింది. అత్యున్నత స్థాయిలో చేతులు కలపకపోతే ఇవన్నీ జరిగి వుంటాయా? రాష్ట్ర ప్రభుత్వం మొదట ఈ కథనాలను కొట్టిపారేయాలని చూసింది. అయితే తర్వాత పోలీసులను కొంతవరకూ రంగంలోకి దింపడం, 'సిట్'ను ఏర్పాటు చేయడం అనివార్యమైంది.

అయితే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి స్వయంగా ఈ ట్రస్టుతో అతి సన్నిహితంగా ముడిపడి వున్నారు గనక అధికారులు జరిపే విచారణ దేనికీ విశ్వసనీయత వుండదు. కనక కోట్లాది మంది భక్తుల ఏ విశ్వాసం పేరిటనైతే బీజేపీ ఎన్నికలలో విజయం సాధించిందో...వారి విశ్వాసాలను గౌరవించి తక్షణమే ఒక న్యాయ విచారణకు ఉత్తర్వునివ్వాలి. చట్టబద్ధ పాలన, మన రాజ్యాంగం ప్రకారం తీసుకోవలసిన కనీస చర్య ఇది.



# జాతీయం-అంతర్జాతీయం





## భారీ అగ్నిప్రమాదం ఒక్కసారిగా మంటలు

- తీవ్ర ఆందోళనలో ప్రజలు
- ఆటోనగర్‌లో ఘటన

**హైదరాబాద్, జులై 12(ఎ.ఎం.ఎస్):** ఆటోనగర్‌లోని ఒమెకానిక్ షెడ్డులో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మరమ్మతుల కోసం గ్యారేజీలో నిలిపి ఉంచిన బస్సుల్లో ఒకదానిలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే ఈ మంటలు పక్కనే ఉన్న మిగిలిన బస్సులకు వేగంగా వ్యాపించాయి. ప్రమాద తీవ్రతకు తోడు పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే, ఈ లోపే గ్యారేజీలో పార్కింగ్ చేసి ఉన్న ఏడు బస్సులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. లక్కీగా ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరగడానికి గల ఖచ్చితమైన కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## మోడీ.. ప్రెస్‌మీట్లు ఎందుకు పెట్టరు?

- నిలదీసిన న్యూజిలాండ్ జర్నలిస్ట్
- నార్వేలోనూ ఇదే రకమైన ఘటన

**వెల్లింగ్టన్, జులై 12:** భారతీయ దౌత్య వేత్తలతో జరిగిన సంభాషణలో ప్రధాని మోడీ విలేకరుల సమావేశాలు నిర్వహించ కపోవడంపై న్యూజిలాండ్ జర్నలిస్ట్ ఒకరు ప్రశ్న లేవనెత్తారు. ద్వైపాక్షిక సంబంధా లను బలోపేతం చేయడం, రెండు దేశాల మధ్య సహకారాన్ని విస్తరించడంపై దృష్టి సారించిన మోడీ మూడు దేశాల పర్యటన లో భాగంగా చివరి దశలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్ళినప్పుడు ఆయనకు ఊహించని విధంగా ఈ ప్రశ్న ఎదురైంది. దీనికి స్పందిస్తూ, విదేశీ వ్యవహారాల శాఖ అధికారి రుద్రేంద్ర టాండన్ మాట్లాడారు. ప్రధాని రాజకీయ విధానంపై వ్యాఖ్యానించడం తన పరిధిలోని అంశం కాదన్నారు. "ఒక ప్రభుత్వం తరపున ప్రతినిధి అయిన మోడీ రాజకీయ పద్ధతిని ప్రశ్నించడం తగదు" అని పేర్కొన్నారు. అంతేకాక మోడీ సంభాషణా శైలిని వివరిస్తూ, మధ్య వర్తుల ద్వారా కాకుండా ఓటర్లతో నేరుగా సంభాషించడానికి ఇష్టపడే నాయకుడిగా టాండన్ ఆయనను అభివర్ణించారు. నార్వే పర్యటనలోనూ మోడీకి ఇలాంటి ప్రశ్నే ఎదురైంది. మే నెలలో ఓస్లోలో నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో కలిసి మీడియా ముందుకు వచ్చినప్పుడు, జర్నలిస్ట్ హెల్లె లింగ్ అక్కడి నుండి వెళుతున్న మోడీని ఉద్దేశించి, జర్నలిస్టుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వరని అడిగారు. ఆ ప్రశ్నకు ప్రధాని స్పందించలేదు. అయితే, ఆ ఘటనపై మీడియాలోని కొన్ని వర్గాలలో , సోషల్ మీడియాలో చర్చ జరిగింది. ఏప్రిల్‌లో భారత్, న్యూజిలాండ్ లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంత కం చేసిన కొన్ని నెలల తర్వాత ఈ పర్య టన జరిగింది. 2025 మార్చిలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారత పర్యటన సందర్భంగా మోడీ, లక్సన్‌ల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈ ఒప్పందం కుదిరింది. ఇరు పక్షాలు ఆర్థిక, వ్యూహాత్మక సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని కోరుకుంటున్నాయి. కాగా 2026 వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో 180 దేశాలలో భారతదేశం ప్రస్తుతం 157వ



**భారతీయ దౌత్య వేత్తలతో జరిగిన సంభాషణలో ప్రధాని మోడీ విలేకరుల సమావేశాలు నిర్వహించ కపోవడంపై న్యూజిలాండ్ జర్నలిస్ట్ ఒకరు ప్రశ్న లేవనెత్తారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, రెండు దేశాల మధ్య సహకారాన్ని విస్తరించడంపై దృష్టి సారించిన మోడీ మూడు దేశాల పర్యటన లో భాగంగా చివరి దశలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్ళినప్పుడు ఆయనకు ఊహించని విధంగా ఈ ప్రశ్న ఎదురైంది జర్నలిస్టుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వరని అడిగారు. ఆ ప్రశ్నకు ప్రధాని స్పందించలేదు. అయితే, ఆ ఘటనపై మీడియాలోని కొన్ని వర్గాలలో , సోషల్ మీడియాలో చర్చ జరిగింది. ఏప్రిల్‌లో భారత్, న్యూజిలాండ్ లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంత కం చేసిన కొన్ని నెలల తర్వాత ఈ పర్య టన జరిగింది..**



## ట్రంప్ సన్నిహితుడు కన్నుమూత

- 2003 నుంచి యూఎస్ సెనేట్‌కు ప్రాతినిధ్యం

**వాషింగ్టన్, జులై 12:** అమెరికా సెనెటర్, ట్రంప్ సన్నిహితుడు లిండ్సే గ్రాహం (71) కన్నుమూశారని ఆయన కార్యాలయం వెల్లడించింది. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటుండగా శనివారం సాయంత్రం స్వగృహంలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. అయితే ఆయన అనారోగ్యానికి కారణాలు వెల్లడించలేదు. 2003 నుంచి యూఎస్ సెనేట్‌లో సౌత్ కరోలినాకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జాతీయ భద్రత, విదేశాంగ విధాన చర్చలు వంటి వాటిలో చురుకుగా వ్యవహరిస్తూ.. దేశంలోని కీలక నేతల్లో ఒకరిగా పేరు పొందారు.

అమెరికాకు చెందిన అనేక కీలక అంశాలలో ట్రంప్‌కు బలమైన మద్దతుదారుగా వ్యవహరించారు.

## విజయ్‌తో కలిసేది లేదు

- కాంగ్రెస్‌ది రాజకీయ ద్రోహం
- తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్ వ్యాఖ్యలు

**చెన్నై, జులై 12 (ఎ.ఎం.ఎస్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆ రాష్ట్రంలో ఇండియా కూటమిలో విభేదాలు బహిర్గతం అయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే.. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో చేర్చాలన్న ప్రతిపాదనను డీఎంకే స్పష్టంగా తిరస్కరించింది. బీజేపీకి వ్యతిరేకంగా రాష్ట్ర రాజకీయాలు వేరు.. జాతీయ రాజకీయాలు వేరు అనే విధానాన్ని అనుసరించాలని వీసీకే పార్టీ అధ్యక్షుడు థోల్ తిరుమావళవన్ సూచించగా.. ఆ ప్రతిపాదనకు కాంగ్రెస్ కూడా మద్దతు తెలిపింది.

అయితే.. వీసీకే, కాంగ్రెస్ చేసిన ఈ ప్రతిపాదనను డీఎంకే తీవ్రంగా ఖండించింది. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత.. ప్రభుత్వ ఏర్పాటు సమయంలో తమతో ఉన్న పొత్తును కాంగ్రెస్ పార్టీ విరమించుకుని టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని.. ఇది రాజకీయ ద్రోహం అని డీఎంకే తీవ్ర ఆరోపణలు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో కేరళ, పశ్చిమ బెంగాల్ లాగా తమిళనాడులో డీఎంకే పనిచేయదని.. ఆ పార్టీ ఎంపీ గణపతి పి. రాజ్‌కుమార్ తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ.. వీకేసీ పార్టీని మధ్యవర్తిగా ఉపయోగించి మళ్లీ తమను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శలు గుప్పించారు.

డీఎంకే అభిప్రాయం ప్రకారం.. తమిళనాడు రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తమిళనాడులో టీవీకే ప్రధాన రాజకీయ శక్తిగా ఎదిగిన నేపథ్యంలో ఇతర రాష్ట్రాల మాదిరిగా జాతీయరాష్ట్ర రాజకీయాలను వేర్వేరుగా చూడడం సాధ్యం కాదని ఆ పార్టీ పేర్కొంది. అంతే కాకుండా ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో చేర్చాలా అనే అంశంపై కూడా విస్తృత చర్చ అవసరమని డీఎంకే అభిప్రాయం వ్యక్తం చేసింది. అయినప్పటికీ బీజేపీనే తమకు రాజకీయంగా, సిద్ధాంతపరంగా ప్రధాన ప్రత్యర్థి అని డీఎంకే పార్టీ పేర్కొంది.

మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ జోతిమణి మాత్రం దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో టీవీకేకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లభిస్తే ఇండియా కూటమిలో దాని పాత్రపై మళ్లీ చర్చించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. మరోవైపు.. దీనికి ముందుగా ముఖ్యమంత్రి విజయ్‌ని ఒప్పించాలని డీఎంకే అధికార ప్రతినిధి టీకేఎస్ ఎలంగోవన్ సూచించారు.



## వికసిత్ భారత్ బిల్లుపై వ్యతిరేకత

- వద్దంటున్న ఐఐటీలు, ఐఐఎంలు
- వైరుధ్యాలను ఎత్తి చూపుతున్న వైనం

**న్యూఢిల్లీ, జులై 12 (ఎ.ఎం.ఎస్) :** భారతదేశ ఉన్నత విద్య నియంత్రణా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ఉద్దేశించిన వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు, 2025లోని అనేక నిబంధనల నుండి తమను మినహాయించాలని కోరుతూ ఐఐటీలు, ఐఐఎంలతో సహా జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలు (ఐఎన్ఐ) కేంద్రం తీసుకువచ్చిన ఈ బిల్లును వ్యతిరేకించాయి. కేంద్ర విశ్వవిద్యాలయాలతో సహా ఈ సంస్థలన్నీ తమ వ్యవస్థాగత స్వయంప్రతిపత్తిని పరిరక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. బిల్లులోని వైరుధ్యాలను ఎత్తి చూపుతున్నాయి. కేంద్రీకరణకు సంబంధించిన నిబంధనలు వంటి అంశాలను విమర్శి స్తున్నాయి. ప్రస్తుతం బీజేపీ ఎంపీ డి.పురందేశ్వరి నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఈ బిల్లును సమీక్షిస్తోంది. జెపిసికి అందిన సమాచారాన్ని బట్టి ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మేఘాలయ, మధ్యప్రదేశ్‌లు ఈ బిల్లులోని కొన్ని నిబంధనల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశాయి. కొత్త నియంత్రణా వ్యవస్థ పరిధి నుండి తమ సంస్థలకు మినహాయింపు ఇచ్చే అంశాన్ని బిల్లులో స్పష్టంగా చేర్చాలని ఐఐటిలు, ఐఐఎంలు, ఐఐటి, ఐఐఎస్ఇఆర్‌లు కోరుతున్నాయి. కాగా ఆన్‌లైన్ కార్యక్రమాలకు రెగ్యులేటరీ ఆమోదాలకు సంబంధించిన కొన్ని నిబంధనలు, కొత్త కాలేజీల ప్రారంభం, పెనాల్టీ నిబంధనల వర్తింపు వంటి అంశాల నుండి ఐఐటిలను మినహాయించాలని ఐఐటి మద్రాసు కోరుతోంది. పరిశోధన, సిలబస్, విద్యా కార్యకలాపాలకు సంబంధించి తమకు పూర్తిగా వ్యవస్థాగతమైన స్వయంప్రతిపత్తి వుండేలా చూడాల్సిన అవసరం వుందని ఐఐటిలు, ఐఐఎంలు, ఐఐఎస్ఇఆర్‌లు పేర్కొంటున్నాయి. బిల్లు పరిధి నుండి చట్టం, ఔషధ రంగాలను మినహాయించడంలో తార్కికతను ఐఐటీ బాంబే ప్రశ్నించింది.






## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

- హర్మ్యూజ్ జలసంధి మూసివేత

**టెహ్రాన్, జులై 12:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. హర్మ్యూజ్‌లో అనధికార మార్గంలో ప్రయాణిస్తున్న ఓ నౌకపై తమ సైన్యం కాల్పులు జరిపిందని.. ఈ జల సంధిని మరోసారి మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌పై మూడో విడత దాడులు ప్రారంభించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. హర్మ్యూజ్ తీరంలోని రెండు పట్టణాల్లో పేలుళ్లు సంభవించాయని ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది.

## చర్చలతోనే పరిష్కారం

- సౌదీ-పాక్ నిర్ణయం
- ఉద్రిక్తతలను తగ్గించేందుకు అంగీకారం

**ఇస్లామాబాద్, జులై 12:** సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్.. పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇషాక్ దార్‌తో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, దౌత్యపరమైన పరిణామాలపై విస్తృతంగా చర్చించారు. సౌదీ విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం... పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను శాంతియుత మార్గంలో పరిష్కరించాల్సిన అవసరాన్ని ఇరువురు నేతలు చర్చించారు.అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న విభేదాలు మరింత తీవ్రమవకుండా ఉండాలంటే మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు అన్ని దేశాలు మద్దతు ఇవ్వాలని వారు అభిప్రాయపడ్డారు. ఇరాన్, అమెరికా మధ్య ప్రత్యక్ష, పరోక్ష చర్చలు కొనసాగేందుకు అనుకూల వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమనీ, దౌత్య చర్చల ద్వారానే సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని ఇద్దరు నాయకులు తెలిపారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వాన్ని కాపాడాలంటే ఉద్రిక్తతలను తగ్గించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు స్పష్టం చేశారు.



## అమర్‌నాథ్ యాత్రలో అపశృతి



- బస్సు బోల్తా
- 16 మందికి గాయాలు

**సిమ్లా, జులై 12 (ఎ.ఎం.ఎస్):** అమర్‌నాథ్ యాత్రికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడడంతో 16మంది గాయాలపాలయ్యారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాలో చోటుచేసుకుంది. ఘటన జరిగిన సమయంలో బస్సులో మొత్తం 57మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లేందుకు యాత్రికులు ఈ ప్రైవేట్ బస్సును అద్దెకు తీసుకున్నట్లు వెల్లడించారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపై బోల్తా పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.

## మృతుల్లో తమిళనాడు వారే ఎక్కువ

- ఆ తర్వాత ఏపీ, కేరళకు చెందిన వారు
- వియత్నాం బోటు ప్రమాద వివరాలు వెల్లడి

***భారత్ నుంచి మొత్తం 250 మంది వెళ్లగా.. దక్షిణాదిలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకల నుంచి 110 మంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముడియం శ్రీధర్ (కడప), గెల్లి జయలక్ష్మి (మచిలీపట్నం), నల్లపేట రవితేజ (హిందూపురం), తమిళనాడుకు చెందిన సెంథిల్ కుమార్, మురుగన్ ప్రభు, శ్రీధర్ సుందరరాజన్, షేక్ అబ్దుల్లా, బాలాజీ నటేషన్, వినయ్ కుమార్, రవిశంకర్ సుకుమారన్, సంతోష్ కుమార్, బాబు కుప్పుస్వామి, అలగురాజన్.. కేరళకు చెందిన అవికోట్ చేర్యన్, లోవెని. వియత్నాం విషాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.***

**ఫు క్వాక్, జులై 12:** వియత్నాం బోటు ప్రమాదంలో మొత్తం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు మహిళలు, 13 మంది పురుషులు ఉన్నారు. లావా మొబైల్ తయారీ సంస్థ భారత్‌లోని తన డీలర్లను బిజినెస్ ట్రిప్ కోసం వియత్నాం తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. మృతుల్లో అత్యధికంగా 10 మంది తమిళనాడు రాష్ట్రానికి చెందినవారే కావడం బాధాకరం. ముగ్గురు ఆంధ్రప్రదేశ్, ఇద్దరు కేరళకు చెందిన వారిగా గుర్తించారు. ఈ మేరకు వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం మృతుల వివరాలను వెల్లడించింది. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. తమిళనాడుకు చెందిన బాధితులకు అన్ని విధాలుగా సహాయం అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భారత్ నుంచి మొత్తం 250 మంది వెళ్లగా.. దక్షిణాదిలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకల నుంచి 110 మంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముడియం శ్రీధర్ (కడప), గెల్లి జయలక్ష్మి (మచిలీపట్నం), నల్లపేట రవితేజ (హిందూపురం), తమిళనాడుకు చెందిన సెంథిల్ కుమార్, మురుగన్ ప్రభు, శ్రీధర్ సుందరరాజన్, షేక్ అబ్దుల్లా, బాలాజీ నటేషన్, వినయ్ కుమార్, రవిశంకర్ సుకుమారన్, సంతోష్ కుమార్, బాబు కుప్పుస్వామి, అలగురాజన్.. కేరళకు చెందిన అవికోట్ చేర్యన్, లోవెని. వియత్నాం విషాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రధాని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్‌లు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాయని, స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని మోదీ వివరించారు. ప్రముఖ పర్యాటక కేంద్రం 'ఫు క్వాక్' ద్వీపం వద్ద భారతీయ టూరిస్ట్‌లు ప్రయాణిస్తున్న పడవ బోల్తాపడింది. దీంతో అందులోని 32 మంది టూరిస్ట్‌లు, నలుగురు సిబ్బంది సహా 36 మంది సముద్రంలో పడిపోయారు. వెంటనే రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి రక్షించే ప్రయత్నం చేశారు. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వీరిలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ, మరో 21 మంది సురక్షించగలిగారు. వీరిని ఆసుపత్రికి తరలించగా.. పలువురు పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో చికిత్స కొనసాగుతోంది. మచిలీపట్నానికి చెందిన జయశ్రీ భర్త కిషోర్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. లావా మొబైల్ ఫోన్ల మొత్తం 250 మందిని ఇండియా నుంచి తీసుకెళ్లగా.. వీరిలో 35 మంది ఆంధ్రప్రదేశ్, 40 మంది తెలంగాణకు చెందినవారు ఉన్నారు.

హోన్ మే రేట్ నుంచి అన్ థోయ్‌కు స్పీడ్ బోటులో వెళ్తుండగా విషాదం చోటుచేసుకుంది. తీరానికి 400 మీటర్ల దూరంలోనే బోటు బోల్తా పడినట్టు స్థానిక మీడియా నివేదించింది.



## భారత్-న్యూజిలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యం



- ఇరు దేశాల ప్రధానుల చర్చలు
- 18 కీలక నిర్ణయాలు

**వెల్లింగ్టన్, జులై 12:** భారత్, న్యూజిలాండ్ తమ ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ వ్యూహాత్మక భాగస్వామ్యంగా అప్‌గ్రేడ్ చేసుకున్నాయి. రాబోయే నాలుగేండ్లలో రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత విస్తరించేందుకు వ్యూహాత్మక భాగస్వామ్య రోడ్‌మ్యాప్ 2030ని ఆవిష్కరించాయి. 2030 నాటికి వస్తువులు, సేవల రంగాల్లో వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సుమారు రూ.35 వేల కోట్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాయి. అలాగే రాబోయే 15 ఏండ్ల పాటు భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు న్యూజిలాండ్ హామీ ఇచ్చింది. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సాన్‌తో విస్తృత చర్చలు జరిపారు. ఈ భేటీలో 10 ఒప్పందాలతో సహా మొత్తం 18 కీలక నిర్ణయాలు చేశారు. ఈ మేరకు దేశాల అధికార


## బస్సులో మంత్రి ఆకస్మిక తనిఖీ

- సమస్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన మినిష్టర్
- కర్నాటక రవాణా మంత్రి సురేశ్ పై ప్రశంసలు

**బెంగళూరు, జులై 12 (ఎ.ఎం.ఎస్):** ప్రజా రవాణా సేవల వాస్తవ పరిస్థితులను స్వయంగా తెలుసుకోవాలన్న ఉద్దేశంతో కర్ణాటక రవాణా శాఖ మంత్రి బైరతి సురేష్ చేసిన ఆకస్మిక తనిఖీ ఆసక్తికరంగా మారింది. సాధారణ ప్రయాణికుడిలా ఎవరూ గుర్తుపట్టకుండా ముఖానికి మాస్క్ ధరించి బెంగళూరులోని పలు బీఎంటీసీ బస్సుల్లో అర్ధరాత్రి వరకు ప్రయాణించిన మంత్రి.. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా గమనించారు. ఈ తనిఖీల్లో భాగంగా హెబ్బాల్ నుంచి నాగశెట్టిహళ్లి వెళ్లే బస్సు ఎక్కిన మంత్రి.. టికెట్ తీసుకునే సమయంలో చిల్లర లేకపోవడంతో.. దిగిపోవాలని కండక్టర్ చెప్పడం గమనార్హం.

ఈ క్రమంలోనే మంత్రి బైరతి సురేష్.. బస్సు ఎక్కిన తర్వాత రెండు టికెట్లు ఇవ్వాలని కోరుతూ కండక్టర్‌కు రూ.100 నోటు ఇచ్చారు. అయితే తన వద్ద చిల్లర లేదని చెప్పిన కండక్టర్.. సరిపడా చిల్లర తీసుకురాకపోతే బస్సు నుంచి దిగిపోవాలని సూచించారు. మంత్రి అసలు ఎవరో తెలియక సాధారణ ప్రయాణికుడిగా భావించిన కండక్టర్ ఈ విధంగా ప్రవర్తించాడు. మంత్రి ఎలాంటి వాదనకు దిగకుండా బస్సు నుంచి దిగిపోయి తన పరిశీలనను కొనసాగించారు.

ఇదే తనిఖీల సమయంలో మరో ఘటన కూడా ఆయన దృష్టికి వచ్చింది. ఒక బస్‌స్టాప్‌లో ప్రయాణికుడు చేతి ఊపి బస్సు ఆపాలని సంకేతం ఇచ్చినా డ్రైవర్ బస్సును ఆపకుండా ముందుకు తీసుకెళ్లాడు. ప్రజలకు అసౌకర్యం కలిగించే ఈ నిర్లక్ష్యాన్ని మంత్రి తీవ్రంగా పరిగణించారు. బస్సులతో పాటు ఆటో సేవలను కూడా పరిశీలించిన మంత్రి.. నాగశెట్టిహళ్లి ప్రాంతంలో ఆటోలో ప్రయాణించారు. మీటర్‌లో రూ.30 చూపించినప్పటికీ డ్రైవర్ రూ.36 చెల్లించాలని డిమాండ్ చేయడంతో దానిపై ఆయన వివరణ కోరారు. మీటర్‌ను ఇంకా సరిచేయలేదని డ్రైవర్ చెప్పడంతో చివరకు మంత్రి రూ.40 చెల్లించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాల ఆధారంగా ప్రయాణికులతో అనుచితంగా ప్రవర్తించిన కండక్టర్.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన డ్రైవర్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని మంత్రి బైరతి సురేష్.. ఉన్నతాధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించబోమని ఈ ఘటన ద్వారా స్పష్టమైన సంకేతం ఇచ్చారు.



## తెల్లవారుజామున భూకంపం

- భయభ్రాంతులకు గురైన ప్రజలు

**విశాఖపట్నం, జులై 12 (ఎ.ఎం.ఎస్):** విశాఖలో ఆదివారం తెల్లవారుజామున భూప్రకంపనలు సంభవించాయి. విశాఖలోని మాధవధార, సీతమ్మధార, గాజువాక, పెదవాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీలతో పాటు పలు ప్రాంతాలలో భూమి కనిపించింది. దీంతో నిద్రలో ఉన్న జనాలు... భయపడి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాలనీవాసులందరూ ఒకే దగ్గరకు చేరి అధికారులకు సమాచారం అందించారు.

రిక్టార్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.5 గా నమోదు అయినట్టు తెలుస్తోంది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**యాదాద్రి భువనగిరి,తేది:12.07.**

ఆదివారం వలిగొండ మండలం నాగారం గ్రామంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, బూత్ స్థాయి అధికారుల పనితీరును పరిశీలించారు. సర్వే విధానంపై ఆరా తీశారు.ఒక్కో ఫారాన్ని పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోంది, ఒక్కో బృందానికి ఎన్ని ఇళ్లను కేటాయించారు, ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తి చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు.ప్రతి ఫారాన్ని అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో నింపాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలని, ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి అర్హుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వేగవంతం చేయాలి - కలెక్టర్



**సూర్యాపేట, జూలై 12: వుదయం ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 29, 35, 36, 42 వార్డులలో ఎన్యుమరేషన్/సర్ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.బీఎల్ఓలకు సూచనలుఈ సందర్భంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజు కనీసం 2,500 ఫారాల లక్ష్యంతో పని చేసి, నిర్దేశిత గడువులోగా పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లు సకాలంలో ఫారాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఓటర్ల సంతకాలను చెక్ చేసుకోవాలని, మ్యాపింగ్ కరెక్ట్ గా చేయాలని బీఎల్ఓలకు కలెక్టర్ స్పష్టం చేశారు.పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవ రావు, తహసిల్దార్ సాయి గౌడ్, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కరా.. ప్రభుత్వ భూమిని కాపాడవయ్య!

**సర్కారు స్థలంలో ప్రహరీ నిర్మాణం ఆరోపణ**

**ప్రశ్నించిన దళితులపైనే కేసులంటూ ఆవేదన**

**అంబేద్కర్ విగ్రహానికి వినతి**



**పెద్దవంగర,/మహబూబాబాద్, జూలై 12 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ప్రశ్నించిన తమపైనే అక్రమ కేసులు నమోదు చేశారని పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన దళితులు ఆరోపించారు. ఆదివారం ఎక్స్ రోడ్డు సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి న్యాయం చేయాలని కోరారు.బాధితులు చిలుక సోమయ్య, సుంకరి ఓంకార్, సుంకరి ఏసయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి ఆక్రమణపై జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, పోలీసు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలను ప్రశ్నిస్తే కేసులతో వేధిస్తున్నారని, తమకు రక్షణ కల్పించాలని కోరారు.గ్రామంలోని సర్వే నంబర్ 50/2లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో ఆక్రమణ జరిగిందని ఆరోపిస్తూ, వెంటనే సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

**మహాదేవపూర్ జులై 11 (వుదయం ప్రతినిధి)**



రోడ్డు భద్రతను కాపాడేందుకు మరియు ప్రమాదాలను నివారించేందుకు మహాదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోజూవారీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు దానిలో భాగంగా శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మహాదేవపూర్ ఎస్సై 2 రమేష్ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, వాహనదారులను క్యాబ్ డ్రైవర్ల లను తీసుకోవాలని ట్రాఫిక్ రూల్స్ గురించి తెలిపారు. కార్యక్రమంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు ఇద్దరు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు ఇద్దరు వాహనాదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్ అండ్ బి శాఖను దేశంలోనే నంబర్‌వన్ తీర్చిదిద్దుతాం

**-రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండ, 12.7.2026**

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖను అన్ని రంగాల్లో నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 76 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నార్కట్‌పల్లి–మునుగోడు సేతుబంధు (సీఆర్ఐఎఫ్) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోనేధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్గొండ జిల్లా అని అన్నారు.నార్కట్‌పల్లి–మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నార్కట్‌పల్లి ప్రాంతాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని,మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. నార్కెట్‌పల్లి మండలంలో 600 కోట్లతో హ్యామ్ రోడ్లను, 4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2028లో ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్‌పల్లి మండల ప్రజలకు తాగు నీరు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్,సేతుబంధు సిఆర్ఐఎఫ్ వసంత నాయక్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడే 'జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం'

**1 నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు: కలెక్టర్**



**హనుమకొండ, జులై 12 (వుదయం జిల్లా ప్రతినిధి):**

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 13 (సోమవారం) జిల్లావ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మొత్తం 2,08,441 మంది పిల్లలకు ఈ మాత్రలను అందజేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వయోపరిమితి – మోతాదు వివరాలు 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు అర (1/2) మాత్ర2 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఒక పూర్తి మాత్ర జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య సూచనలు చేశారు.ఆల్బెండజోల్ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవి, వీటి వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, కడుపునొప్పి, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. వీటి నివారణకు ప్రతి ఆరు నెలలకొకసారి ఈ మాత్రలు వేయడం అవసరం.మాత్రలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, చెప్పులు ధరించడం, సురక్షితమైన తాగునీరు–ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లను పాటించాలి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో పాటు తల్లిదండ్రులుందరూ సహకరించి, తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఇందిరమ్మ ఇండ్లు

**సొంతింటి కలను సాకారం చేస్తూ గుడిసెల లేని నూతన తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం**



**ములుగు, జూలై 12 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. మరోవైపు దశాబ్దాలుగా పేద కుటుంబాల జీవితాల్లో కలగానే మిగిలిపోయిన సొంతింటి కల ను నిజం చేస్తూ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది.ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లో, అద్దె ఇళ్లలో, వర్షానికి తడుస్తూ... చలికి వణుకుతూ... కనీస భద్రత లేకుండా జీవనం గడిపిన పేద కుటుంబాలకు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు పథకం కొత్త జీవితానికి నాంది పలుకుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల గృహనిర్మాణ వ్యయాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ, వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ పథకం ప్రభావానికి నిలువెత్తు నిదర్శనం ములుగు జిల్లా....స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే అత్యధిక ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాకు ఐదు వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గిరిజన గుడాల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. వీటిలో ఇప్పటికే 1,315 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు పూర్తి చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారు.మంత్రి ప్రత్యేక చొరవ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం "గుడిసెలు లేని తెలంగాణ" లక్ష్యంగా ప్రతి అర్హత కలిగిన కుటుంబాన్ని గుర్తిస్తూ నిరంతర ప్రక్రియగా ఇళ్ల మంజూరు కొనసాగుతోంది.ఈ విజయానికి మరో ప్రత్యేక కోణం రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చూపుతున్న ప్రత్యేక చొరవ. తన సొంత నియోజకవర్గమైన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది.దానికి ఉత్తమ ఉదాహరణ రాఘవపట్నం–ఇప్పలగడ్డ ప్రాంతం. ఈ ఏజెన్సీ గ్రామపంచాయతీని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి 90 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే కాకుండా, అక్కడ నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల సముదాయానికి లబ్ధిదారులే స్వచ్ఛందంగా "సీతక్క కాలనీ" అని పేరు పెట్టుకోవడం ప్రజా ప్రభుత్వంపై, మంత్రి సీతక్కపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం.కొండాయి గ్రామం పేరు వినగానే జంపన్న వాగు వరదల కారణంగా గతంలో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు గుర్తుకొస్తాయి. అలాంటి ప్రమాదకర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో సురక్షిత ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కొత్త జీవితం అందించిన ఘనత కూడా ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది.మొదటి విడత విజయవంతంగా కొనసాగుతుండగానే, రెండో విడతలో కూడా ములుగు జిల్లాలో 3,430 గుడిసెలు ఉన్నట్లు అధికారుల గుర్తింపులోకి రావడంతో ఆయా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా తాత్కాలిక నివాసం లేకుండా ఉండకూడదనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు సరైన ఇల్లు లేకపోవడం వల్ల సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. ముఖ్యంగా యువతి, యువకులకు పెళ్లి సంబంధాలు వచ్చినా "సొంత ఇల్లు లేదు" అనే కారణంతో సంబంధాలు తిరస్కరించబడిన పరిస్థితులు ఉండేవి. కానీ నేడు ఇందిరమ్మ ఇల్లు ఉండటం ఒక కుటుంబ గౌరవానికి ప్రతీకగా మారింది.గతంలో "పెళ్లి చేసిచూడు... ఇల్లు కట్టి చూడు..." అనే సామెత ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం ఆ సామెతకే కొత్త అర్థం తీసుకొచ్చింది. సొంతింటి నిర్మాణం ఇక ధనవంతులకే పరిమితం కాదని, పేద కుటుంబాల కల కూడా సాకారం అవుతుందని ఇందిరమ్మ ఇండ్లు నిరూపిస్తున్నాయి.ఇది కేవలం గృహనిర్మాణ పథకం మాత్రమే కాదు... పేదవాడి జీవితాన్ని మార్చే సామాజిక విప్లవం. భద్రమైన నివాసం, కుటుంబానికి గౌరవం, మహిళలకు రక్షణ, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తూ పేదల జీవితాల్లో శాశ్వత మార్పుకు నాంది పలుకుతోంది.దశాబ్దాలుగా పేదవారి కలను నిజం చేసి, గుడిసెల్లో బతికిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించిన ఘనత నేడు ప్రజా ప్రభుత్వానికే దక్కుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ...రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశిస్తూ ముందుకు సాగుతున్నారు. గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్లు కీలక మైలురాయిగా నిలుస్తాయని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు.లబ్ధిదారుల మాటల్లో...రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగడ్డ పైలెట్ ప్రాజెక్టు గ్రామానికి చెందిన తడండ్ల సుజాత మాట్లాడుతూ, "మాది పూర్తిగా గిరిజన గ్రామం. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూశాం. మేము ఎప్పటికైనా సొంత ఇల్లు కట్టుకుంటామా అనే నిరాశలో ఉండేవాళ్లం. కానీ ప్రజా ప్రభుత్వం, మా స్థానిక మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వ్యయంతో డబుల్ బెడ్‌రూమ్ తరహాలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం మా కుటుంబానికి ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు మా సొంతింటిలో గౌరవంగా జీవిస్తున్నాం" అని ఆనందం వ్యక్తం చేశారు.గోవిందరావుపేట మండలానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు తాటి శిరీష మాట్లాడుతూ, "మాకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల వారి భవిష్యత్తుపై ఎప్పుడూ ఆందోళన ఉండేది. మేముంటున్న పాత ఇల్లు ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో పిల్లలతో రోజులు గడిపాం. ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో శాశ్వత నివాసంగా పక్కా ఇల్లు మంజూరు చేయడంతో ఇప్పుడు మా కుటుంబం సురక్షితంగా, సంతోషంగా జీవిస్తోంది. మా పిల్లల భవిష్యత్తుపై కూడా ధైర్యం వచ్చింది. ఈ అవకాశం కల్పించిన ప్రజా ప్రభుత్వానికి, మా మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు టియూడబ్ల్యూజే టిజేఎఫ్ (H-143) ఘన సన్మానం

**ఖమ్మం వుదయం బ్యూరో జూలై 12**



భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ నేతగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టియూడబ్లూజేటిజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి వుంటా.... రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజల గొంతుకగా పనిచేస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను మీడియా సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే టిజేఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి నేషనల్ కౌన్సిల్ మెంబర్ సంబశివ రావు,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి, హరీష్, వనం నాగయ్య, మందుల ఉపందర్,టెంమ్జూ జిల్లా కార్యదర్శి రజనీకాంత్, టౌన్ అధ్యక్షులు జగదీష్ యూనియన్ టౌన్ కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు,ఎస్ వి రెడ్డి, యాదగిరి, రేపాక యాదగిరి, పులి శ్రీను, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడీ సభ్యులు ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నాగ శేఖర్, మురళి, అర్ కే, నాగేశ్వ రావు, నల్ల మోతు శ్రీనివాస్, సాయి, సుధాకర్, సాయి పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూపులు...

**•ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలపై కొనసాగుతున్న అయోమయం**

**•వర్గాల వారీగా జాబితాలు..**

**ఏకాభిప్రాయ జాబితాకు ఎమ్మెల్యే సూచన**



**అనంతగిరి జూలై 12 వుదయం**

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వేలాది మంది అర్హులు ఆశగా ఎదురు చూస్తున్నారు. మండలంలోని మొత్తం 20 గ్రామపంచాయతీలకు ఇళ్ల మంజూరు ప్రక్రియపై ఇప్పటికీ స్పష్టత రాకపోవడంతో లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. ప్రస్తుతం లకారం గ్రామంలో మాత్రమే పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగతా గ్రామపంచాయతీల్లో ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీల వారీగా అర్హుల జాబితాలను ఖరారు చేసి విడతల వారీగా ఇళ్ల నిర్మాణం చేపడతామని అధికార పార్టీ నాయకులు పలుమార్లు ప్రకటించారు. అయితే నేటి వరకు ఆ జాబితాలపై అధికారికంగా ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో అర్హుల నిరీక్షణ కొనసాగుతోంది. గ్రామాల్లో సర్వేలు పూర్తయినా తుది జాబితాలు ప్రకటించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మండలంలోని పలు గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన రెండు, మూడు వర్గాలు ఉండటంతో ఒక్కో వర్గం నుంచి వేర్వేరుగా అర్హుల జాబితాలను ఎమ్మెల్యే వద్దకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఏ జాబితాను పరిగణనలోకి తీసుకోవాలనే అంశంపై గందరగోళం నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల నాయకులు కలిసి ఒకే జాబితాను సిద్ధం చేసి పంపించాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిసింది.జాబితాల ఖరారులో జాప్యం కారణంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వం త్వరగా తుది అర్హుల జాబితాలను ప్రకటించి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ప్రస్తుతం మండలంలోని మిగిలిన 19 గ్రామపంచాయతీల ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## విద్యాభివృద్ధిలో కళారాణి సేవలు అభినందనీయం: ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా 12; వుదయం ప్రతినిధి**

విద్యాభివృద్ధిలో రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం గోపరాజు కళారాణి అందించిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో జూన్ 30న ఉద్యోగ విరమణ పొందిన చివ్వెంల జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం గోపరాజు కళారాణి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభతో పాటు వారి మనవరాలు శ్లోక సహస్ర మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపరాజు కళారాణి కేశవ రావు దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.సుదీర్ఘ కాలం పాటు కళారాణి అందించిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంఈవోలు శ్రీనివాస్ గౌడ్, చక్రు నాయక్, లింగయ్య, బాలు నాయక్ శాంతయ్య, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, శ్రీహర్ష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి ఫౌండేషన్ వారి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం




**హసన్ పర్తి, జూలై12, (వుదయం ప్రతినిధి):**

హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో మహర్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాన్ టర్బ్రాయి చైర్మన్ సత్యనారాయణ సహకారంతో నిర్వహిస్తున్న ఎస్సై , కానిస్టేబుల్ ఉచిత శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఫౌండేషన్ అధ్యక్షులు చెన్నూరి రవి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు పూర్తిగా మీపై మీరు నమ్మకం కలిగి ఉండాలని అప్పుడే మీ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి, చదువు పై శ్రద్ధ పెట్టాలని అప్పుడు అనుకున్న లక్ష్యం తేలికగా సాధించవచ్చును తెలిపారు. ఇది మీ వ్యక్తి గత పరీక్ష కాబట్టీ పరీక్ష పై మీకు ఒక స్పష్టత రావాలని, తరువాత మీ శక్తి సామర్థ్యాలను సమీక్షించుకోవడం ముఖ్యం మన చదవాలనుకున్నపుడు మనం కొన్ని తాత్కాలిక ఆనందాలను త్యాగం చేయాలి. మన మనస్సు మొత్తం పరీక్షల పై దృష్టి పెట్టి ఇక్కడ ఉన్న వాళ్ళందరూ పోలీసు ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపాడు. నేను మీలాగే సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వాడినే అని లక్ష్యం పెట్టుకొని చదివి రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంక్ సాధించి ఈ రోజు స్టేజి పైన కూర్చున్నానని రేపు మీరు లక్ష్యం సాదించి ఇలాగే వేదిక పై కూర్చోవాలి అని ఆశిస్తున్నట్లు తెలిపాడు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలంగాణ పోలీస్ అకాడమీ డిఎస్పి బందారు అన్వేష్ మాట్లాడుతూ సక్సెస్ కావాలంటే మన బ్రెయిన్ ను మనం చదువు వైపు ట్యూన్ చేయాలని నిరంతరం చదువు పై దృష్టి పెట్టడం వల్లనే ఉద్యోగం సాదించగలమని ప్రతిరోజూ స్థిరంగా మన ప్రణాళిక ఉండాలి ఉదయం నుండి రాత్రి వరకు ఒకే విధమైన చదివే విధానం అలవర్చుకోవాలి ఒక రోజు చదివి ఒక రోజు గ్యాప్ ఇవ్వకూడదు, ఎందుకంటే నేడు పరీక్షలకు పోటీ ఎక్కువగా ఉంది మన పోటీదారులు ఎంత మంది ఉన్నారు ఎంత కాలంగా చదువుతున్నారు, అని గమనించి వారి కంటే ఎక్కువ శ్రమిస్తేనే మనకు విజయం లభిస్తుందని తెలిపారు. అనంతరం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. వారికి స్పోర్ట్ టీ షర్ట్ లను అందజేశారు మొటివేషనల్ స్పీకర్ అడ్డిగా శ్రీనివాస్ తరగతులు నిర్వహించారు. ప్రభుత్వ జాబ్ ప్రిపేర్ అయ్యేవరికి ఉచిత శిక్షణ అందిస్తామని మహర్షి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉచిత అనిల్, రవీరాజ్, విష్ణు, సురేష్, భరత్, ఆకుతోట రాంబాబు, వలస జ్ఞానేశ్వర్, గుండమీది కృష్ణ మోహన్ మహర్షి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం...

### చలిగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి



**జగిత్యాల జులై 12 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలిగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని 6 ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు ఈ భూమి కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు ధర్మపురి నియోజకవర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్ ను కోరారు ఎస్సీ ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు అనంతరం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ1983లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా 42,661 మంది బోధనా సిబ్బంది సుమారు ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా ప్రస్తుతం 37 పాఠశాలలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన అందుబాటు విద్యకు ప్రతీకలని పేర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైన్యం వాయుసేన నౌకాదళం పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రాధాన్యతతో పాటు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశాల్లో అవకాశం ఉంటుందని వివరించారు రష్యా నేపాల్ ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు విద్యకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ అరవింద్ కు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడా మంజూరు చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ మిగిలిన సమయంలో ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థ జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేంద్రీయ విద్యాలయం తదితర విద్యా సంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని తెలిపారు వాలంతరీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తెలంగాణ మోడల్ స్కూల్స్ స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలు ఇతర సౌకర్యాల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి చలిగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాస్పత్రిలో సబ్‌కాంట్రాక్టర్ పెత్తనం..?

**కార్మికులపై వేధింపులు, డబ్బుల వసూళ్ల ఆరోపణలు..**

**కలెక్టర్ విచారణ జరిపించాలని మద్దెల దినేష్ డిమాండ్**

**ప్రభుత్వాస్పత్రిపై ప్రత్యేక దృష్టి సారించాలని**

**ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు విజ్ఞప్తి**



**పెద్దపల్లి, జూలై 12 (వుదయం కరస్పాండెంట్):**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వాస్పత్రిలో సబ్‌కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి, అతనికి సన్నిహితంగా ఉన్న సూపర్‌వైజర్, ఓ మహిళా కార్మికురాలు కలిసి కార్మికులపై పెత్తనం చెలాయిస్తూ మానసిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారిక బాధ్యతలు లేకపోయినా కొందరు ఆస్పత్రి వ్యవహారాల్లో అనవసరంగా జోక్యంచేసుకుంటూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపించి కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అమలు చేసే రోస్టర్ విధానంలో పారదర్శకత లేకుండా తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే మంచి విధులు కేటాయిస్తూ, మిగిలిన వారిపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఇటీవల సిబ్బంది కొరత తీర్చేందుకు నియమించిన కార్మికులపై కూడా అదనపు పని భారం మోపుతూ, విధి సమయం పూర్తయిన తర్వాత కూడా పని చేయాలని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు.అంతేకాకుండా, సూపర్‌వైజర్ వ్యక్తిగత అవసరాల కోసం తోటి కార్మికుల వద్ద అప్పుగా డబ్బులు తీసుకుని,ఆరోపణలు ఉన్నాయని, దీంతో పలువురు కార్మికులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాస ్పత్రిలో ఇటువంటి పరిస్థితులు కొనసాగడం ఆందోళనకరమని, జిల్లా కలెక్టర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంటనే సమగ్ర విచారణ చేపట్టి ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. అలాగే రోస్టర్ విధానంలో పూర్తి పారదర్శకత పాటించి, కార్మికులపై అనవసర పనిభారం మోపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాస్పత్రి పనితీరుపై ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రత్యేక దృష్టి సారించి, వారానికి ఒకసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రజలకు, కార్మికులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు.

# టి.ఎస్.ఎస్.డబ్ల్యూ.జె.ఎ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా క్యాదాసు స్వామి

**ఘనంగా సత్కరించిన అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్**




**ధర్మపురి, జూలై 12(వుదయం ప్రతినిధి):**

తెలంగాణ ఎస్సీ/ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా నియమితులైన క్యాదాసు స్వామిని అసోసియేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్ ఘనంగా సత్కరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వామికి మల్లేష్ శాలువా కప్పి, మెమెంటో అందజేసి అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జనగాం శేఖర్, సీని యర్ జర్నలిస్టు ఆరిఫొద్దిన్, న్యాయవాది రషీద్ భాయ్ తదితరులు క్యాదాసు స్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులందరినీ ఏకం చేసి, త్వరలోనే జిల్లా మహా సభలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. నూతన జిల్లా కమిటీని ఏర్పాటుచేసుకుని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్సీ,ఎస్టీ వర్గాల జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# గ్రామీణ యువతకు పరిశ్రమలే ఉపాధి కేంద్రాలు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 12 {వుదయం ప్రతినిది} :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు.ముందుగా పరిశ్రమ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించిన ఆయన, పరిశ్రమలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందిస్తూ పరిశ్రమ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల ఏర్పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, పెట్టుబడిదారులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. మరిన్ని పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలకు రావడం ద్వారా స్థానికంగా ఉపాధి, ఆదాయ అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పరిశ్రమ నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**కామారెడ్డి, జూలై 12 (వుదయం ప్రతినిధి):**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వాతావరణ సమతుల్యత నుకాపాడటంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ నిట్టు గంగాధర్, సత్యసాయి సేవా ట్రస్ట్ ప్రతినిధులు, కాంగ్రెస్పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సేవాట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు ఎన్యుమరేషన్ మీ సేవ కేంద్రాల్లో

# ఉచితంగా నమోదు చేయవచ్చు..కలెక్టర్



**పెద్దపల్లి, జూలై - 12 (వుదయం ప్రతినిధి)**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన Special Intensive Revision (SIR) కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ (BLO) సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు Voters Portal ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్‌లో మొబైల్ నంబర్ లేదా EPIC నంబర్‌తో లాగిన్ అయి, Special Intensive Revision (SIR) – Fill Enumeration Form (EF) ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితా (SIR)కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం (AC), పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్‌లోని Search Your Name in Last SIR సదుపాయం ద్వారా తల్లి దండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 SIR వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే సవరించాలని, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి వివరాలను మరోసారి ధృవీకరించిన అనంతరం ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్లో ప్రక్రియ పూర్తయిన వెంటనే Acknowledgement / Reference Numberను డౌన్‌లోడ్ చేసుకుని లేదా స్క్రీన్‌షాట్ రూపంలో భద్రపరచుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా ఎన్యుమరేషన్ ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (BLO), ఎన్నికల అధికారులను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పొనకల్ లో సర్వే క్యాంప్

# మూడవ రోజు కొనసాగింపు



**జన్నారం, జూలై 12 (వుదయం విలేఖరి)**

జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ సర్వే క్యాంప్ ఆదివారం మూడవ రోజు కూడా కొనసాగింది.ఈ సర్వే ను తహసీల్దార్ బక్కయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు.

కొత్త ఓటు నమోదు,పేరు సవరణలు, చిరునామా మార్పులకు సంబంధించిన ఫారాలను సేకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుండి మిస్ అవ్వకుండా చూడాలని ఆదేశించారు.ఈ సర్వే క్యాంపులో తహసీల్దార్ బక్కయ్య, డీటీ మస్కూర్ అలీ, సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, ఉప సర్పంచ్ జలపతి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్ మరియు జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నాగేష్**



**ఆదిలాబాద్, జూలై 12 (వుదయం ప్రతినిధి):**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని బీజేపీ శ్రేణుల కు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గోడం నాగేష్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఫసల్ బీమా యోజన అమలు, రైతులకు సంబంధించిన ఇతర సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలను ఆమోదించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సమావేశంలో ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టాల్సిన పోరాటాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అలాగే ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.సమావేశానికి జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రజల సమస్యలు వెలికి తీయాలి

**- జూనియర్ సివిల్ జడ్జి సరళరాణి..**

**- సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యం ఏసిపి వెంకటేశ్వర రెడ్డి..స**

**- అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

**- జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాల పంపిణీ..**




**ఆర్మూర్, జూలై 11 (వుదయం ప్రతినిధి ):**

ప్రజలకు మేలు చేసే సమస్యలను జర్నలిస్టులు వెలికి తీసి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలని జూనియర్ సివిల్ జడ్జి సరళరాణి చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాద భీమా పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రమాద బీమా చేయించడం అభినందనీయమన్నారు. వార్తా సేకరణ కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా ఎంతో అవసరం అన్నారు. అదే కాకుండా జర్నలిస్టులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోగలుగుతామన్నారు. వృత్తితో పాటు ఆరోగ్యం సైతం ముఖ్యమని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా జర్నలిస్టులు అవగాహన కల్పించాలన్నారు. జర్నలిస్టులు అడగగానే ప్రమాద బీమా చేయించినట్లు వివరించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానన్నారు. అనంతరం నవనాథపురం జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలను న్యాయమూర్తి సరళారాణి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పంపిణీ చేశారు. నవనాథపురం కార్యవర్గానికిఫౌండేషన్ ద్వారా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి అర్గుల్ అజీమ్, సలహాదారులు మంచిర్యాల నరేందర్, బారడ్ గణేష్, సభ్యులు గోజురు మహిపాల్, తమ్మె వినోద్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, జర్నలిస్టులు విన్సెంట్, శ్రావణ్, మోహన్ రెడ్డి, గణేష్‌గౌడ్, గటడి అశోక్, చరణ్ గౌడ్, సామ సురేష్, వెంకటేశ్వర్ గుప్తా, మహేష్, లిక్కి శ్రావణ్, మోహన్ బాబు, ముఖేష్, గటడి అరుణ్, ఘటడి రాజ్ కుమార్, రాంపూర్ శ్రావణ్, చిరంజీవి, పోహార్ కిరణ్, నితీష్, విట్టల్, సంజీవ్, హనీఫ్ ఫౌండేషన్ సభ్యులు ఒడ్డెన్న, తదితరులు పాల్గొన్నారు.

# 26న కాగజ్ నగర్ కు కోదండరాం రాక



**కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు, ప్రొఫెసర్ కోదండరాం ఈ నెల 26న కాగజ్ నగర్ కు రానున్నట్లు తెలంగాణ జేఏసీ సిర్పూరు నియోజకవర్గ కన్వీనర్ కిషోర్ కుమార్, తెలంగాణ ఉద్యమ కారుల వేదిక కన్వీనర్ ఈర్ల విశ్వేశ్వర్రావు, కో కన్వీనర్ సుభాష్, ఉద్యోగుల ఐకాస నాయకులు కటకం మధూకర్, యుఎన్ చారి తెలిపారు. ఆదివారం మంచిర్యాలకు వచ్చిన కోదండరాంను వీరంతా కలిసి కాగజ్ నగర్ కు రావాలని ఆహ్వానించారు. ఈ నెల 26న రావడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని, స్థానిక పటేల్ గార్డెన్లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఆసిఫాబాద్, సిర్పూరు నియోజకవర్గాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు హాజరు కావాలని కోరారు. కోదండరాంను కలిసిన వారిలో ఉద్యమకారులు సిందం శ్రీనివాస్, హన్మంత్ రావు, దెబ్బటి శ్రీనివాస్, ఇస్తారు, రాజేశ్వర్ తదితరులున్నారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## జులై 26న కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి ఏర్పాట్లు..

**- భక్తులకు త్వరలో రైలు సౌకర్యం**

వృదయం, సిద్దిపేట ప్రతినిధి



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు త్వరలో రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. కొమురవెల్లిలో నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్‌ను ఈ నెల 26న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించే అవకాశం ఉన్నట్లు రైల్వే వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. స్టేషన్ ప్రారంభమైన రోజునుంచే సికింద్రాబాద్-కొమురవెల్లి-సిద్దిపేట మార్గంలో రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి కొమురవెల్లి మీదుగా సిద్దిపేటకు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో రెండు రైళ్లు, తిరుగు ప్రయాణంలో సిద్దిపేట నుంచి సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం, సాయంత్రం మరో రెండు రైళ్లు నడిపే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో రైళ్ల సంఖ్యను పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రైల్వే శాఖ మూడు విభాగాల అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రయాణికుల అవసరాలను పరిశీలించనుంది. ప్రస్తుతం ఈ మార్గంలో ప్యాసింజర్, డెమూ రైళ్లు నడిచే అవకాశం ఉండగా, భవిష్యత్తులో ఈ రైల్వే లైన్‌ను కరీంనగర్, కాజీపేట మార్గాలతో అనుసంధానం చేసి మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభంతో హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సిద్దిపేట, జనగామ, కరీంనగర్ జిల్లాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆలయానికి చేరుకోవడం మరింత సులభం కానుంది. ముఖ్యంగా శ్రావణమాసం, వారాంతాలు, జాతరల సమయంలో రోడ్డు రద్దీ లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది.

## గడప తొక్కని 'సర్'!

గద్వాల

జులై 12 (వృదయం బ్యూరో)



ఓటరు దేవుళ్లను ప్రత్యక్షంగా కలిసి వివరాలు సేకరించాల్సిన 'సర్' సర్వే.. గద్వాల జిల్లాలో గడి దాటడం లేదు. అధికారులు ఏ ఇంటి గడప తొక్కకుండానే, కాలనీల్లో ఒకేచోట కూర్చొని మమ అనిపిస్తున్నారు. దీనివల్ల అసలు సర్వే జరుగుతుందనే విషయమే మెజారిటీ ప్రజలకు తెలియడం లేదు. ఫలితంగా.. సమాజంలో అత్యంత ఆదరణ అవసరమైన వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారు ఈ ప్రక్రియకు పూర్తిగా దూరమవుతున్నారు. ఒకరి సమాచారాన్ని మరొకరి ద్వారా సేకరించే ప్రమాదకర ధోరణి క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటోంది. బతికున్న వారిని చంపేస్తూ, ఊళ్లో లేని వారిని ఉన్నట్టు చూపిస్తూ ఓటరు జాబితా విశ్వసనీయతకు తూట్లు పొడుస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంటారెడ్డి తిరుపతిరెడ్డి..



మెదక్ జిల్లా వృదయం

నిజాంపేట మండలం నందిగామ గ్రామంలోని లాద్దరాజయ్య అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతి రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.గ్రామ బిఆర్ఎస్ నాయకులతో వారి కుటుంబానికి 5 వేల రూపాయలు, ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో నందిగామ బిఆర్ఎస్ నాయకులు బాజ తిరుమలయ్య గుర్రం కృష్ణ గౌడ్ బుచ్చ నర్సింలు గెల్లు రాజం,బిజ్జ దాసు,ఆకుల నాగయ్య, లద్ద నవీన్,లద్ద ప్రశాంత్, లద్ద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల్లో రక్షణ లోపం

**- పిల్లల ప్రాణాలతో చెలగాటం.**

హుస్నాబాద్

వృదయం (జులై 12)



హుస్నాబాద్ పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాల యజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.పాఠశాల బస్సుల్లో విద్యార్థుల భద్రత కోసం కిటికీలకు రక్షణ జాలీలు ఏర్పాటు చేయాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని పాఠశాల బస్సులకు రక్షణ జాలీలు కరువయ్యాయి. అయినప్పటికీ, అనేక ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో ఈ రక్షణ జాలీలు లేకపోవడం లేదా తుప్పు పట్టి పాడైపోవడం వల్ల చిన్నపిల్లల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందనే ఆవేదన వ్యక్తమవుతోంది.చిన్నపిల్లలు సరదాగా లేదా తెలియక ప్రయాణం చేసేటప్పుడు చేతులు, తల కిటికీల నుండి బయటకు పెడుతుంటారు. పక్కన వేగంగా వచ్చే ఇతర వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి. ఆలా జరగకుండా ఉండేందుకు ఈ రక్షణ జాలీలు కాపాడుతుంటాయి.. కానీ కొన్ని పాఠశాల యజమాన్యం ఏమి పట్టనట్టుగా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అదేవిధంగా స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఇకనైనా దీనికి సంబంధించిన అధికారులు స్పందించి పాఠశాల యజమాన్యం పై వెంటనే చర్యలు చేపట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## కళ్లెదుటే అక్రమ కట్టడాలు పాలకుల్లో లేని చలనం!

ఐజ

జులై 12 (వృదయం కరస్పాండెంట్)

రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) పరిధిలోని తెలంగాణ రైతాంగ ప్రయోజనా లను రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటకకు తాకట్టు పెడుతోందని తెలంగాణ రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కళ్లముందే కర్ణాటక ప్రభుత్వం నిబంధన లను తుంగలో తొక్కుతూ అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తున్నా, మన పాలకుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు. ఆదివారం ఐజ మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం తన ఉదాసీన వైఖరిని వీడి, కర్ణాటక అక్రమ కట్టడాలను అడ్డుకోకపోతే అలంపూర్ ప్రాంతం ఎడారిగా మారడం ఖాయమని హెచ్చరించారు.

15 టీఎంసీల వాటా ఏది? బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల ప్రకారం ఆర్డీఎస్ ద్వారా తెలంగాణకు దక్కాల్సిన 15 టీఎంసీల నీటి వాటా దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైందని వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువన కర్ణాటక కొత్త ప్రాజెక్టులు నిర్మిస్తే, ప్రస్తుతం సాగులో ఉన్న వేలాది ఎకరాల ఆయకట్టుకు శాశ్వతంగా నీరు నిలిచిపోయి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు మెడకు 'డిస్కం' ఉరితాడు!ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, గిట్టుబాటు ధరలు లేక కుదేలైన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కుప్పకూల్చేందుకు ప్రభుత్వం 'రైతు డిస్కం' ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని మండిపడ్డారు. ఈ నిర్ణయం పూర్తిగా రైతు వ్యతిరేకమని, వ్యవసాయ విద్యుత్‌ను కార్పొరేట్ శక్తులకు నిస్పష్టం చేశారు.ముంచుకొస్తున్న 'ఎల్ సీజన్‌లో 'ఎల్ నినో' ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు తలెత్తే ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా, వ్యవసాయ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వెంకటస్వామి దుయ్యబట్టారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ అందరి బాధ్యత

**- ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**

వృదయం,చిన్నకోడూరు (జులై 12)



ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అల్లీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ఆన్‌లైన్ ఫారాల నమోదు ప్రక్రియను తహసీల్దార్ సలీంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు, బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని, అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ రమేష్, జీపీఓ కవిత, బీఎల్ఏలు మహంకాళి యాదగిరి, వంతడుపుల బాబు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రైతు గెలవాలంటే... ఈ ఖరీఫ్‌లో పాటించాల్సిన బంగారు నియమాలు

**– రైతు ఆదాయం పెరగాలంటే మారాల్సింది సాగు విధానం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జులై 12 (వృదయం ప్రతినిధి)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత జిల్లా. వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, పెసర, మినుము, నువ్వులు, ఆయిల్‌పామ్ వంటి పంటలను రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు, అనిశ్చిత వర్షాలు, పెరుగుతున్న సాగు ఖర్చులు, నకిలీ విత్తనాలు, పురుగుల ఉధృతి వంటి కారణాలతో రైతులు ప్రతి ఏడాది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే ఖర్చు తగ్గి, దిగుబడి పెరిగే అవకాశం ఉంది. **నేల పరీక్షతోనే మొదటి అడుగు** పంట వేసే ముందు నేల నమూనాను పరీక్షకు పంపిస్తే భూమిలో ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుస్తుంది. దానికి అనుగుణంగా ఎరువులు వాడితే ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి మెరుగవుతుంది. **నాణ్యమైన విత్తనాలే విజయానికి పునాది** తక్కువ ధరకు లభిస్తున్నాయని తెలియని చోట విత్తనాలు కొనుగోలు చేయకూడదు. ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన రసీదును తప్పనిసరిగా భద్రపరచుకోవాలి. **వర్షాలను గమనిస్తూ సాగు చేయాలి** వర్షం ఆలస్యమైతే వెంటనే పంట మార్చే నిర్ణయం తీసుకోవాలి. తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చు. **నీటి నిర్వహణే అసలు సంపద** వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేసేందుకు చిన్న గట్లు వేయాలి. నీరు వృథా కాకుండా అవసరమైనప్పుడు మాత్రమే పారుదల చేయాలి. **పురుగులపై ముందస్తు నిఘా** పురుగు ఎక్కువైన తర్వాత మందులు చల్లడం కంటే ముందుగానే పొలాన్ని పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి. అధికంగా పురుగుమందులు వాడటం వల్ల ఖర్చు పెరగడమే కాకుండా పంట నాణ్యత కూడా దెబ్బతింటుంది. **ఎరువుల వినియోగంలో జాగ్రత్త** ఒకేసారి ఎక్కువ ఎరువులు వేయకుండా, పంట ఎదుగుదలను బట్టి విడతల వారీగా వేయడం మంచిది. సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇవ్వాలి. **ప్రతి రైతు తెలుసుకోవాల్సిన ఐదు విషయాలు** నేల పరీక్ష తప్పనిసరి. ధృవీకరించిన విత్తనాలనే కొనాలి. వాతావరణ హెచ్చరికలను గమనించాలి. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి. **సాంకేతికతను ఉపయోగించండి** వ్యవసాయ శాఖ విడుదల చేసే సూచనలు, వాతావరణ సమాచారం, మార్కెట్ ధరలను తెలుసుకుంటూ సాగు చేస్తే సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. పంట తర్వాత కూడా జాగ్రత్త అవసరం కోత అనంతరం ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి నిల్వ చేయాలి. సరైన గిడ్డంగుల్లో భద్రపరిస్తే నాణ్యత కాపాడుకోవడంతో పాటు మంచి ధర వచ్చే వరకు నిల్వ ఉంచే అవకాశం ఉంటుంది.

వ్యవసాయం అదృష్టం కాదు... అవగాహన. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్న రైతు మాత్రమే లాభదాయకమైన వ్యవసాయాన్ని సాధించగలడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి పొదుపు, నాణ్యమైన విత్తనాలు, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రభుత్వ సేవలను వినియోగించుకుంటే ఈ ఖరీఫ్ సీజన్‌ను విజయవంతంగా మార్చుకోవచ్చు.

## తాండూర్ ఉప సర్పంచుల అధ్యక్షుడిగా బక్కప్ప

తాండూర్

జులై 12 వృదయం ప్రతినిధి:



తాండూర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా సంకి రెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ బక్కప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాండూరు పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ పరిధిలోని ఉప సర్పంచులందరూ ఏకాభిప్రాయంతో ఆయన్ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ చేతుల మీదుగా బక్కప్ప అధికారిక నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నియామక పత్రం అందజేసిన గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో స్థానిక సంస్థల బలోపేతానికి బక్కప్ప చొరవ చూపాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నియోజకవర్గ ఉప సర్పంచులకు, జిల్లా కమిటీకి బక్కప్ప కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చాట్లపల్లి సంఘం నూతన కమిటీలు



సిద్దిపేట/జగదేవపూర్,

జులై 12 (వృదయం ప్రతినిధి)

తురక కాశ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం ఆదేశాల మేరకు జగదేవపూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా మహమ్మద్ నవాబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ షబ్బీర్, సహాయ కార్యదర్శిగా ఎండి హుస్సేన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దీనితో పాటు జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామ కమిటీని కూడా సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎండి మహబూబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ షాదుల్లా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మహమ్మద్ నవాబ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం, సయ్యద్ నగర్ మహమ్మద్ అప్సర్, షరీఫ్, మహబూబ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న నేతలు



వెల్దండ

జులై 12 (వృ దయం)

సామాజిక ఎమ్మార్పీఎస్ నాయకులు పోలే బెంచి అంజయ్య కుమారుని ఎంగేజ్మెంట్ లో కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ మాజీ ఎంపీపీ జయప్రకాష్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోయల పుల్లయ్య ఐక్యవేదిక మండల అధ్యక్షులు దూల సామెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగయ్య ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అంజయ్య సీనియర్ నాయకులు కాంగ్రెస్ కొమ్ము అంజయ్య ఐక్యవేదిక కోశాధికారి పకాడీ శశి కుమార్, ప్రచార కార్యదర్శి ఈదులపల్లి శ్రీనివాస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తాం

**-శ్రీ మేరమ్మయాడి ఆలయ గడప ప్రతిష్ఠాపన**

**- కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి**

వెల్దండ

జులై 12 (వృ దయం)



మండల పరిధిలోనినగారా గడ్డ తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ మేరమ్మయాడిదేవాలయంలో నిర్వహించిన గడప ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ,ఆలయ నిర్మాణం అమ్మవారి ఆశీస్సులతో త్వరితగతిన పూర్తవ్వాలని ఆకాంక్షించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు,ప్రజల ఐక్యత, గ్రామ అభివృద్ధికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో.. సర్పంచ్ శారదా సాల్య నాయక్. ఉప సర్పంచ్ లలిత శంకర్,మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, వార్డ్ మెంబర్ శంకర్ నాయక్, బిచ్యా, గ్రామ పెద్దలు లాలు నాయక్, వశ్య నాయక్,లోకిలాల్,శ్రీను, నరేష్, రాము, సుమన్,లతో పాటు గ్రామ మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికై ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

నారాయణపేట టౌన్

జులై 12(వృదయం ప్రతినిధి)



జనసేన పార్టీ బలోపేతానికై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆ పార్టీ నారాయణపేట ఇంచార్జి డాక్టర్ మణికంఠ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మి బంకెట్ హాల్లో నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అంతకంటే ముందు జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీలు నిర్వహించారు .ఈ ర్యాలీ ప్రధాన వీధుల గూండా తిరుగుతూ లక్ష్మి బంకెట్ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట పట్టణం లో కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీ. అనంతరం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో జనసేన పార్టీని బలోపేతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదే నని అన్నారు. అనంతరం వివిధ గ్రామాలతో పాటు కర్ణాటక నుండి 250 మంది పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమసాగర్, ఉమ్మడి జిల్లా నాయకులు,రాష్ట్ర జనసేన నాయకులు నర్సింహా మద్దూర్,అశోక్ కోడంగల్ నాయకులు హన్మంతు పాల్గొన్నారు.

## అమ్మాయిల అంటే పిచ్చి..

వికారాబాద్

జులై 12 (వృదయం బ్యూరో)



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడ ప్రాంతంలో ఆరుగురుని హత్య చేసిన రాజ్ కుమార్ నేపథ్యం చాలా క్రూరంగా ఉంది. ఈ హత్యలు జరిగిన తర్వాత..అతడి గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతుంటే దారుణమైన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి.. రాజ్ కుమార్ ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ.. ఆమెను నిత్యం వేధిస్తుండేవాడు. ఇద్దరు మగ పిల్లలు పుట్టినప్పటికీ.. వారి ఆలనా పాలనా అతడు చూసుకునేవాడు కాదు. పైగా అమ్మాయిలు అంటే పిచ్చిగా వ్యవహరించేవాడు.రాజ్ కుమార్ ప్రేమిస్తున్నానని చెబితే సరిత నిజమని నమ్మింది. అతడితో ఏడడుగులు వేసింది. ఆ తర్వాత అతడి అసలు స్వరూపాన్ని చూసి ప్రతిరోజు ఏడ్చేది. ఇద్దరు పిల్లలు పుట్టినప్పటికీ రాజ్ కుమార్ తన ప్రవర్తన మానుకోలేదు. చివరికి తన కుమారుడు ఇటీవల రింగ్ మింగాడు. అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయినప్పటికీ రాజ్ కుమార్ తన కుమారుడిని పట్టించుకోలేదు. అతడు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. మొదటి నుంచి కూడా రాజ్ కుమార్ దైవాలగూడ .. ఇతర ప్రాంతాలలో అమ్మాయిలను వేధించే వాడట. ఇదే విషయాన్ని అతడి సొంత కుటుంబ సభ్యుల చెబుతున్నారు. వివాహ విషయంలో కూడా అనేక గొడవలు జరిగినట్టు సమాచారం. రాజ్ కుమార్ భార్య సరితకు గతంలో వేరే సంబంధం వచ్చింది. ఆ సంబంధాన్ని రాజ్ కుమార్ చెడగొట్టాడు. ప్రేమించినట్టు చెప్పి..ఆమె వెంటపడ్డాడు. వేధించాడు. ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి .. సరితను లొంగదీసుకున్నాడు. ఆమెను బెదిరించి పెళ్లి చేసుకున్నాడు. వివాహం జరిగిన తర్వాత సరితను అతడు నిత్యం వేధించేవాడు. అందంగా లేవని.. శరీర సౌష్టవం బాగోలేదని ఇబ్బంది పెట్టేవాడు. అనేక పర్యాయాలు గొడవలు జరిగాయి. ఆ సమయంలో సరితని విడాకులు తీసుకుని రావాలని ఆమె కుటుంబ సభ్యులు చెప్పారు. అయితే తన భర్త మారతాడని సరిత భావించింది. కానీ అతడు సరితను.. ఆమె ఇద్దరు పిల్లల్ని చంపేశాడు.ఫోక్సో కేసు పెట్టిన బాలిక.. ఆమె తల్లి.. నానమ్మ...తో రాజ్ కుమార్ స్నేహంగానే ఉండేవాడు. ఆ బాలిక తండ్రి తో స్నేహాని కొనసాగింపెట్టారు. రు. ఉదయం 6గంటల సమయంలో షాబాద్ శివారు నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లినట్లు గుర్తించారు. తాజాగా నందిగామలో రాజ్ కుమార్ కారు ఉన్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. ఇప్పటి వరకూ నిందితుడి ఆచూకీ ఎక్కడా లభించలేదు. ఇప్పటికే తెలంగాణ పోలీసులకు ఈ కేసు పెను సవాలుగా మారింది. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆరుగురు హత్యకు గురైయ్యారంటూ ప్రతిపక్షాలు విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిందితుడు రాజ్ కుమార్ ను అదుపులోకి తీసుకోవడం పోలీసులకు పెను సవాలుగా మారింది. రాజ్ కుమార్ ఆచూకి తెలుసుకునేందుకు ఉపయోగపడే కీలక సమాచారం ఇచ్చిన వారికి రెండు లక్షల రూపాయల నగదు బహుమతి ఇస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమీషనర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నిందితుడ్ని పట్టుకునేందుకు అవసరమైన సమాచారం ఇచ్చినవారికి అవసరమైన భద్రత కల్పిస్తామంటున్నారు. నిందితుడి గురించి వివరాలు చెప్పాలనుకునేవారు చేవెళ్ల పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ . 8712665324 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చని తెలిపింది ఫ్యూచర్ సిటీ కమీషనరేట్. హంతకుడు రాజ్ కుమార్ చిక్కలేదు చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతంరంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ పోలీసులకు చిక్కాడంటూ జరుగుతున్న ప్రచారంపై చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతం స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "షాబాద్ ఆరు హత్యల కేసులో దర్యాప్తును వేగవంతం చేశాము. నిందితుడి కోసం మొత్తం తొమ్మిది బృందాలతో గాలిస్తున్నాం. నిందితుడు చేగురు రైల్వే ట్రాక్ దాటి అడవి ప్రాంతంలోకి వెళ్లినట్లు అనుమానిస్తున్నాం. రాజ్‌కుమార్ తన మొబైల్ ఫోన్‌ను శుక్రవారం రాత్రి 11:47 స్విచ్ ఆఫ్ చేశాడు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మవద్దు. రాజ్‌కుమార్ కోసం రైల్వే పోలీస్, ట్రాకింగ్ టీమ్, హ్యూమన్ ఇన్వెస్టిగేషన్, టెక్నికల్ టీమ్స్‌తో 9 బృందాలు గాలిస్తున్నాయి. రాజ్ కుమార్ పోలీసులకు చిక్కినట్టు మీడియాలో వస్తున్న విషయం వాస్తవం కాదని స్పష్టం చేశారు..

## బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్ష పదవి నియామకానికి కృతజ్ఞతలు



**-ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా**
**-చంటి ప్రభు**

ఆందోల్ జోగిపేట్, జూలై వుదయం ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ,ఎం పీ రఘునందన్ రావు,మాజీ ఎంపీ బీబీ పటేల్ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి కి జిల్లా నాయకత్వానికి సీనియర్ నాయకులకు చంటి ప్రభు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని చంటి ప్రభు పేర్కొన్నారు. దళితుల సంక్షేమం, సామాజిక న్యాయం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు దళిత మోర్చాను మరింత బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.భారత్ మాతాకీ జై, వందే మాతరం వంటి దేశభక్తి నినాదాలు ప్రతి భారతీయుడి గుండెల్లో మారుమోగాలని అన్నారు. దేశ సమైకృత, జాతీయతకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారి సంక్షేమం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, దళితుల సాధికారత, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని చంటి ప్రభు పేర్కొన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకొని ప్రజల్లో పనిచేస్తానని తెలిపారు. దళిత సోదరులకు భారతీయ జనతా పార్టీ గూర్చి పోహాలు సృష్టిస్తున్నారని అది తప్పని ఆయన అన్నారు. దళితుల అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జగదీష్ పటేల్, ముత్తిరెడ్డి గారి నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జయంత్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, ఎస్సీ మోర్చా సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు మన్నే రవీందర్, బసవరాజ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు పవన్ ముదిరాజ్, కార్పోల్ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, వినోద్ కుమార్ గౌడ్, రామ గౌడ్, సాయి, సత్యనారాయణ, ప్రవీణ్, బీజేవై ఎం జిల్లా అధ్యక్షులు బొర్రా ప్రవీణ్ , ధార్మిక సెల్ జిల్లా కోఆర్డినేటర్ భాను, అందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కార్యనిర్వాహకులు కలాలి వినోద్ కుమార్, కుట్టి మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడ చేనేత సహకార సంఘ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం



వుదయం న్యూస్
కొండపాక ప్రతినిధి జూలై 12

మండలపరిధిలోని దుద్దెడ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘ నూతన పాలకవర్గ ఎన్నికలు గత రెండు రోజుల కింద నిర్వహించుకున్నారు సంఘ సభ్యులు.ఈ ఎన్నికల్లో దుద్దెడ గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనివాస్ కు అధ్యక్ష పదవి వరించగ, ఉపాధ్యక్షుడిగా సిరిసినగండ్ల గ్రామానికి చెందిన గంగుల గణేష్, ప్రధాన కార్యదర్శిగా మర్పడగ గ్రామానికి చెందిన లగిశెట్టి ఆంజనేయులు, కోశాధికారిగా దుద్దెడ గ్రామానికి చెందిన బొజ్జ నరేందర్, సహాయ కార్యదర్శిగా కొండపాక గ్రామానికి చెందిన పులగం కిష్టయ్య, కార్యవర్గ సభ్యులుగా బొజ్జ లలిత, వైద్యుల లక్ష్మీనారాయణ,గడ్డమీది సత్తవ్వ, రాజగిరి వీరేశం ఎన్నుకోబడ్డారు. నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవాన్ని సంఘ భవనంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ గూడురు శ్రీనివాస్,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్ధిపేట డిసిసి మాజీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యత గల స్థానానికి వన్నె తీసుకొచ్చేలాగా, చేనేతల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తామని , చేనేత వృత్తి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలాగా వృత్తి పరంగా పూర్వ వైభవం తీసుకొచ్చి చేనేతల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడుపు భూంరెడ్డి, లగిశెట్టి సాయిబాబా, వాసరి లింగారావు,ఆరెపల్లి మహదేవ్,నాయకులు గోనె శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బొజ్జ జగదీశ్వర్, బొజ్జ తిరుపతి ,వైద్యుల నందకుమార్, తాళ్ళ రాజేంద్రప్రసాద్,రాధాకృష్ణ,రాజు, వడ్లకొండ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పంచబట్టి గురించి వివరించి చెప్పిన వేద పండితులు....



వుదయం న్యూస్
శివ్వంపేట జులై 12.....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు వాస్తవ్యులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించిన శ్రీ గురు పీఠంలో ఏర్పాటు చేసిన పంచవటి గురించి మహర్షి వేద పండితులు శాస్త్రవేమన శర్మ ఇలా వివరించారు. పంచవటి అంటే ఐదు రకములైన దివ్య వృక్షముల సముదాయము. సాధారణంగా ఋషులు. మునులు తమ ఆశ్రమాములలో. పర్ణశాలల చుట్టూ ఈ దేవత వృక్షములను నాటి పెంచేవారు. రామాయణము ఆధారముగా మనకు తెలియవచ్చే చరిత్రక విషయం ఏమిటంటే శ్రీరామచంద్రుడు. సీత. లక్ష్మణ సమేతంగా అరణ్యవాసము చేస్తున్నప్పుడు. తమ పర్ణశాలలను పంచవటియందు ఏర్పరచుకున్నట్లు తెలుస్తుంది. వారి వనవాసం కాలములో. వారు దర్శించిన భరద్వాజ మహర్షి. అగస్య మహర్షి అశ్రమాములు పంచవటి పర్ణశాలలుగా ఉండేవని. అలాంటి చరిత్రత్మక వృక్షాలు ఐదు రకాలని అవి ఒకటి మర్రి. జువ్వి. మామిడి. మేడి. రాగి. ఈ వృక్షాలను స్వయంభుగా ప్రతాయుగంలో బ్రహ్మనాటి నట్టుగా చరిత్ర చెబుతుందని. ఇంతటి మహత్తరమైన పంచవటి గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో ఏర్పాటు చేయడం మహాభాగ్యమని. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని పంచవటినీ దర్శించుకోవడం సకల పాపాలు తొలగి భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని . ఇంతటి మహాభాగ్యాన్ని మనకు అందించిన ఆ పుణ్య దంపతులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ లకు. భగవంతుని ఆశీర్వాదాలు ఉంటాయని వారు వివరించారు.

# దత్తాత్రేయ జన్మ వృత్తాంతం.....

**- వివరించిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ ....**

వుదయం న్యూస్
శివ్వంపేట జులై 12....



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో భారతదేశంలోని ఎక్కడలేని విధంగా శ్రీ గురు పీఠంలో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి జన్మ వృత్తాంతాన్ని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ ప్రముఖ సంఘ సేవకులు పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ దత్తాత్రేయ మహాస్వామి జన్మ గురించి ఇలా వివరిస్తూ. దయంనారద మహర్షి అనసూయ పాతివ్రత్యాన్ని గురించి బ్రహ్మవిష్ణుశివుడి ధర్మపత్నుల ముందు విశేషంగా ప్రశంసించాడు, దీంతో వారికి ఆమె పట్ల అసూయ ఏర్పడింది. ఆమె పాతివ్రత్యాన్ని కోల్పోయేలా చేయవలసిందిగా వారు తమ నాధులను వేడుకున్నారు.
అత్రి ఆశ్రమంలో లేని సమయంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అనసూయ వద్దకు అతిథులుగా వెళ్లి, తమకు భోజనం పెట్టమని అడిగారు. ఆమె అందుకు అంగీకరించగానే, ఆమె దుస్తులు ధరించకుండా నగ్నరూపంలో వడ్డిస్తేనే తాము భుజిస్తామని వారు చెప్పారు. అనసూయ దీంతో సందిగ్ధతలో చిక్కుకుంది. పరపురుషుల ముందుకు ఆమె నగ్నంగా వస్తే ఆమె పాతివ్రత్యం కోల్పోతుంది. ఆమె ఇందుకు వ్యతిరేకిస్తే అప్పుడు ఆమె అతిథులను అగౌరవపర్చినట్లవుతుంది అప్పుడు వారు అత్రి మహర్షి తపోశక్తిని లాగేసుకుంటారు. తన వద్దకు వచ్చి ఇలాంటి వింత కోరిక కోరి తనను చిక్కులో పడవేసిన ఈ ముగ్గురు అతిథులు సామాన్యులు కారని అనసూయ భావించింది. అనసూయ తన భర్తను మనసులోనే ధ్యానించుకుని, తాను కాముకత్వ ప్రభావానికి గురి కాను కాబట్టి దుస్తులు లేకుండా వారికి వడ్డించడానికి భయపడనని వారికి చెప్పింది. అతిథులు ఆమెను భవతి భిక్షాం దేహి అని కోరుతూ ఆమెను తల్లి అని పిలిచారు. అందుకని ఆమె వారిని తన పిల్లలుగా భావించి కోరిన విధంగా భోజనం వడ్డించింది. ఆమె గొప్పతనం మరియు ఆమె ఆలోచనల కారణంగా. ఆమె భోజనం వడ్డించే సమయములో ముగ్గురు దేవుళ్ళు చిన్న పిల్లలుగా మారిపోయారు. ఆమె వక్షోజాల నుంచి పాలు ధారగా వచ్చాయి. తరువాత ఆమె వారికి పాలు కుడిపి ఉయ్యాలలో పరుండబెట్టి నిద్రపుచ్చింది. తరువాత అత్రి మహర్షి ఆశ్రమానికి తిరిగి వచ్చి జరిగిన కథను అనసూయ నుంచి తెలుసుకుని ఉయ్యాలలో నిద్రిస్తున్న త్రిమూర్తులను స్తుతించాడు. వారు నిజరూపాలతో నిద్రలేచి అనసూయ ప్రాతిపత్యాన్ని మెచ్చి ఆమెకు వరమిచ్చారు. అనసూయ ఆ ముగ్గురిని తన పిల్లలుగా శివ. విష్ణు. బ్రహ్మ. అంశలతో పుత్రునిగా జన్మించమని అడిగింది. ఆ విధంగా ఆ మహా ప్రతివత దత్తునికి తల్లైందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల రహదారులకు భారీ నిధులు

గద్వాల
జులై 12 (వుదయం బ్యూరో)



జిల్లా రవాణా రంగ ముఖచిత్రాన్ని మార్చేసేలా ప్రభుత్వం భారీ నిధులను కేటాయించింది. ఎంబీఎన్ఆర్2 ప్యాకేజీ ఫేజ్1 కింద రూ.339.39 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాలోని 8 ప్రధాన రహదారుల సమూల అభివృద్ధికి పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిధులతో జిల్లా వ్యాప్తంగా అత్యంత కీలకమైన 125.89 కిలోమీటర్ల మేర రహదారులను విస్తరించి, బలోపేతం చేయనున్నారు.అంతర రాష్ట్ర, అంతర జిల్లాల అనుసంధానమే లక్ష్యంఈ ప్రాజెక్టు పరిధిలో జిల్లాలో నిత్యం రద్దీగా ఉండే గద్వాల-అయిజ, ఎర్రిగెర అలంపూర్, గద్వాల-రాయచూర్ తదితర ప్రధాన రహదారులు ఆధునికీకరణకు నోచుకోనున్నాయి. ప్రస్తుత ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా రహదారుల వెడల్పును పెంచడంతో పాటు, అత్యాధునిక బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రయాణ భద్రతకు పెద్దపీట వేస్తూ అవసరమైన ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రాష్ బారియర్స్, సైన్ బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.ఆర్థిక రంగానికి నూతన ఊపుఈ పనులు పూర్తయితే జిల్లా రవాణా వ్యవస్థ సరికొత్త పుంతలు తొక్కనుంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీ పెరగడమే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులతో వాణిజ్య సంబంధాలు మరింత బలపడనున్నాయి. ముఖ్యంగా స్థానిక వ్యవసాయ, వాణిజ్య రంగాల విస్తరణకు, పారిశ్రామిక వృద్ధికి ఈ ప్రాజెక్టు గట్టి ఊతం ఇవ్వనుందని అధికార యంత్రాంగం పేర్కొంది.

## యూరియా బుకింగ్ యాప్ మీ సేవలో




***స్మార్ట్ ఫోన్ లేని రైతులు మీ సేవలో యూరియా బుక్ చేసుకునె అవకాశం**
*** మీ సేవలో రూ.10 చెల్లిస్తే యూరియా బుకింగ్**

యాలాల
జులై 12( వుదయం ప్రతినిధి ):-

యూరియా యాప్ లో బుకింగ్ కోసం రైతులు అనేక ఇబ్బందులకు గురవుతూ వచ్చారు. స్మార్ట్ ఫోన్లు ఉన్న రైతులు యూరియా బుకింగ్ చేసుకోవడానికి ఏలాంటి ఇబ్బందులు లేకపోయాయి. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు యూరియా బుకింగ్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు గురయ్యారు. స్మార్ట్ ఫోన్ రైతులు యూరియా బుకింగ్ చేసుకోకపోవడంతో యూరియా లేక ఇబ్బందులు పడ్డారు. రైతులు ఇబ్బందులు పడకుండా మీ సేవ ద్వారా యూరియాని బుక్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. గత సంవత్సరం యూరియా యాప్ లో బుక్ చేసుకో పోవడం వల్ల రైతులు బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసుకున్నారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా ధర 350 నుండి 500 వరకు కొనుగోలు చేసుకున్నారు. ప్రస్తుతం రైతులు స్మార్ట్ ఫోన్ లేకపోవడంతో యూరియా యాప్ ను మీ సేవలో బుక్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించింది. రైతులు మీ సేవకు వెళితే రూపాయలు 12 చెల్లించి యూరియాను బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలుపుతున్నారు. మీ సేవలో యూరియా యాప్ అందుబాటులో రావడంతో తెలిసిన కొందరు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తెలియని రైతులకు తెలియజేసేందుకు మీ సేవ వద్ద సమాచార బోర్డును ఏర్పాటు చేయాలని పలు రైతులు కోరుతున్నారు. యూరియా మీ సేవలో బుక్ చేసుకునె అవకాశం కల్పిస్తుంది యాలాల వ్యవసాయ అధికారి: శ్వేత స్మార్ట్ ఫోన్ లేని రైతులు మీసేవ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తుందని యాలాల మండల వ్యవసాయ అధికారి శ్వేత తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న మీ సేవలో వద్ద యూరియా యాప్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకువెళ్తే సరిపోతుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినం చేసుకునే అవకాశం కల్పిస్తుందని సూచించారు. యూరియా కోసం రైతులు ఎవరు ఇబ్బందులు పడనవసరం లేదని తెలిపారు.

## 14న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్

**- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్**

నారాయణపేట
జూలై 12(వుదయం ప్రతినిధి)



విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 14 న ఎ బి వి పి రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు పిలుపు ఇచ్చినట్లు నారాయణపేట జిల్లా ఎ బి వి పి కన్వీనర్ నరేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్,నగర్ కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి తెలిపారు.వారు ఆదివారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 11వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు.విద్యను ప్రాథమిక హక్కుగా, సామా జిక సమానత్వానికి పునాదిగా భావించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి నిర్లక్ష్య వైఖరిని అవలంబి స్తోందని విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థు లపై ఫీజుల పేరుతో ఒత్తిడి తీసుకువస్తున్నాయని, పరీక్షలకు అనుమతించ కపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి ఘటనలు చోటుచేసు కుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగానికి ఇచ్చిన హామీలు అమలులో కనిపించడం లేదని ఏబీవీపీ నాయకులు విమర్శించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అవసరమైన చొరవ చూపడంలో విఫలమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వంస్పందించకపోవడం ఆందోళనకరమని అన్నారు.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులు, సరైన మౌలిక వసతుల లేమి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ కనిపించక పోవడం వల్ల ఉన్నత విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో విద్యా ర్థులకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికా రంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. పేద విద్యా ర్థులకు ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేయ డం వల్ల వారి చదువులు మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నా రు. విద్యార్థుల సమస్యలను కేవలం పరిపాలనా అంశా లుగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయ ప్రాధాన్యత అంశాలుగా ప్రభుత్వం పరిగణించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, ఈ నేపథ్యంలోనే జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకు లు, విద్యావేత్తలు ఈ బంద్ కు మద్దతు తెలిపి ప్రభు త్వంపైప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.ప్రభుత్వం విద్యార్థుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సమాజంతో కలిసి ఏబీవీపీ మరింత ఉద్ధ్రృత ఉద్యమా లను చేపడుతుందని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ఓటును సురక్షితం చేసుకోవాలి

**- బిజెపి నేత డి మల్లేష్**

నారాయణపేట
జూలై 12(వుదయం ప్రతినిధి)



ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ప్రతి ఒక్కరు తమ ఓటును సురక్షితం చేసుకోవాలని నారాయణపేట భారతీయ జనతా పార్టీ నాయకుడు డి.మల్లేష్ కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని 7 వ వార్డులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా 50 మంది చేత బి ఎల్ ఓ కు ఫారాలు దగ్గరుండి ఫారాలు భర్తీ చేసి అందజేశారు. రాష్ట్ర పార్టీ అదేశాలమేరకు ఓటర్లు తమ వివరాలను అందజేసేందుకు ఈనెల 24 వరకు గడువు ఉందని, దీనిపై ఎలాంటి అపోహలు కలగకుండా గడువుకు ముందే సంబంధిత బిఎల్ఓలు, యువత సంబంధిత ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం విజయవంతం చేయాలని కోరారు.

## పేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా నర్సిములు

నారాయణపేట టౌన్
జూలై 12(వుదయం ప్రతినిధి)



నారాయణపేట మండలం కబడ్డీ అసోసియేషన్కమిటీ ఎన్నిక తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశానుసరం నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్‌ను ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ కమిటీ వేయడానికి నారాయణపేట జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ ఇ. కురుమూర్తి గౌడ్, యాదయ్య, బాలరాజయ్య, చంద్రశేఖర్ సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ మండల కబడ్డీ కమిటీ లో అధ్యక్షులుగా రిటైర్డ్ పి ఇ టి నర్సిములు, కార్యదర్శిగా వేణుగోపాల్ ,కోశాధికారిగా రామకృష్ణ రెడ్డి ని ఎన్నుకో నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, కార్తీక్, నర్సిములు,వెంకటప్ప, బాలరాజ్,సాయినాథ్, మౌలాయి ,శ్రీధర్, రాజశేకర్, గణేష్,రమేష్, నవీన్ లు పాల్గొన్నారు.

## కుకునూరు పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

వుదయం న్యూస్
కుకునూర్ పల్లి ప్రతినిధి జూలై 12



సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీమండల కార్యాలయాన్ని మండల అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా డిసిసి మాజీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా కర్యాలయ ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకి సమన్యాయం జరుగుతుందని, కచ్చితంగా సమయానుకూలంగా పదవులు వరిస్తాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరేలా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో కలిసి పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు , కొండపాక పార్టీ మండల నాయకులు, కుకునూర్ పల్లి మండల నాయకులతో పాటు రాగం వెంకట్, చిన్న కిష్టపూర్ సంతోష్ రెడ్డి,కొనయపల్లి సర్పంచ్ మంజుల రాములు,మంగోల్ ఉపసర్పంచ్ రవి, పిటి వెంకటాపూర్ ఉపసర్పంచ్ కరుణాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 26వ వార్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

సంగారెడ్డి వుదయం



సదాశివపేట పట్టణంలోని 26వ వార్డులో పోలింగ్ బూత్ నెంబర్లు 105, 106 పరిధిలోని ఓటర్ల కోసం స్థానిక బసవేశ్వర దేవాలయంలో 26వ వార్డు కౌన్సిలర్ అపర్ణ పాటిల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఓటరు తమ సంబంధిత బీఎల్ఓ (BLO) నుంచి ఎస్ఐఆర్ (SIR) నమోదు ఫారాలను తీసుకుని, అవసరమైన వివరాలను పూర్తిగా నింపి వీలైనంత త్వరగా తిరిగి సమర్పించాలని సూచించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా నమోదై ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నిశెట్టి జయప్రకాశ్, బత్తుల అనిల్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, సుకుమార్, శేఖర్, విశ్వనాథం, సాబాదు వీరన్న, అభిషేక్ పాటిల్, సాయిరామ్, హరీష్, విజయ్‌సాయి, కార్యకర్తలు, బీఎల్ఓలు స్వరూప రాణి తదితరులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలి

**- బీజేపీ దుబ్బాక నియోజకవర్గ ఎస్ఐఆర్ సమన్వయకర్త**
**- పల్లె వంశీకృష్ణ గౌడ్**

వుదయం,దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ 18వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ కార్యక్రమంలో బీజేపీ దుబ్బాక నియోజకవర్గ ఎస్ఐఆర్ సమన్వయ కర్త (బీఎల్ఏ01) పల్లె వంశీకృష్ణ గౌడ్ పాల్గొని, నింపిన ఎన్యూమరేషన్ ఫారాన్ని బీఎల్ఓ మారోజు నాగరాణికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ప్రతి పౌరుడు దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి, తాజా ఫొటో జతచేసి ఈ నెల 15లోగా బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు.గతంలో ఓటు వేసిన వారైనా ఫారం సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని సూచించారు.ఒక వ్యక్తికి ఒకే ఓటు హక్కు ఉండాలని ప్రజాప్రాతినిధ్య చట్టం-1950 పేర్కొంటుందని, రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు ఉంటే ఒకే చోట ఫారం సమర్పించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు, జైలు శిక్ష కూడా ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.ఎస్ఐఆర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర ప్రత్యేక సవరణ కార్యక్రమమని, దీనికి రాజకీయ పార్టీలు లేదా ప్రభుత్వాలతో సంబంధం లేదన్నారు. మరణించినవారి, వలస వెళ్లినవారి, డబుల్ ఓట్లు, అనర్హ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయడమే దీని ఉద్దేశమని వివరించారు. ప్రజలు అపోహలు, అవాస్తవ ప్రచారాలను నమ్మకుండా ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్, బీఎల్ఓ మారోజు నాగరాణి, మున్సిపల్ అధికారులు మట్టి దిలీప్ కుమార్, ఆకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం


## చర్మం ఆరోగ్యానికి ఇవి కూడా అవసరమే..



చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలంటే కేవలం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడటం మాత్రమే సరిపోదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చర్మంపై రాసుకునే క్రీములు, సీరమ్‌లతోపాటు రోజువారీ ఆహారంలో ఉండే పోషకాలు కూడా చర్మ ఆరోగ్యంపై కీలక ప్రభావం చూపుతాయి. సరైన పోషకాహారం చర్మానికి లోపలి నుంచి పోషణ అందించి సహజమైన మెరుపును తీసుకురావడంలో సహాయపడుతుంది. ఇటీవలి పరిశోధనల ప్రకారం మనం తీసుకునే ఆహారం శరీరంలోని వాపు (ఇన్‌ఫ్లమేషన్) స్థాయిని, అలాగే చర్మ రక్షణ పొర (స్కిన్ బ్యారియర్) పనితీరును ప్రభావితం చేస్తుంది. ఈ రెండు అంశాలు చర్మ ఆరోగ్యం, తేమ, మృదుత్వం, కాంతిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. అందుకే స్కిన్‌కేర్‌తోపాటు సమతుల్యమైన ఆహారానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సార్డిన్స్ చేపలు, అవకాడో కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. సార్డిన్స్‌లో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లు (EPA, DHA) సమృద్ధిగా ఉండటంతో ఇవి శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా చర్మ కణాల ఆరోగ్యానికి అవసరమైన ప్రోటీన్, విటమిన్–డి, సెలీనియం కూడా ఇందులో లభిస్తాయి. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చర్మ రక్షణ పొరను బలపరచడంలో సహాయపడతాయి. దీంతో చర్మం తేమను ఎక్కువసేపు నిల్వ చేసుకుని పొడిబారకుండా ఉంటుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకిరణాలు వంటి పర్యావరణ ప్రభావాల నుంచి చర్మ కణాలను రక్షించడంలో దోహదపడతాయి. చర్మం బిగుతుగా, మృదువుగా, కాంతివంతంగా కనిపించేందుకు కూడా ఇవి ఉపయోగపడతాయి. సార్డిన్స్, అవకాడో కలయిక ఒకే సమయంలో శరీరంలోని వాపును నియంత్రించడంతోపాటు చర్మ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసే పోషకాలను అందిస్తుంది. అందుకే చర్మ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే వారు ఈ ఆహారాలను తమ డైట్‌లో చేర్చుకోవడం ప్రారంభించాలి. అయితే ఒక్క ఆహారం తిన్నంత మాత్రాన రాత్రికి రాత్రే చర్మం మెరుస్తుందని భావించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరైన నిద్ర, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా మాత్రమే చర్మం దీర్ఘకాలంలో ఆరోగ్యంగా, సహజమైన కాంతితో కనిపించే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

## గుండె జబ్బులు వచ్చేందుకు కేవలం కొలెస్ట్రాల్ ఒక్కటే కారణం కాదు..

గుండె జబ్బులకు కొలెస్ట్రాల్ ప్రధాన కారణాల్లో ఒకటే కానీ అదే ఒక్క కారణం కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ధూమపానం, తగినంత నిద్ర లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం, రక్తపోటు, మధుమేహం వంటి అనేక అంశాలు కలిసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కేవలం కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం సరిపోదని, మొత్తం జీవనశైలిపై దృష్టి పెట్టడం అవసరమని సూచిస్తున్నారు. కొలెస్ట్రాల్ తగ్గించే స్టాటిన్ మందులు వాడుతున్నప్పటికీ కొందరికి గుండెపోటు ఎందుకు వస్తుందనే ప్రశ్నకు సమాధానంగా, గుండె జబ్బులు అనేవి ఒకే కారణంతో కాకుండా అనేక కారణాలు కలిసి ఏర్పడే సమస్య అని నిపుణులు వివరిస్తున్నారు. ముఖ్యంగా ఎల్‌డీఎల్



కొలెస్ట్రాల్, ఏపీవోబీ గుండె జబ్బులకు కారణమయ్యే అంశాలే అయినప్పటికీ అవి మాత్రమే ప్రమాదాన్ని నిర్ణయించవని పేర్కొంటున్నారు. రక్తనాళాల లోపలి పొర (ఇంటిమా) దెబ్బతినడం వల్లే గుండె జబ్బుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ లోపలి పొర దెబ్బతిన్నప్పుడు కొలెస్ట్రాల్ కణాలు రక్తనాళాల గోడల్లోకి చొచ్చుకుపోయి కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తాయి. ఆ తర్వాత క్రమంగా రక్తనాళాలు ఇరుకుగా మారి గుండెపోటు వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం పెరుగుతుంది. ధూమపానం రక్తనాళాల లోపలి పొరను నేరుగా దెబ్బతీస్తుంది. అలాగే రక్తపోటు ప్రతి గుండె కొట్టుకునే సమయంలో రక్తనాళాల గోడలపై అధిక ఒత్తిడిని కలిగించి వాటిని బలహీనపరుస్తుంది. టైప్–2 మధుమేహం లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ కూడా సంవత్సరాల పాటు నెమ్మదిగా రక్తనాళాలను దెబ్బతీసే అవకాశం ఉంటుంది. పొట్ట చుట్టూ పేరుకుపోయే అంతర్గత కొవ్వు (విస్సెరల్ ఫ్యాట్) శరీరంలో దీర్ఘకాలిక వాపులను పెంచి గుండె జబ్బుల ప్రమాదాన్ని అధికం చేస్తుంది. అదేవిధంగా నిద్ర సరిగా లేకపోవడం కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కలిసి ఉన్నప్పుడు గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. అందువల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొలెస్ట్రాల్‌ను నియంత్రించడమే కాకుండా ధూమపానానికి దూరంగా ఉండడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, తగినంత నాణ్యమైన నిద్రపోవడం, బరువును అదుపులో ఉంచుకోవడం, రక్తపోటు, మధుమేహాన్ని నియంత్రించడం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను పాటించడం ఎంతో ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

## ఒత్తైన జుట్టు కోసం..!

ఒత్తైన జుట్టు అందాన్ని ఇనుమడింపజేస్తుంది. అయితే మారుతున్న జీవనశైలి కారణంగా చాలామంది అమ్మాయిల్లో జుట్టు రాలిపోవడం, చివర్లు చిట్లడం.. వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో కొంతమంది ఆత్మన్యూనతకు లోనవుతుంటారు. ఈ సమస్యల్ని అధిగమించి కేశ సంపదను పెంచుకోవాలంటే కొన్ని ఇంటి చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. గుడ్డులోని తెల్లసొన తీసుకొని బాగా గిలక్కొట్టాలి. దానిని కుదుళ్లకు పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఈవిధంగా చేయడం వల్ల కేశ సంపదను పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు. కావాలనుకుంటే తెల్లసొన గిలక్కొట్టిన తర్వాత అందులో కాస్త నూనె, కొద్దిగా నీళ్లు కూడా జత చేసుకోవచ్చు. అయితే ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టించి కాసేపు మృదువుగా మర్దన చేయాలి. అప్పుడే ఆశించిన ఫలితం కనిపిస్తుందట.

గుప్పెడు మెంతులు తీసుకొని నీటిలో 10 గంటల పాటు నానబెట్టాలి. తర్వాత వాటిని మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కేశాలకు అప్లై చేసుకొని 30 నుంచి 40 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లు, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. కావాలంటే మెంతుల మిశ్రమంలో కొన్ని కొబ్బరిపాలు కూడా కలిపి కేశాలకు పెట్టుకోవచ్చు. ఈ చిట్కా వల్ల కూడా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. తలస్నానానికి రసాయనాలు ఉండే షాంపూలకు బదులుగా సహజసిద్ధంగా తయారుచేసిన ఉసిరి, శీకాకాయ పొడులను ఉపయోగించడం ద్వారా కూడా జుట్టు రాలడాన్ని తగ్గించచ్చట. ఇవి కురుల ఎదుగుదలకు అవసరమయ్యే పోషణ అందించడంతో పాటు కుదుళ్లను దృఢంగా మార్చుతాయంటున్నారు నిపుణులు. ఉల్లిపాయలో ఉండే సల్ఫర్ కేశాల ఎదుగుదలను ప్రేరేపిస్తుందట. ఇందుకోసం ఉల్లిరసంతో కుదుళ్లను మృదువుగా మర్దన చేసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

కలబంద గుజ్జును కేశాలకు, కుదుళ్లకు పట్టేలా అప్లై చేసుకోవాలి. తర్వాత 30 నుంచి 40 నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు.



## స్నాక్స్‌లా పనిచేసే అద్భుతమైన పోషకాహారం ఇది..

ఉదయాన్నే తీసుకునే అల్పాహారం రోజంతా శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధి గా ఉండే బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయ కుండా ఉండటంతోపాటు కండరాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే బిజీ జీవితంలో చాలామంది అల్పాహారాన్ని వదిలేయడం లేదా పోషకాలు తక్కువగా ఉండే ఆహారాన్ని ఎంచుకుంటుంటారు. అలాంటి వారికి ముందురోజే సిద్ధం చేసుకునే కాఫీ చియా యోగర్ట్ బౌల్ మంచి ఎంపికగా ఉంటుంది. ఈ రెసిపీలో చియా గింజలు, గ్రీక్ యోగర్ట్, కాఫీ, ఖర్జూరా లు వంటి పోషకాలు అధికం గా ఉండే పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి ప్రోటీన్, ఫైబర్‌తో పాటు శరీరానికి అవసరమైన శక్తిని అందించి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. అల్పాహారంగా మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన డెజర్ట్‌గా కూడా దీన్ని తీసుకోవచ్చు. ఈ రెసిపీ తయారు చేయడానికి కాఫీ చియా పుడ్డింగ్ కోసం 2 టేబుల్ స్పూన్ల (20 గ్రాములు) చియా గింజలు, 1 టీస్పూన్ ఇన్‌స్టంట్ బ్లాక్ కాఫీ లేదా కప్పుచినో పౌడర్, 2 నిండుగా టేబుల్ స్పూన్ల (90 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్ అవసరం. క్యారమలైజ్డ్ ఖర్జూరాల కోసం 1 టేబుల్ స్పూన్ (10 గ్రాములు) తేనె, 1 టీస్పూన్ వెన్న, గింజలు తీసిన 2 ఖర్జూరాలు తీసుకోవాలి. అలాగే యోగర్ట్ బౌల్ కోసం 4 నిండుగా టేబుల్ స్పూన్ల (180 గ్రాములు) హై ప్రోటీన్ గ్రీక్ యోగర్ట్, ముందుగా సిద్ధం చేసిన 1 టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్, క్యారమలైజ్డ్ ఖర్జూరాలు, 10 గ్రాముల డార్క్ చాక్లెట్ తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా ఒక చిన్న గిన్నెలో చియా గింజలు, ఇన్‌స్టంట్ కాఫీ పొడి, రెండు టేబుల్ స్పూన్ల గ్రీక్ యోగర్ట్ వేసి బాగా కలపాలి. కాఫీ పూర్తిగా కలిసేలా చేసి, మూతపెట్టి కనీసం రెండు గంటలు లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. దీంతో చియా గింజలు విస్తరించి పుడ్డింగ్‌లా తయారవుతాయి. తర్వాత ఒక నాన్‌స్టిక్ పాన్‌లో తేనె, వెన్న వేసి వేడి చేయాలి. అందులో గింజలు తీసిన ఖర్జూరాలను వేసి సుమారు ఐదు నిమిషాలు రెండు వైపులా తిప్పుతూ వేయించాలి. అవి మెత్తగా మారి తేనె పాకం పూతలా పట్టే వరకు ఉడికించాలి. ఇప్పుడు ఒక సర్వింగ్ బౌల్‌లో మిగిలిన గ్రీక్ యోగర్ట్ వేసి, దానిపై ఒక టేబుల్ స్పూన్ కాఫీ చియా పుడ్డింగ్‌ను వేసి స్వల్పంగా కలపాలి. అనంతరం వేడిగా ఉన్న క్యారమలైజ్డ్ ఖర్జూరాలను యోగర్ట్‌పై అమర్చి, పై నుంచి డార్క్ చాక్లెట్ తురుము చల్లాలి. ఖర్జూరాల వేడి వల్ల చాక్లెట్ కొద్దిగా కరిగి మరింత రుచిని అందిస్తుంది. ఈ కాఫీ చియా యోగర్ట్ బౌల్‌ను ఉదయం అల్పాహారంగా, సాయంత్రం ఆరోగ్యకరమైన స్నాక్‌గా లేదా తీపి తినాలనిపించినప్పుడు పోషకవిలువలతో కూడిన డెజర్ట్‌గా ఆస్వాదించవచ్చు.



## కొలెస్ట్రాల్‌ను పెంచే ఆహారాలు ఇవే.!

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. అయితే చాలామంది కేవలం నూనె, కొవ్వు పదార్థాలే కొలెస్ట్రాల్‌ను పెంచుతాయని భావిస్తారు. కానీ ఆరోగ్యకరంగా కనిపించే కొన్ని ప్రాసెస్ చేసిన ఆహారాలు కూడా చెడు కొలెస్ట్రాల్ (LDL) స్థాయిలను పెంచుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అధిక కొలెస్ట్రాల్‌కు సాధారణంగా ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కాలక్రమంలో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఆరోగ్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాసెస్ చేసిన మాంసం, బేకరీ ఉత్పత్తులు, డీప్ ఫ్రై చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్, క్రీమ్, వెన్న, అధిక చీజ్, ప్యాక్ చేసిన స్నాక్ ఫుడ్స్ వంటి వాటిలో సంతృప్త కొవ్వులు, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. సాసేజ్‌లు, బేకన్, సలామీ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలను తరచుగా తినడం గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. అలాగే బిస్కెట్లు, కేకులు.. చక్కెర ఉండటం వల్ల కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంటుంది. ఫ్రెంచ్ ఫ్రైస్, సమోసాలు, పకోడీలు వంటి డీప్ ఫ్రై చేసిన పదార్థాలను పదేపదే వేడి చేసిన నూనెల్లో తయారు చేయడం వల్ల అవి మరింత హానికరంగా మారుతాయి. క్రీమ్‌తో చేసిన కూరలు, వెన్న, అధిక చీజ్ కూడా పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. అలాగే బంగాళాదుంప చిప్స్, ఫ్లేవర్డ్ క్రాకర్స్ వంటి ప్యాక్ చేసిన స్నాక్స్‌లో ఉప్పు, కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హానికరం.



వీటికి బదులుగా చికెన్, చేపలు, పప్పుధాన్యాలు, బీన్స్, వేయించిన శనగలు, డ్రైఫ్రూట్స్, తాజా పండ్లు, ఇంట్లో తయారుచేసిన పాప్‌కార్న్, తక్కువ కొవ్వు ఉన్న పెరుగు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం మంచిది. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## జ్వరం వచ్చినప్పుడు ఆకలి ఎందుకు తగ్గిపోతుంది?



జ్వరం అనేది సాధారణంగా వైరస్‌లు లేదా బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌కు శరీరం ఇచ్చే సహజ ప్రతిస్పందన. శరీరంలోకి సూక్ష్మక్రిములు ప్రవేశించినప్పుడు వాటితో పోరాడేందుకు రోగనిరోధక వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో శరీర ఉష్ణోగ్రత పెరిగి జ్వరం వస్తుంది. అదే సమయంలో తలనొప్పి, ఒళ్లు నొప్పులు, అలసటతో పాటు ఆకలి కూడా తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఇన్ఫెక్షన్‌తో పోరాడే సమయంలో శరీరం సైటోకైన్లు అనే రసాయనాలను విడుదల చేస్తుంది. ఇవి మెదడులో ఆకలిని నియంత్రించే భాగంపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆకలి తగ్గిపోతుంది. ఇలా చేయడం ద్వారా శరీరం జీర్ణక్రియపై శక్తిని ఖర్చు చేయకుండా, ఇన్ఫెక్షన్‌తో పోరాడేందుకు ఎక్కువ శక్తిని వినియోగిస్తుంది. కొన్ని వైరల్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల సమయంలో రుచి, వాసన గ్రహించే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. దీంతో ఆహారం రుచిగా అనిపించదు. అంతే కాకుండా అలసట, వికారం, గొంతునొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కూడా ఆహారం తినాలనే ఆసక్తిని తగ్గిస్తాయి. ఆకలి లేకపోయినా ఆహారం తీసుకోవాలి. జ్వరం వచ్చినప్పుడు ఆకలి తగ్గడం సహజమే అయినప్పటికీ, పూర్తిగా ఆహారం మానేయడం మంచిది కాదు. శరీరం ఇన్ఫెక్షన్‌తో పోరాడేందుకు ఎక్కువ శక్తి, పోషకాలు అవసరం అవుతాయి. ఎక్కువసేపు తినకుండా ఉంటే బలహీనత పెరిగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుంది. అందుకే ఒకేసారి ఎక్కువ తినడం కాకుండా, తక్కువ మోతాదులో పలు మార్లు తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## మినీ స్ట్రోక్.. ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు

మాట్లాడటంలో ఇబ్బంది, చేతులు లేదా కాళ్లలో అకస్మాత్తుగా బలహీనత, కొద్దిసేపు చూపు మసకబారడం వంటి లక్షణాలు కనిపించి... కొన్ని నిమిషాల్లో తగ్గిపోతే వాటిని చిన్న సమస్యగా తీసుకోవద్దు. ఇవి మినీ స్ట్రోక్ లేదా ట్రాన్సియెంట్ ఇస్కీమిక్ అటాక్ (TIA) సంకేతాలు కావచ్చు. ఇది భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన స్ట్రోక్‌కు ముందస్తు హెచ్చరికగా భావిస్తారు. మెదడులోని ఒక భాగానికి కొద్దిసేపు రక్తప్రసరణ తగ్గిపోవడం లేదా ఆగిపోవడం వల్ల మినీ స్ట్రోక్ వస్తుంది. లక్షణాలు కొన్ని నిమిషాలు లేదా గంటలోపే తగ్గిపోయినా, ప్రమాదం పూర్తిగా తొలగిపోయిందని భావించకూడదు. సరైన చికిత్స తీసుకోకపోతే భవిష్యత్తులో పెద్ద స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.



మినీ స్ట్రోక్ లక్షణాలు: ముఖం ఒకవైపు వాలిపోవడం. ఒక చేయి లేదా కాలు బలహీనంగా అనిపించడం లేదా స్పర్శ తగ్గిపోవడం. మాట్లాడటంలో లేదా ఇతరులు చెప్పేది అర్థం చేసుకోవడంలో ఇబ్బంది. ఒకటి లేదా రెండు కళ్లలో చూపు మసకబారడం లేదా తగ్గిపోవడం. అకస్మాత్తుగా తలతిరగడం, సమతుల్యత కోల్పోవడం. కారణం లేకుండా తీవ్రమైన తలనొప్పి. ఈ లక్షణాలు కొద్దిసేపటికే తగ్గిపోయినా వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి. అధిక రక్తపోటు ఉన్నవారు. మధుమేహం ఉన్నవారు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు. ధూమపానం చేసేవారు. ఊబకాయంతో బాధపడేవారు. గుండె జబ్బులు ఉన్నవారు.55 సంవత్సరాలు పైబడినవారు. కుటుంబంలో స్ట్రోక్ చరిత్ర ఉన్నవారు.

స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం విలువైనది. లక్షణాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి చేరుకుంటే మెదడుకు కలిగే నష్టాన్ని తగ్గించే చికిత్స అందించే అవకాశం ఉంటుంది.మినీ స్ట్రోక్‌ను ఎలా నివారించాలి? రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి. వైద్యుడు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మినీ స్ట్రోక్ వచ్చిన అనుమానం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

## ఫార్చ్యూన్ ఇండియా అత్యంత శక్తిమంత మహిళ నీతా అంబానీ



ఫార్చ్యూన్ ఇండియా అత్యంత శక్తిమంత మహిళల జాబితా 2026లో రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ అగ్రస్థానంలో నిలిచారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న 100 మంది మహిళలతో ఈ జాబితాను ఫార్చ్యూన్ ఇండియా రూపొందించింది. వ్యాపారం, ఆర్థిక, టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ రంగాలతో పాటు ప్రజావిధానాల్లో ప్రాధాన్యం వహిస్తున్న వారు, పారిశ్రామికవేత్తలు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో రోష్నినాడార్, 3వ స్థానంలో అపోలో హాస్పిటల్ నిర్వాహకులు, 4వ స్థానంలో ఓపీ జిందాల్ గ్రూప్ గౌరవ ఛైర్‌పర్సన్ సావిత్రి జిందాల్, 5వ స్థానంలో అదానీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ ప్రీతి జి అదానీ, 6వ స్థానంలో బయోకాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, 7వ స్థానంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈశా అంబానీ.




# ఐపీఓ వాచ్: ఈ వారం 2 ఐపీఓలు..




దేశీయ ప్రైమరీ మార్కెట్ మళ్లీ జోరందుకుంటోంది. ఈ వారమూ మెయిన్‌బోర్డు కేటగిరీలో రెండు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతన్నాయి. ఇందులో ఎస్‌బీఐ అనుబంధ ఎస్‌బీఐ ఫండ్స్ అతిపెద్ద ఐపీఓపై ఆసక్తి నెలకొంది. దీంతో పాటు గత వారం సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న రెండు కంపెనీలూ ఈ వారం స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ ఐపీఓ జులై 14న సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. 16న ముగియనుంది. జులై 21న స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ కానుంది. మార్కెట్ నుంచి సుమారు రూ.9,812 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.545-574గా కంపెనీ నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ఎస్‌బీఐ, అముండీ ఇండియా హోల్డింగ్ ఐపీఓలో భాగంగా తమ వాటాలు విక్రయిస్తున్నాయి. గుజరాత్‌కు చెందిన టెక్స్‌టైల్ కంపెనీ అల్పెన్ టెక్స్‌వరల్డ్.. మార్కెట్ నుంచి రూ.126 కోట్లు సమీకరించనురది. ధరల శ్రేణిని రూ.100-105గా కంపెనీ నిర్ణయించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు కంపెనీ వినియోగించనుంది. మిల్లివర్క్స్ టెక్నాలజీస్ అనే మరో సంస్థ ఎస్ఎంఈ కేటగిరీలో రూ.160.3 కట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.315-331గా కంపెనీ నిర్ణయించింది. టెక్నికల్ టెక్స్‌టైల్స్ తయారుచేసే కుసుమఘర్ సంస్థ షేర్లు జులై 15న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. జులై 8 నుంచి 10 మధ్య సబ్‌స్క్రిప్షన్ వచ్చిన ఈ కంపెనీ 128.85 రెట్లు బిడ్లు అందుకుంది. దీంతో లిస్టింగ్‌పై ఆసక్తి నెలకొంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.398-419గా నిర్ణయించింది.

లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా షేర్లు జులై 16న స్టాక్ మార్కెట్ లిస్ట్‌కానున్నాయి. జులై 13 వరకు సబ్‌స్క్రిప్షన్ పూర్తి కానుంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.203-214గా కంపెనీ నిర్ణయించింది. ఈ రెండూ కాకుండా డెవ్సన్ కాటలిస్, హ్యాపీ స్టీల్ ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో లిస్టింగ్‌కు రానున్నాయి.

# రష్యా నుంచి భారీగా చమురు దిగుమతులు

రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. జూన్‌లో రష్యా నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేసిన రెండో దేశంగా భారత్ నిలిచింది. మొత్తం 5.5 బిలియన్ యూరోల విలువైన రష్యా ఇంధనం, బొగ్గు చమురు కొనుగోలు చేస్తున్న భారత్, తుర్కియే, బ్రూనై, జార్జియాలు జూన్‌లో దాదాపు 814 మిలియన్ యూరోల విలువైన చమురును ఎగుమతి చేశాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ప్రధాన దిగుమతిదారు




భారత్ కొనుగోలు చేసినట్లు ఐరోపాకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎనర్జీ అండ్ క్లీన్ తన నివేదికలో వెల్లడించింది. మే నెలతో పోలిస్తే ఇది 34 శాతం అధికం.

రష్యా నుంచి దిగుమతుల్లో 83 శాతం చమురు ఉండటం గమనార్హం. మరోవైపు, ప్రపంచ వ్యాప్తంగా రష్యా నుంచి లుగా ఉన్నాయి. రష్యా చమురు నుంచి తయారు చేసిన జెట్, డీజిల్ ఫ్యూయెల్ దిగుమతులకు బ్రిటన్ మినహాయింపు ఇవ్వడంతో జామ్‌నగర్ రిఫైనరీ నుంచి మొదటిసారి జెట్ ఫ్యూయెల్ కార్గో ఆ దేశానికి చేరింది.

# మెటా మ్యూజ్ ఇమేజ్ ఉపసంహరణ




ఇన్‌స్టాగ్రామ్‌లోని ఫొటోల సాయంతో ఫేక్ ఇమేజెస్ సృష్టించేందుకు వీలుగా ఉందనే ఆందోళనలు వెల్లువెత్తడంతో, అధునాతన ఏఐ ఇమేజ్ జనరేటర్ 'మ్యూజ్ ఇమేజ్'ను ఉపసంహరిస్తున్నట్లు మెటా ప్రకటించింది. మెటా సూపర్‌ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ అభివృద్ధి చేసిన తొలి మీడియా జనరేషన్ మోడల్ ఇది. ఈ ఏఐ టూల్ వల్ల డేటా గోప్యత, ఇమేజ్-స్క్రాపింగ్, అనుమతుల విషయంలో వినియోగదార్ల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మెటా మ్యూజ్‌లో ఉన్న ఫీచరు సాయంతో.. పబ్లిక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లోని ఫొటోలను తీసుకుని, ఏఐ చిత్రాలను వినియోగదార్లు సృష్టించగలరు. ఇందువల్ల ఎవరో తయారు చేసే ఏఐ జనరేటెడ్ చిత్రాల్లో.. మన అనుమతి లేకుండానే, మన ముఖాలు కనిపించే అవకాశం ఉంది. ఏఐ జెనరేటెడ్ అని వాటర్‌మార్క్ వేస్తామని మెటా చెబుతున్నా కూడా, గోప్యత విషయంలో వినియోగదార్లు ఆందోళన చెందడంతో చివరకు మెటా దిగి వచ్చింది. ఈ టూల్‌ను ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది.

# రూ.3.5 లక్షల కోట్లకు ఈవీ విడిభాగాల మార్కెట్



భారత విద్యుత్ వాహన(ఈవీ) విడిభాగాల విపణి, 2032 కల్లా ప్రస్తుతం కంటే ఎనిమిదింతలు పెరిగి రూ.3.55 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. 2025లో ఈ విపణి విలువ రూ.41,000 కోట్లుగా పేర్కొంది.ఇండియా ఎనర్జీ స్టోరేజ్ అలయన్స్, కస్టమైజ్డ్ ఎనర్జీ సొల్యూషన్స్(సీఈఎస్) రూపొందించిన నివేదికను ఇండియా ఎనర్జీ స్టోరేజ్ వీక్ 2026లో విడుదల చేశారు. దీని ప్రకారం.. భారత పారిశ్రామిక, స్వచ్ఛ మొబిలిటీ లక్ష్యాల సాధనలో ఈవీ విడిభాగాల వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది. దేశీయ సరఫరా వ్యవస్థ బలోపేతం అయితే స్వచ్ఛ మొబిలిటీ విజయవంతం అవుతుంది. 2025లో బ్యాటరీ ప్యాక్‌లే విడిభాగాల మార్కెట్లో సగానికి పైగా వాటా ఆక్రమించాయి. మోటార్లు, ఇన్వర్టర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్ కూడా ఎంచదగ్గ పాత్ర పోషించాయి. ఈవీల తయారీదార్లు(ఓఈఎమ్‌లు) తమ డ్రైవ్‌ట్రెయిన్‌లను ఏకీకరణ చేయడం పెంచగా, ఇతర పరిశ్రమలు అధునాతన ఉప వ్యవస్థల్లో పెట్టుబడులు పెంచడంతో విడిభాగాల మార్కెట్లో ఇన్వర్టర్లు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ వ్యవస్థ(బీఎమ్ఎస్)ల వాటా వేగంగా పెరుగుతోంది. బ్యాటరీ ప్యాక్‌లు, ఇన్వర్టర్ల వాటాయే ఈవీ వ్యయాల్లో 60% పైగా ఉందని నివేదిక తెలిపింది. భారత ఈవీ మార్కెట్లో వేగం పెరుగుతుండడం, టెక్నాలజీ, తయారీ విషయంలో ప్రపంచానికి నేతృత్వం వహించడానికి దేశ సంసిద్ధతను ప్రతిబింబిస్తోంది. వ్యూహాత్మక పెట్టుబడుల కారణంగా అంతర్జాతీయ ఈవీ వ్యవస్థలో భారత్ తన స్థానాన్ని పదిలం చేసుకోగలదు. 2025-32 మధ్య 38% సీఏజీఆర్‌తో భారత ఈవీ విడిభాగాల మార్కెట్ వృద్ధి చెందే అవకాశం కనిపిస్తోంది. ఆర్ అండ్ డీ, తయారీ, సరఫరాలో పెట్టుబడులు పెట్టే దేశీయ కంపెనీలకు ఇది మంచి అవకాశాన్ని అందించనుంది.




## జ్యోతి, చికిత బృందానికి రజతం



ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4 టోర్నమెంట్లో భారత మహిళల కాంపౌండ్ బృందానికి రజతం దక్కింది. శనివారం జరిగిన తుది పోరులో జ్యోతి సురేఖ, చికిత తానిపర్తి, ప్రీతిక ప్రదీప్‌లతో కూడిన భారత్ 228-232తో కొలంబియా చేతిలో ఓడింది. తొలి సెట్‌లో 55-57తో వెనుకబడిన భారత్.. సగం పోటీ ముగిసేసరికి 113-117తో వెనుకంజలోనే ఉంది. ఆఖర్లో పుంజుకున్నా.. కొలంబియా తగ్గకపోవడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. ప్రీతిక ఖాతాలో వ్యక్తిగత కాంస్యం కూడా చేరింది. కాంపౌండ్ సింగిల్స్‌లో కాంస్య పోరులో ప్రీతిక 145-142తో ప్రపంచ 11వ ర్యాంకర్ హజల్ బరున్ (తుర్కియే)కి షాకిచ్చింది. మరోవైపు కీర్తి శర్మ రెండు పతకాలకు పోటీలో ఉంది. మహిళల రికర్వ్ సింగిల్స్‌లో సెమీస్ చేరిన కీర్తి... మిక్స్‌డ్ టీమ్‌లో ధీరజ్ బొమ్మదేవరతో కలిసి కాంస్యం కోసం పోటీపడనుంది.

# టీమ్ఇండియాలో మార్పులు..
# ఆ ఇద్దరి స్థానంలో.. ఈ ఇద్దరు





ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్.. జింబాబ్వేతో టీ20 సిరీస్‌ను ఆడే టీమ్ఇండియా స్క్వాడ్‌లో బీసీసీఐ రెండు మార్పులు చేసింది. గాయం కారణంగా ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ మధ్యలోనే హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరి స్థానంలో రిప్లేస్‌మెంట్ ప్లేయర్లను బీసీసీఐ వెల్లడించింది. ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్‌కు అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఈ ఇద్దరు ఇంగ్లాండ్‌లోనే టీ20 జట్టుతో ఉన్నారు. ఇంగ్లాండ్‌తో వన్డేలకు ప్రిన్స్ యాదవ్.. జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు స్క్వాడ్‌లోకి రవి బిష్ణోయ్ వచ్చారు. 'ఇంగ్లాండ్‌తో వన్డే, జింబాబ్వేతో టీ20 సిరీస్‌ల కోసం హర్షిత్ రాణా, వరుణ్ స్థానంలో ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్‌కు అవకాశం వచ్చింది. ఇంగ్లాండ్‌తో మూడో టీ20 సందర్భంగా కుడి తొడ కండరం సమస్య ఉన్నట్లు హర్షిత్ మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకొచ్చాడు. స్కానింగ్‌లో గ్రేడ్ 1 గాయం ఉన్నట్లు తేలింది. దీంతో వన్డే సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిపోర్ట్ చేస్తాడు. వరుణ్ చక్రవర్తి కూడా ఎడమ తొడ కండరంలో ఇబ్బంది పడ్డాడు. గ్రేడ్ 2 గాయమైనట్లు స్కానింగ్‌లో వచ్చింది. దీంతో అతడు జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో ఆడటం లేదు'' అని బీసీసీఐ వెల్లడించింది. మంగళవారం నుంచి ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ మొదలుకానుంది.

జులై 14: ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో తొలి వన్డే
జులై16: సోఫియాగార్డెన్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో రెండో వన్డే
జులై 19: లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో మూడో వన్డే
జులై 23: హరారె వేదికగా జింబాబ్వేతో తొలి టీ20
జులై 25: హరారె వేదికగా జింబాబ్వేతో రెండో టీ20
జులై 26: హరారె వేదికగా జింబాబ్వేతో మూడో టీ20

టీమ్ఇండియా స్క్వాడ్‌లు

ఇంగ్లాండ్‌తో వన్డేలు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్

జింబాబ్వేతో టీ20లు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకు సింగ్, హర్ష్ దూబే, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), రవి బిష్ణోయ్.

# ఫిఫా ప్రపంచ కప్ సెమీ ఫైనల్స్..




ప్రపంచ కప్ లీగ్ స్టేజ్‌లో మూడు మ్యాచుల్లోనూ గెలిచి నాకౌట్ చేరిన జట్లు మూడే. అందులో ఫ్రాన్స్ ఉంది. నాకౌట్‌లోనూ అదరగొట్టింది. ఈ జట్టు ఇప్పుడు సెమీస్‌కు చేరుకుంది. క్లియాన్ ఎంబాపె ప్రపంచ కప్‌లోనే హాట్ టాపిక్. గోల్డెన్ బూట్ రేసులోనూ ముందున్నాడు. ఈ ప్రపంచ కప్‌లో అతడు 8 గోల్స్ చేశాడు. మరో మూడు అసిస్ట్స్ ఇచ్చాడు. సెమీస్‌కు చేరుకున్న ప్రతి జట్టులోనూ ఓ స్టార్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. కానీ, స్పెయిన్‌లో అలాకాదు. ఈ టీమ్ సమష్టి కృషితో ఇక్కడి వరకు వచ్చింది. మరి ఇలాంటి స్పెయిన్‌లోనూ ఓ కుర్రాడు అందరి దృష్టిని ఆకర్షించాడు. కేవలం 17 ఏళ్ల లామినె యమాల్ కీలక ప్లేయర్‌గా మారాడు. అతడు ఈ ప్రపంచ కప్‌లో చేసింది ఒకే గోల్. మిడ్‌ఫీల్డర్ అయిన అతడు బెస్ట్ ప్లేయర్‌గా పేరొందాడు. స్పెయిన్ - ఫ్రాన్స్ మధ్య ఇప్పటి వరకు 30 మ్యాచులు జరిగాయి. ఇందులో స్పెయిన్ 17 గెలుచుకోగా.. ఫ్రాన్స్ 13 మాత్రమే విజయం సాధించింది. గతేడాది ఇరు జట్లూ యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్‌లో తలపడ్డాయి. అందులో స్పెయిన్‌దే గెలుపు.

ఇది స్టార్ మ్యాచ్. అంటే అర్జెంటీనా - ఇంగ్లాండ్ జట్లలో పెద్ద ప్లేయర్లు చాలా మందే ఉన్నారు. మరీ ముఖ్యంగా ఆ జట్టు సారథులు లియోనెల్ మెస్సి, హ్యారీ కేన్‌పైనే అభిమానుల దృష్టి ఉండబోతోంది. గోల్డెన్ బూట్ కోసం ఎంబాపెతో మెస్సి పోటీపడుతున్నాడు. గత మ్యాచ్‌లో మెస్సి గోల్ చేయలేదు. క్వార్టర్ ఫైనల్‌లో స్విట్జర్లాండ్ నుంచి అర్జెంటీనాకు గట్టి పోటీనే ఎదురైంది. అదనపు సమయంలో గోల్స్‌తో బయటపడింది. మరోవైపు ఇర్లింగ్ హాలాండ్ వంటి దృఢమైన ఆటగాడు ఉన్న నార్వేను ఇంగ్లాండ్ చిత్తు చేసి ఇక్కడికి వచ్చింది.

హ్యారీ కేన్ కూడా గోల్డెన్ బూట్ రేసులో ఉన్నాడు. అతడు ఈ వరల్డ్ కప్‌లో 6 గోల్స్ కొట్టాడు. ఒక అసిస్ట్స్ ఇచ్చాడు. ఇప్పుడీ మ్యాచ్‌లో గోల్స్ చేస్తే ముందుకొచ్చే అవకాశం ఉంది.

ఇరు జట్ల మధ్య పోటీలో ఇంగ్లాండ్‌దే ఆధిపత్యం. ఇప్పటి వరకు 14 మ్యాచుల్లో తలపడగా.. ఇంగ్లాండ్ ఆరింట్లో గెలిచింది. అర్జెంటీనా మూడు మ్యాచుల్లోనే విజయం సాధించింది. నాలుగు డ్రాగా ముగిశాయి.

# నోస్కోవాదే వింబుల్డన్



వింబుల్డన్‌లో కొత్త ఛాంపియన్.. అదిరే ఆటతో చెకియా అమ్మాయి లిండా నోస్కోవా ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో విజయకేతనం ఎగరేసింది. ఫైనల్లో ఆమె తన దేశానికే చెందిన కరోలినా ముచోవాను ఓడించి కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. నోస్కోవా అదరగొట్టింది. దూకుడైన ఆటతో ఈ చెకియా కెరటం వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. శనివారం 2 గంటలకు పైగా సాగిన తుది పోరులో తొమ్మిదో సీడ్ నోస్కోవా 6-2, 5-7, 6-3తో పదో సీడ్ కరోలినా ముచోవా (చెకియా)ను ఓడించింది. ఈ పోరులో ఆరంభం నుంచి నోస్కోవాదే ఆధిపత్యం. బలమైన సర్వీసులు, మెరుపు క్రాస్‌కోర్టు షాట్లతో విజృంభించిన ఆమె తొలి సెట్లో నాలుగో గేమ్‌లో బ్రేక్ సాధించి 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరుతో సెట్ గెలిచింది. రెండో సెట్ నాటకీయంగా సాగింది. 5-2తో నోస్కోవా టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. ఓటమి అంచుల నుంచి ముచోవా అనూహ్యంగా పుంజుకుంది. తర్వాతి అయిదు గేమ్‌లను ఖాతాలో వేసుకుని 7-5తో సెట్ గెలిచి మ్యాచ్‌లో నిలిచింది. కానీ నిర్ణయాత్మక మూడో సెట్లో నోస్కోవా జోరు ముందు ముచోవా నిలవలేకపోయింది. దూకుడుగా ఆడి రెండో గేమ్‌లోనే బ్రేక్ సాధించిన నోస్కోవా.. ఆపై 3-0తో నిలిచింది. అదే జోరుతో సెట్‌తో పాటు టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ఆమె 10 ఏస్‌లు, 44 విన్నర్లు కొట్టింది. క్విటోవా (21 ఏళ్లు, 2011లో) తర్వాత వింబుల్డన్ మహిళల విజేతగా నిలిచిన పిన్న వయస్కురాలిగా నోస్కోవా (21 ఏళ్లు) ఘనత సాధించింది.

# అగ్రస్థానంలోకి ఇంగ్లాండ్


వరుసగా ఆరు టీ20 మ్యాచుల్లో ఓడి అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకొన్న టీమ్ఇండియాకు మరో షాక్ తగిలింది. ఇప్పటి వరకు అజేయంగా ఐసీసీ టీ20 ర్యాంకుల్లో నంబర్ వన్‌గా ఉన్న భారత్ కిందికి పడిపోయింది. శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని టీమ్ఇండియా ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతిలో సిరీస్‌లను కోల్పోయింది. దీంతో ఇంగ్లాండ్ అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా భారత్ గెలిచి ఉంటే టాప్ ర్యాంక్‌ను కాపాడుకొనే అవకాశం ఉండేది. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా 56 పరుగుల తేడాతో ఓడింది. ఈ క్రమంలో సుదీర్ఘంగా ఉన్న అగ్రస్థానం ఘనత చేజారింది. టీమ్ఇండియా 2022 ఫిబ్రవరిలో నంబర్‌వన్ ర్యాంక్‌కు చేరింది. అప్పట్నుంచి ఇప్పటి వరకూ ద్వైపాక్షిక సిరీసుల్లో మెరుగ్గా రాణించింది. రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గింది. ఆసియా కప్‌లనూ సొంతం చేసుకుంది. దీంతో అగ్రస్థానం దాదాపు 1600 రోజులకుపైగా పదిలంగా ఉంది. ఎప్పుడైతే ఐర్లాండ్‌తో సిరీస్‌ను కోల్పోయిందో.. అప్పట్నుంచి రేటింగ్ పడిపోవడం మొదలైంది. ఇప్పుడు ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడంతో భారత్ (268) టాప్ ర్యాంక్‌నూ కోల్పోయింది. మరోవైపు ఇంగ్లాండ్ (268) తన రేటింగ్‌ను మెరుగుపర్చుకుంది. రేటింగ్‌పరంగా ఇరు జట్లూ సమంగా ఉన్నప్పటికీ.. సిరీస్‌ను ఇంగ్లాండ్ నెగ్గడంతో అగ్రస్థానం దక్కించుకుంది. ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత ప్లేయర్లు ఇషాన్ కిషన్ (897), అభిషేక్ శర్మ (881) టాప్-2లో ఉన్నారు. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనూ వీరిద్దరూ మెరుగైన ఆటతీరే ప్రదర్శించారు. బౌలింగ్ విభాగంలో భారత్ నుంచి వరుణ్ చక్రవర్తి (697), బుమ్రా (668) మాత్రమే టాప్-10లో ఉన్నారు.



# వుదయం సినిమా
MOVIE TIME!

## 'లెనిన్' విజయం నాగార్జున గారి తపనకు దక్కిన ఫలితం

**వుదయం సినిమా :** 'లెనిన్' బ్లాక్‌బస్టర్ వేడుకలో నటుడు శివాజీ భావోద్వేగంగా మాట్లాడారు. ఈ సినిమా తన హృదయానికి ఎంతో దగ్గరైన చిత్రమని, మూడు తరాల అక్కినేని కుటుంబంతో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు. దర్శకులు, నటీనటులకు అవకాశాలు ఇచ్చిన నాగార్జున తనయుడు అఖిల్ విజయవంతం కావాలనే తపనను తాను దగ్గర నుంచి చూశానని చెప్పారు. సినిమా కోసం అఖిల్ దాదాపు ఏడాదిన్నర పాటు ఎంతో కష్టపడ్డారని, నటనతో పాటు నిర్మాణం, ఎడిటింగ్, సంగీతం వంటి ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కొనియాడారు. ఈ విజయం అఖిల్ పూర్తిగా అర్హించిన విజయమని అన్నారు.



# "ఓరి నాయనో" మూవీ టైటిల్ లాంచ్

**వుదయం:** తెలుగు సిల్వర్ స్క్రీన్‌పైకి మరో ఆసక్తికరమైన చిత్రం రాబోతోంది. వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సాయి అభిషేక్ నిర్మాణంలో, డైరెక్టర్ గొండి మణితేజ తెరకెక్కిస్తున్న "ఓరి నాయనో" – (Tag line: Every life will have Ori..Nayano! Moment) సినిమా టైటిల్‌తో పాటు, సినిమా కార్యాలయాన్ని ముఖ్య అతిథి హీరో నవీన్ చంద్ర ఆవిష్కరించారు. మాదాపూర్ లోని వీరాంజనేయ ప్రొడక్షన్ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో 'మా ఊరి పొలిమెర' డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్, నటులు సత్యం రాజేష్, రాజా రవింద్ర, డీవోపీ వెట్రి పళనస్వామితో పాటు, చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు గొండి మణితేజ మాట్లాడుతూ, "ప్రతి గొప్ప ప్రయాణం విశ్వాసంతోనే ప్రారంభమవుతుంది. ఈ రోజు జరిగిన పూజా కార్యక్రమం నా హృదయానికి దగ్గరైన ఒక కథను ప్రేక్షకు ల ముందుకు తీసుకు రావడానికి మొదటి అడుగు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడంతో పాటు గుర్తుండిపోయే పాత్రలు, క్షణాలను అందించే చిత్రాన్ని రూపొందించేందుకు మా కృషి కొనసాగుతుంది" అని తెలిపారు.నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని ఉన్నత నిర్మాణ విలువలతో, ప్రతిభావంతమైన సాంకేతిక బృందంతో రూపొందిస్తున్నామని తెలిపారు. విభిన్నమైన కథలను ప్రోత్సహించడం, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కమర్షియల్ సినిమాలను అందించడం వీరాంజనేయ ప్రొడక్షన్స్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. "ఓరి నాయనో" చిత్రం వినోదం, భావోద్వేగాలు, ఆధునిక కథనాన్ని సమ్మిళితం చేసిన కొత్త తరహా కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని, వినోదంతో పాటు అనూహ్య మలుపులు, నేటి సమాజాన్ని ప్రతిబింబించే పాత్రలతో ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను అలరిస్తుందని చిత్రయూనిట్ తెలిపింది.



# 'రాకా' నాలుగు వేర్వేరు పాత్రల్లో అల్లు అర్జున్?

**వుదయం:** అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'రాకా'. ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న భారతీయ ప్రతిష్ఠాత్మకమైన చిత్రాల్లో ఇదీ ఒకటి. అయితే ఈ మూవీలో అల్లు అర్జున్ నాలుగు వేర్వేరు పాత్రలు పోషించనున్నట్లు సమాచారం. తాత, తండ్రి, ఇద్దరు కొడుకులుగా కనిపించనున్నారని టాక్. ఒకవేళ అదే నిజమైతే ఇది ఆయన సినీ కెరీర్‌లోనే ఫస్ట్ మల్టిపుల్ రోల్ సినిమాగా నిలుస్తుంది. ఈ మూవీలో మొదట అట్లీ డబుల్ రోల్ ప్లాన్ చేశారట. తండ్రి, తాత పాత్రలకు వేరే నటులను తీసుకోవాలనుకున్నారు. కానీ, అల్లు అర్జున్ నాలుగు పాత్రలను తానే చేస్తానని అన్నారట. మొదట్లో అట్లీకి సందేహం ఉన్నా, లుక్ టెస్ట్ తర్వాత ఇదే సినిమాకు ప్లస్ అవుతుందని భావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# 'చోర శికామణులు' జూలై 25 నుంచి రెగ్యులర్ షూటింగ్

**వుదయం:** శ్రీకరి–వివాన్ సమర్పణలో శ్రీకరి క్రియేషన్స్ బ్యానర్ మీద బానూరు నాగరాజు నిర్మిస్తున్న చిత్రం 'చోర శికామణులు'. ఆనంద్ కుర్మా ఈ మూవీకి కథ, కథనం, మాటలు అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్, క్రైమ్, కామెడీ జానర్‌లో రానున్న ఈ మూవీలో రామ్ తేజ్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, నరేష్, అజయ్ ఘోష్, సంపూర్ణేష్ బాబు, మురళీధర్ గౌడ్, అప్పు, కరణ్, జబర్దస్త్ సత్య శ్రీ తదితరులు ముఖ్య పాత్రలను పోషించనున్నారు.'చోర శికామణులు' చిత్ర ప్రారంభోత్సవం, పూజా కార్యక్రమాలకు త్రినాథరావు నక్కిన, దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్, త్రినాథరావు నక్కిన స్క్రిప్ట్ అందించగా.. తొలి సన్నివేశానికి త్రినాథరావు నక్కిన గౌరవ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ఆనంద్ రాజావిక్రమ్ సంగీత దర్శకుడిగా, జగదీష్ కొమరి కెమెరామెన్‌గా, యాక్షన్ కొరియోగ్రఫీ బాధ్యతలను డ్రాగన్ ప్రకాష్ నిర్వహించనున్నారు.జూలై 25 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మంచి సాంగ్‌తో ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుందని టీం తెలిపింది. ముమ్మందు మరిన్ని అప్డేట్‌లతో మేకర్స్ అంచనాలు పెంచేందుకు ప్లాన్ చేస్తున్నారు.



# రూ.100 కోట్ల క్లబ్‌లోకి 'మా ఇంటి బంగారం'..

**వుదయం:** రీసెంట్‌గా సమంత ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం' రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా 'మా ఇంటి బంగారం' ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద అధికారికంగా రూ.100 కోట్ల మార్క్‌ను దాటి.. భారతీయ సినిమా చరిత్రలోనే రూపొందిన మహిళా ప్రధాన చిత్రాల్లో అతిపెద్ద కమర్షియల్ విజయాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలపరచుకుంది. ఈ చిత్రం తన బడ్జెట్‌పై 300 శాతం పైగా రికవరీ సాధించడం విశేషం.తెలుగు లో ఇప్పటివరకు వచ్చిన మహిళా ప్రధాన సినిమాల్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. తాజాగా మా ఇంటి బంగారం సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద అధికారికంగా రూ.100 కోట్ల మార్క్ దాటి అరుదైన రికార్డ్‌ను క్రియేట్ చేసింది. తన ప్రయాణంలో ఎన్నో కలెక్షన్ రికార్డులను బ్రేక్ చేస్తూ.. మహిళా ప్రధాన సినిమాల్లోనే $2.5 మిలియన్స్ డాలర్స్ కలెక్షన్స్‌తో అత్యధిక ఓవర్సీస్ వసూళ్లు సాధించిన చిత్రంగానూ నిలిచింది. అంతే కాకుండా భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో మహిళా ప్రధాన చిత్రాల్లో మా ఇంటి బంగారం 6వ స్థానాన్ని దక్కించుకుంది.'మా ఇంటి బంగారం' చిత్రానికి రాజ్ కె నిడిమోరు ఆలోచన ప్రధాన బలం. ఆయన డైరెక్టర్ బీవీ నందిని రెడ్డితో కలిసి ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. రాజ్, సమంత, హిమాంక్ రెడ్డి దువ్వూరు కలిసి స్థ్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా 2026 జూన్ 19న తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి విడుదలైంది. తమిళంలో ఎంగళ్ తంగం పేరుతో రిలీజైంది. గుల్షన్ దేవయ్య, దిగంత్, గౌతమి, శ్రీముఖి, ఆనంద్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు.






## 'శ్రీనివాస మంగాపురం' ట్రైలర్ చూసి బాబాయ్ మహేష్ బాబు గారు అద్భుతమైన ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు

సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది. మీ అందరి ఆశీర్వాదం కావాలి: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో జై కృష్ణ ఘట్టమనేని

అశ్విని దత్ సమర్పణలో, పి. కిరణ్ చందమామ కథలు బ్యానర్ నిర్మాణంలో జై కృష్ణ ఘట్టమనేని, రాషా తడాని, అజయ్ భూపతి 'శ్రీనివాస మంగాపురం' లవ్, ఇంటెన్స్ ఎమోషన్స్, పవర్ ఫుల్ యాక్షన్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని 'శ్రీనివాస మంగాపురం' చిత్రంతో హీరోగా ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నారు. ప్రముఖ దర్శకుడు అజయ్ భూపతి ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా థడాని ఈ చిత్రంతో కథానాయికగా తెలుగు చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తోంది. సీనియర్ నటుడు డాక్టర్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నారు. పి. కిరణ్ నిర్మించి, అశ్విని దత్ సమర్పిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి. ప్రతి అప్‌డేట్‌కు గొప్ప స్పందన లభిస్తోంది. తాజాగా నిర్మాతలు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 'శ్రీనివాస మంగాపురం' ట్రైలర్ ప్రేమ, యాక్షన్, భావోద్వేగాలతో ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై ట్రైలర్ మరింత ఆసక్తిని పెంచింది.

జూలై 30న అందరూ థియేటర్లకు వచ్చి 'శ్రీనివాస మంగాపురం' సినిమా చూడండి. తప్పకుండా మీ అందరూ ఎంజాయ్ చేస్తారు. మా నిర్మాతలకు ధన్యవాదాలు. అలాగే చిన్నప్పటి నుంచి నన్ను ఎంతగానో ప్రోత్సహించిన మా బంగారు తాతయ్యకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు. అందరికీ థాంక్యూ సో మచ్.హీరోయిన్ రాషా తడానీ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. తెలుగు సినిమాలో తొలిసారి నటించడం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు అజయ్ భూపతి గారికి, నిర్మాత కిరణ్ గారికి ధన్యవాదాలు. దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. జై కృష్ణను చూస్తే తొలి సినిమా చేస్తున్న హీరోలా అనిపించడు. 'శ్రీనివాస మంగాపురం' ట్రైలర్‌ను విజయవాడలో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. జై కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఆయనకు మీ అందరి ఆశీర్వాదాలు కావాలి. 'మంగా మంగా' పాట మీ అందరికీ ఎంత నచ్చిందో నాకు తెలుసు. మిగతా పాటలన్నీ కూడా అద్భుతంగా వచ్చాయి. ఘట్టమనేని ఆది శేషగిరిరావు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. కృష్ణ గారికి, మహేష్ బాబు గారికి విజయవాడలో ఎంత అభిమానం ఉందో అందరికీ తెలుసు. మా కుటుంబానికి అప్సర థియేటర్‌తో ఐదు దశాబ్దాల అనుబంధం ఉంది. ఈ వేడుకను ఇంత అద్భుతంగా నిర్వహించిన అందరికీ ధన్యవాదాలు. ట్రైలర్‌లో చూసినట్టుగానే సినిమా కూడా చాలా అద్భుతంగా వచ్చింది. మీ అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. అజయ్ భూపతి గారు సినిమాను ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. రాషా తడానీ చాలా బాగా నటించింది. జై కృష్ణ చాలా అందంగా కనిపించడమే కాదు, అద్భుతంగా నటించాడు. నిర్మాత కిరణ్, అశ్వినీ దత్ గారికి ప్రత్యేక అభినందనలు. ఈ వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు.

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. కృష్ణ గారి అభిమానులకు, మహేష్ బాబు గారి అభిమానులకు, జై కృష్ణను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఒకప్పుడు కృష్ణ గారిని సూపర్ స్టార్‌గా ఆదరించింది విజయవాడ. తర్వాత మహేష్ బాబు గారిని కూడా అదే స్థాయిలో అభిమానించింది. ఇప్పుడు జై కృష్ణను కూడా మరో సూపర్ స్టార్‌గా నిలబెట్టాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా ప్రారంభోత్సవం విజయవాడలో జరిగింది. ఇప్పుడు ట్రైలర్ లాంచ్ కూడా ఇక్కడే జరుగుతోంది. సినిమా కూడా భారీ విజయం సాధించాలని కోరుకుంటున్నాను. జై కృష్ణ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. 'శ్రీనివాస మంగాపురం' ఘన విజయం సాధించాలని మనస్పూర్తిగా ఆశిస్తున్నాను.

నటీనటులు: జై కృష్ణ ఘట్టమనేని, రాషా తడాని, మోహన్ బాబు

# 'MRP - నీకెంత నాకెంత' ప్రీ రిలీజ్ ఈవెంట్..




**వుదయం:** యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'MRP – నీకెంత నాకెంత' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రచార కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. కామెడీ, యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన వినోదాత్మక చిత్రంగా 'MRP – నీకెంత నాకెంత' ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర బృందం తెలిపింది. దర్శక నిర్మాత శ్రవణ్ జేష్ఠ మాట్లాడుతూ: "మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు విచ్చేసి మాకు అండగా నిలిచిన మీడియా మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ: "మా 'MRP – నీకెంత నాకెంత' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు విచ్చేసి మాకు అండగా నిలిచిన మీడియా మిత్రులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాత శ్రావణ్ జేస్తా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. హీరోయిన్ డోనల్ బిష్ట్ మాట్లాడుతూ: "'MRP – నీకెంత నాకెంత' నా తొలి తెలుగు సినిమా కావడం నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఈ సినిమాపై వస్తున్న స్పందన చూసి చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. నేను హైదరాబాద్‌కు వచ్చిన ప్రతీసారి ఇక్కడి ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ప్రేమ, ఆదరణ చూసి నిజంగా ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తాను. నాకు తెలుగు భాష రాకపోయినా మా కో–స్టార్స్ అందరూ ప్రతి విషయంలో అండగా నిలిచారు. షూటింగ్ సమయంలో వారు ఇచ్చిన సహకారం వల్లే నా పాత్రను మరింత నమ్మకంగా చేయగలిగాను. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పటివరకు విడుదలైన మా సినిమా టీజర్, పాటలు, ఇతర ప్రచార కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. జూలై 17న విడుదల కానున్న మా 'MRP – నీకెంత నాకెంత' చిత్రాన్ని అందరూ థియేటర్లలో చూసి ఆదరిస్తారని, మా సినిమా మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని ఆశిస్తున్నాను." చిత్ర వివరాలు: నటీనటులు : నరేష్ అగస్త్య, డోనల్ బిష్ట్, వెన్నెల కిషోర్, సుదర్శన్, కాశిరెడ్డి రాజ్‌కుమార్, హర్షవర్ధన్, చైతన్య జొన్నలగడ్డ, పృథ్వీ రాజ్, గగన్ విహారి, నంద గోపాల్, స్నేహా సింగ్.

# చాలా మిస్ అవుతున్నాను.. త్రిష ఎమోషనల్ పోస్ట్

**వుదయం:** ప్రముఖ గాయని ఎస్.జానకి(88) మరణంతో తమిళ చిత్ర పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆమె మృతి పట్ల నలుమూలల నుంచి నివాళులు వెల్లువెత్తుతున్న తరుణంలో, ప్రముఖ నటి త్రిషా కృష్ణన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్న ఒక సందేశం అభిమానులను ఎంతగానో కదిలిస్తోంది. తన బ్లాక్‌బస్టర్ చిత్రం '96' షూటింగ్ సమయంలో ఎస్. జానకితో కలిసి దిగిన అరుదైన ఫోటోని త్రిష ఈ సందర్భంగా పంచుకున్నారు.జానకమ్మను స్మరిస్తూ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియా వేదికగా జనకమ్మకు నివాళులులర్పించారు త్రిష. 'నా కెరీర్‌లోనే అత్యంత ప్రత్యేకమైన చిత్రాలలో ఒకదానికి మీ పేరు (జాను) పెట్టడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తాను. మీతో వ్యక్తిగత పరిచయం ఏర్పడటం, మీ అమూల్యమైన ప్రేమను పొందడం నా జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. మీ ఆప్యాయత, దయ, మరువలేని చిరునవ్వుకు ధన్యవాదాలు. ఎంతటి గొప్ప కళాకారులైనా ఎంత వినయంగా ఉండాలో మీరే నిరూపించారు. మీ గాత్రం అమరమైనది, అది ఎప్పటికీ మన మధ్యే ఉంటుంది. జానకి అమ్మా.. మీ ఆత్మకు శాంతి చేకూరాలి. మిమ్మల్ని చాలా మిస్ అవుతున్నాను' అని ఇన్‌స్టాలో రాసుకొస్తూ..ఆమెతో కలిసి దిగిన ఫోటోలని షేర్ చేసింది.



# ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు

**వుదయం:** అనారోగ్యంతో శనివారం రాత్రి తుదిశ్వాస విడిచిన స్వరసామ్రాజ్ఞి ఎస్.జానకి అంత్యక్రియలు ముగిశాయి. కర్ణాటక ప్రభుత్వం మైసూరులో అధికారిక లాంఛనాలతో జానకి అంత్యక్రియలను నిర్వహించింది. జానకి మనవరాలు అప్సర విద్యుల ఆమెకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతకు ముందు అభిమానుల సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని మైసూరు మహారాజా కళాశాల మైదానానికి తరలించారు. వేల పాటలతో తమను సంగీత ప్రపంచంలో ఓలలాడించిన జానకమ్మను కడసారి చూసేందుకు వచ్చిన అభిమానులు, వివిధ రంగాల ప్రముఖులు ఆమెకు బాధాతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు.




Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.